ఆదివారం గత వారంలో ఇక్కడ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తిరుపతి
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-7-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 177 పేజీలు: 10+4 వెల: 6.50

సరికొత్త శిఖరాలకు భారత్: ప్రధాని మోడీ

ఇక ఏ ఎన్నికలోను పోటీ చేయను: సిద్ధరామయ్య

5లో




కామన్వెల్త్ గేమ్స్‌లో మీరాబాయి చానుకు గోల్డ్ రిషికాంతకు రజతం 'ఆట'లో






ఆదివారం సమీక్ష జరుపుతున్న కేంద్ర విద్యామంత్రి ప్రహ్లాద్ జోషి

## విద్యా మంత్రి బాధ్యతలు స్వీకరించిన ప్రహ్లాద్ జోషి

తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్న మంత్రి 5లో



విడియో సందేశం విడుదల చేసిన ప్రధాని మోడీ

# పరీక్షా సంస్కరణలు ఆరంభం

నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్ టాస్క్‌ఫోర్స్

సభ్యులుగా ఎస్. సోమనాథ్, తపన్ దేకా, వి. శ్యామకోటి, అనితా కర్వాల్, అమృత్‌లాల్ మీనా

పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కఠిన చర్యలు

విడియో సందేశంలో వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలోని పరీక్షా వ్యవస్థను మరింత విశ్వసనీయంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుండగా, దాని ఆధారంగా భవిష్యత్ పరీక్షల విశ్వసనీయతను పెంపొందించే చర్యలు చేపడతామని తెలిపారు. ఎక్స్ విడియో వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో ప్రధాని మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కీలక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారు ప్రస్తుతం జైళ్లలో ఉన్నారని పేర్కొన్నారు. పరీక్షలలో అక్రమాలకు సంబంధించిన కేసుల విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశామని, అలాగే కఠినమైన శిక్షా నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి పార్లమెంట్‌లో చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇటీవల జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీలపై నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. భవిష్యత్‌లో పరీక్షా వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, సాంకేతికతను అత్యధికంగా వినియోగించేలా రూపొందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక నిపుణుడు నందన్ నీలేకని నాయకత్వంలో హైపవర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటీ పరీక్షా వ్యవస్థలో సాంకేతికత వినియోగాన్ని పెంపొందించడంతో పాటు, నిర్మాణాత్మక సంస్కరణలపైకూడా దృష్టి సారించనుంది. వివిధ రంగాలకుచెందిన నిపుణులు >>2

## నేడు లోక్‌సభకు పరీక్షల సవరణ బిల్లు

**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలో పేపర్ లీకేజీలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి ముచ్చెమటలు పట్టించేలా కఠిన శిక్షలు విధించడానికి రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు 2026ను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్ట >>2

# రెండేళ్ల కూటమి పాలనపై ఇంటింటి ప్రచారం



నేటి నుంచి 45 రోజులు విస్తృత కార్యక్రమం

ప్రభుత్వ విజయాలు, హామీల అమలుపై ప్రజలకు నివేదన

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు దీమా వ్యక్తం చేసారు.అలాగని కార్యకర్తలు,నేతలు ఏమరుపాటుతో ఉండవద్దు అన్నారు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ వివరించాలి అని ఉద్ఘాటించారు. ప్రజల్లో ఉండటాన్ని ప్రతి నాయకుడు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోమవారం నుంచి 45 రోజుల పాటు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. రెండేళ్ల పాలనపై చేపట్టాల్సిన ఇంటింటి ప్రచారంపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. 2 ఏళ్ల పాలనపై 45 రోజుల పాటు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి అని సూచించారు. పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు.గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు. ఘోర ఓటమి చవి చూసినా ఆ పార్టీ ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. వారి >>2

# ఎల్‌నినోను ఎదుర్కొందాం




సమగ్ర కార్యాచరణ అమలు

ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తన ప్రణాళిక

రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తూ రైతుల పంటలను రక్షించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. పంటల రక్షణ, నేలలో తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, అత్యవసర విత్తనాల లభ్యత, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో ఆదివారం వెబినార్ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలకఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల కాలంలో జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా లోటుగా నమోదైందన్నారు. సీజన్ సాధారణ వర్షపాతం 580.1మి.మీ.కాగా,ప్రస్తుతం సాధారణంగా 225.7మి.మీ. వర్షపాతం నమోదవ్వాల్సి ఉందని, అయితే కేవలం 104.5 మి.మీ. మాత్రమే నమోదై 53.7శాతం లోటు ఏర్పడిందని వివరించారు. మొత్తం 28 జిల్లాల్లో 21 జిల్లాలు వర్షపాతం లోట్ల కేటగిరీలో ఉన్నాయని తెలిపారు. పశ్చిమ గోదావరి, అన్నమయ్య, తూర్పుగోదావరి, విశాఖపట్నం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలు కలిపి ఆరు జిల్లాలు తీవ్ర వర్షపాతం లోటు కేటగిరీలో ఉన్నాయని, నెల్లూరు జిల్లాలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని చెప్పారు. మండల స్థాయిలో 249 మండలాలు తీవ్ర వర్షపాతం లోటులో,359 మండలాలు వర్షపాతం లోటులో ఉండగా, కేవలం రెండు మండలాల్లో మాత్రమేఅత్యధిక వర్షపాతం >>2

# మడ అడవులు మొదటి రక్షణ కవచం



పర్యావరణ మార్పుల నుంచి ప్రజలను కాపాడుతాయి: డి.సిఎం పవన్

**విజయవాడ,జులై26,ప్రభాతవార్తప్రతినిధి:** మానవాళికి మడ అడవులు మొదటి రక్షణ కవచమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అసాధారణ పర్యావరణ మార్పుల నుంచి తీర ప్రాంత ప్రజలను అవి కాపాడతాయని పేర్కొంది. తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత వంటి తీవ్రమైన పరిస్థితుల నుంచి రక్షి స్తాయని తెలిపింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది. మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకులు. రాష్ట్రంలో 1,053 కిలో మీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసా ధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తు న్నాయి. ముఖ్యంగా తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత, తీవ్రమైన వాతావరణ మా ర్పుల నుంచి తీరప్రాంత ప్రజల జీవనాధారాలను కాపాడుతూ మనకు మొదటి రక్షణ కవచంగా పని చేస్తాయి. ఇవి గొప్ప సముద్ర జీవ వైవిధ్యాన్ని పోషిస్తాయి. మన తీరప్రాంత సమాజాలకు జీవ నాధారాన్ని అందిస్తాయి. మడ అడవులను రక్షిచ డమంటే కేవలం అడవులను సంరక్షించడం మా త్రమే కాదు అది ప్రాణాలను కాపాడటం, పర్యా వరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధారాలను సురక్షితం చేయడం.ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతిఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభి వృద్ధి చేశాం.వాతావరణ మార్పుల >>2



కొండకర్ల ఆవలో సుందర దృశ్యం

# పరిరక్షణ ప్రాంతంగా కొండకర్ల ఆవ

ప్రజా ప్రయోజనాలు దెబ్బ తినకుండా చిత్తడి నేలల సంరక్షణ చర్యలు: డి.సిఎం పవన్

**విజయవాడ,జులై26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీపర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల సంరక్షణను బాధ్యతగా స్వీకరించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలోని కొండకర్ల ఆవను పరిరక్షణ నిల్వ (కన్జర్వేషన్ రిజర్వ్) ప్రాంతంగా గుర్తించే ప్రక్రియలో ముందడుగు వేసినట్టు పేర్కొన్నారు. జీవ వైవిధ్యానికి నిలయమైన కొండకర్ల ఆవను సమగ్రంగా సర్వేచేసి, అక్కడ ఎకోటూరిజం అభివృద్ధికి ఉన్న >>2




## తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్

గ్రేటర్ దిశగా అడుగులకు సానుకూలత

**తిరుపతి, జులై26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోనే ఎంతో కీలకమైన ప్రాధాన్యత వున్న తిరుపతి నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికలు నిర్వహణకు సంబంధించి అవసరమైన డివిజన్ల ఏర్పాటు పూర్తికాకపోవడం, ఇప్పటికే ఉన్న డివిజన్ల విభజన సక్రమంగా లేదనే అంశంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. దీన్ని విచారణకు చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు విముఖత చూపినట్లు తెలుస్తోంది. గత ఏప్రిల్ నెలలోనే తిరుపతి తొలి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ పదవీకాలం ముగిసిన విషయం విదితమే. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. 2020లో తిరుపతి మున్సిపాల్టీని కార్పొరేషన్‌గా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. 2021లో తిరుపతి నగరపాలకసంస్థ కౌన్సిల్‌కు 50 డివిజన్లుగా విభజించి ఎన్నికలు జరిపించింది. ఆ ఎన్నికల్లో అప్పటి >>2

## వాయుగుండం నేడు తీరం దాటే అవకాశం

**విజయవాడ.జులై26,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. "రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. సోమవారం పారాదీప్ సాగర్ ద్వీపాల మధ్య తీరం దాటే అవకాశం. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాయుగుండంతో సముద్రం అలజడిగా ఉంటుంది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు. 7 మీటర్ల కంటే తక్కువ వెడల్పు ఉన్న పడవల వినియోగం సురక్షితం కాదు. మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశాపశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాలపై నిన్న ఏర్పడిన అల్పపీడనం కాస్తా ఆదివారానికి వాయుగుండంగా బలపడిందని ఏపీ >>2

# విదేశీ ఉద్యోగాల మాయాజాలం




ఆదివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ ప్రసాద్

నూజివీడులో మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

కెనడా, యూకె, పోలండ్, దుబాయ్‌లో ఉద్యోగాలంటూ యువతకు గాలం

వీసా, వర్క్ పర్మిట్ పేరుతో లక్షల్లో వసూళ్లు

బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు

కీలక పత్రాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం, ముఠా దందాపై డీఎస్పీ ప్రసాద్ లోతైన దర్యాప్తు

**నూజివీడు, జులై 26 ప్రభాతవార్త:**విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపించి నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ముఠా గుట్టును ఏలూరు జిల్లా నూజివీడు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గుట్టురట్టు చేశారు.కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), పోలాండ్, దుబాయ్ తదితర దేశాల్లో నెలకు అధిక వేతనాలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రచారం చేస్తూ పలువురు యువకుల నుంచి రూ. కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నూజివీడు పట్టణంలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం డీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు డి.ఎస్.పి కే వివిఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ నూజివీడు పట్టణంలోని నెహ్రూపేటకు చెందిన రాచప్రోలు ఫణి సుందర్ ఇచ్చిన ఫిర్యాదుతో నకిలీ కన్సల్టెన్సీల గుట్టురట్టైనట్లు డిఎస్పి తెలిపారు. నూజివీడుకు చెందిన కంచల డానియల్, హైదరాబాదుకు చెందిన వివేక్ రాజ్ లు యూకేలో ఉద్యోగ వీసా ఇప్పిస్తామని నమ్మించి బాధితుడి నుండి 14.45 లక్షల రూపాయలు వసూళ్లు చేసినట్లు బాధితుడు ఫణి సుందర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తనకు వీసా పంపడంతో నమ్మి యూకే వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకుని ఆన్‌లైన్‌లో చెక్ చేయగా ఫేక్ వీసా విషయం బయటపడినట్లు బాధితుడు తెలిపార న్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన 48 గంటలలో నిందితులను అరెస్టు చేసి విచారించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా, ఇతర దేశాలలో ఉన్న భారతీయులు సుమారు 42 మంది యూకే, కెనడా, లక్సంబర్గ్ దేశాలకు వర్కింగ్ వీసాలు ఇప్పిస్తామని అమాయకులను నమ్మించి 6.50 కోట్ల రూపాయలు డబ్బులు వసూలు వసూలు చేసిన ముఠా గుట్టు రట్టైనట్లు చెప్పారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు లాప్టాప్స్, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.యువతను సోషల్ మీడియా ప్రకటనలు, వాట్సాప్ గ్రూపులు, పరిచయస్తుల ద్వారా సంప్రదించిన నిందితులు, తమకు విదేశీ కంపెనీలతో నేరుగా ఒప్పందాలు ఉన్నాయని నమ్మించారు. వీసా, వర్క్ పర్మిట్, విమాన టికెట్, మెడికల్ టెస్ట్, ఇన్సూరెన్స్ తదితర పేర్లతో విడతల వారీగా డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. డబ్బులు చెల్లించిన వారికి నకిలీ వీసాలు, నకిలీ అపాయింట్‌మెంట్ లేఖలు, ట్రావెల్ షెడ్యూల్లు పంపించి మరింత నమ్మకం కల్పించారు. ప్రయాణ తేదీ సమీపించిన తర్వాత వివిధ కారణాలు చెబుతూ వాయిదా వేస్తూ చివరకు ఫోన్లు స్విచ్చాఫ్ చేయడం, కార్యాలయాలను మూసివేయడంతో బాధితులకు >>2

27-7pg2exHMNWJQE:27-7pg2exHMNWJQE.qxd 7/27/2026 12:08 AM Page 1





కార్గిల్ విజయ్‌దివస్ సందర్భంగా ఆదివారం వారణాసిలోని విశ్వనాథ్‌దామ్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రజలు

# ఇంటింటి ప్రచారం

>>విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. యువతను వారు ఏ విధంగా నిర్వీర్యం చేశారో, యువత భవిత కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి అని ఆయన అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమైతేనే ప్రతిపక్ష కుట్రలను ఎండగట్టగలమని స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని గుర్తు చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో విజయం సాధించామని, గత ప్రభుత్వ విధానాల కారణంగానే అప్పటి అధికార పార్టీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైందని వ్యాఖ్యానించారు. టీడీపీతోపాటు కూటమి పార్టీల సమిష్టి పోరాటం, ఎన్నికల వ్యూహాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఉపయోగపడేలా పాలన సాగిస్తున్నామని, ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు. "అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి "అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా వ్యవహరించాలని నేతలకు సూచించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఇంటింటికి వెళ్లినట్లే, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులంతా అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉన్నప్పటికీ, ఏమరుపాటు వద్దని, ప్రజలకు నచ్చని పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గొడ్డలి పార్టీఖి విధానాల వల్ల యువత ఎలా నష్టపోయిందనే అంశాలను కూడావివరించాలని సూచించారు. కేవలం డబ్బుతో ప్రజల ఆదరణ పొందలేమని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ ప్రత్యర్థి పార్టీ విధానాలను ఎండగట్టాలని అన్నారు.

గొడ్డలి పార్టీ ఇప్పటికీ సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించిన చంద్రబాబు, ప్రజలతో నిరంతరమమేకమైతే అలాంటి కుట్రలను సమ ర్థంగా తిప్పికొట్టవచ్చని పేర్కొన్నారు. అగ్రస్థాయి నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండటాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



ఆదివారం విజయవాడలో కనకదుర్గమ్మను దర్శించుకొన్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఏపి స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణరాజు, సినీనటుడు మురళీమోహన్ తదితరులు

# ఎల్‌నినోను ఎదుర్కొందాం

>> నమోదైందని మంత్రి తెలిపారు. ఉత్తర కోస్తా, దక్షి ణ కోస్తా, కోస్తాంధ్ర, రాయలసీమ అనే నాలుగు వ్యవసాయ వాతావరణ మండలాలన్నీ ఇప్పటికీ "వర్షపాతం లోటు కేటగిరీలోనే కొనసాగుతున్నాయని చెప్పారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా జిల్లాస్థాయి ప్రమాద అంచనాలు, రైతులకు సూచనలు, ప్రత్యామ్నాయ విత్తనాల ప్రణాళిక మరియు దశలవారీ పంటల అత్యవసర ప్రణాళిక చర్యలను ఇప్పటికే ప్రారంభించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన 8,489 రైతు సేవా కేంద్రాలు మరియు 688 మండలాల్లో, 1,357 రైతు సేవా కేంద్రాలు, 168 మండలాలు అధిక ప్రమాద స్థాయిలో ఉన్నాయని వివరించారు.

**సాగు విస్తీర్ణంపై ప్రత్యేక దృష్టి:** జూలై 25 నాటికి, 12 జిల్లాల్లో సాధారణంగా సాగు కావాల్సిన విస్తీర్ణంలో 50 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయని మంత్రి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 9 శాతం, బాపట్లలో 5 శాతం, ప్రకాశంలో 15 శాతం మరియు మార్కాపురంలో 15 శాతంతో పరిస్థితి అత్యంత ప్రభావితంగా ఉందన్నారు. మరో 10 జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే 51 శాతం నుంచి 100 శాతం మధ్య సాగు నమోదైందని చెప్పారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి సహా ఆరు జిల్లాల్లో సాధారణ సాగు స్థాయిని మించి సాగు నమోదైందని మంత్రి వివరించారు. అధిక ప్రమాదంలో ఉన్న 168 మండలాల్లో, సీజన్ సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 39 శాతం సాగు నమోదైందని తెలిపారు. కర్నూలు జిల్లాలోని అధిక ప్రమాద మండలాలు సాగులో ముందంజలో ఉండగా, మార్కాపురం ప్రాంతంలోని అధిక ప్రమాద మండలాలు రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్నాయని చెప్పారు. సీజన్ సాధారణ పంట విస్తీర్ణం 30.84 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకు మొత్తం 16.35 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయని, ఇది సీజన్ సాధారణ విస్తీర్ణంలో 39 శాతం మరియు ప్రస్తుత తేదీ నాటికి సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 74 శాతమని మంత్రి తెలిపారు. జనుము/మెస్తా, వరి, సోయాబీన్ , పత్తి పంటల సాగు తులనాత్మకంగా మెరుగైన పురోగతిని చూపుతోందని, వేరుశనగ, పొద్దుతిరుగుడు, జొన్న, ఉలవ పంటల సాగు గణనీయంగా వెనుకబడి ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రధాన పంటైన వరి, సీజన్ సాధారణ సాగు విస్తీర్ణంలో 34 శాతం, సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 79 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు.

**పీఎండీఎస్ ద్వారా రైతులకు విస్తృత సూచనలు..**

రైతు సాధికార సంస్థ–పీఎండీఎస్ కింద 23 లక్షల మంది రైతులు, 25 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 14.82 లక్షల మంది రైతులు అంటే 67 శాతం, 16.67 లక్షల ఎకరాలు అంటే 64 శాతం లక్ష్యాన్ని సాధించామని మంత్రి తెలిపారు. పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ కింద 4.19 లక్షల మంది రైతులు అంటే 28 శాతం, 4.20 లక్షల ఎకరాలు అంటే 25 శాతం పురోగతి నమోదైందన్నారు. అంతరకృషి, ఆకులపై ఎరువుల పిచికారీ, నేలలో తేమ సంరక్షణ, పంట పొలాల సరిహద్దుల్లో పంటల సాగుకు సంబంధించి రైతులకు 1.68 కోట్ల సూచనలు జారీ చేశామని మంత్రి తెలిపారు. కందులు, పెసలు, కొర్రలు, మినుములు, నువ్వులకు సంబంధించిన 14,078 క్వింటాళ్ల అత్యవసర ప్రత్యామ్నాయ విత్తనాలను ఏపీ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సిద్ధం చేశామని చెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాల్లో కూడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి పంట నుంచి ఇతర పంటలకు మార్పిడి చేయడానికి నిర్దేశించిన 1.29 లక్షల హెక్టార్ల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 11,422 హెక్టార్లు అంటే 9 శాతం మాత్రమే సాధించామని మంత్రి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**అత్యవసర విత్తన ప్రణాళిక అమలు చేయాలి..**

మొదటి దశలో జూలై 31 నాటికి ప్రధానంగా అనంతపురం, కర్నూలు, మార్కాపురం ప్రాంతాల్లోని 1.78 లక్షల హెక్టార్లకు 26,950 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని మంత్రి తెలిపారు. రెండో దశలో ఆగస్టు 15 నాటికి 21 జిల్లాల్లోని 429 మండలాల్లో 4.78 లక్షల హెక్టార్లకు అదనంగా 95,838 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని చెప్పారు. అవసరమైన విత్తనాలను సకాలంలో రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.అన్ని జిల్లాలు, మండలాలు, రైతు సేవా కేంద్రాల్లో మిషన్ విధానంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ఎల్‌నినో పంట రక్షణ మిషన్‌ను ప్రారంభించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలాని, రైతు సాధికారిక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, 28 జిల్లాల డీఏవోలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షా సంస్కరణలు ఆరంభం

>> ఇందులో సభ్యులుగా ఉన్నారు. టాస్క్‌ఫోర్స్‌లో మాజీ ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్, మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, మాజీ విద్యాశాఖ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్ నిపుణుడు అమృత్ లాల్ మీనా సభ్యులుగా ఉన్నారు. నందన్ నీలేకని ఈ గవర్నెన్స్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడిగా పట్టణ పాలనలో సాంకేతికత వినియోగాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

పట్టణ స్థానిక సంస్థలకు మెరుగైన సేవలు అందించే డిజిటల్ వేదికలను అభివృద్ధి చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ యుఐడిఎఐతొలి చైర్మన్‌గా ఆధార్ వ్యవస్థ రూపకల్పనలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మరోవైపు, ఆయన సహ వ్యవస్థాపకుడిగా ఉన్న ఎక్‌స్టెప్ ఫౌండేషన్ ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది చిన్నారుల్లో ప్రాథమిక అక్షరాస్యత, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు డిజిటల్ వేదికలను అభివృద్ధి చేస్తున్నారు.ఐఐటీ బాంబే నుంచి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన నందన్ నీలేకని, దేశానికి చేసిన సేవలకు గాను పద్మభూషణ్‌పాటు అంతర్జాతీయ స్థాయిలో జోసెఫ్ షుంపీటర్ ప్రైజ్ సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు.

# పరీక్షల సవరణ బిల్లు

>> నుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు సైతం పూర్తయ్యాయి. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ సవరణ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకురానున్నారు. ఈ మేరకు ఈ బిల్లు ముసాయిదాను ఎంపీలకు కూడా పంపిణీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2024 నాటి చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ నూతన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా ఇటీవల వెలుగుచూసిన వివిధ పోటీ పరీక్షల పేపర్ లీకేజీ ఉదంతాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ లో నిరసనలు చేపట్టడం, వారి డిమాండ్లకు అనుగుణంగా ఈ సవరణలు అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ చర్యలను వేగవంతం చేసింది. ఈ సవరణ బిల్లు ప్రకారం పరీక్షల్లో అక్రమాలకు లేదా మాల్ ప్రాక్టీస్ లకు పాల్పడే వ్యక్తులకు విధించే జైలు శిక్షను అయిదు నుంచి పదేళ్లకు పెంచాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం ఈ శిక్ష మూడేళ్ల నుంచి అయిదేళ్లుగా మాత్రమే. దీంతో పాటు వ్యక్తిగతంగా విధించే గరిష్ఠ జరిమానా పరిమితిని కూడా రూ. 10 లక్షల నుండి ఏకంగా రూ. 50 లక్షల వరకు పెంచడం ద్వారా పరీక్షల మాఫియాపై ఉక్కుపాదం మోపనున్నారు. పరీక్షలను నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కూడా కఠిన చర్యలు ప్రతిపాదించింది కేంద్రం. పరీక్షలను సక్రమంగా నిర్వహణలో విఫలమైతే విధించే గరిష్ఠ జరిమానాను రూ. కోటి నుంచి అయిదు కోట్ల రూపాయలకు పెంచింది. పరీక్షల నిర్వహణ నుండి సంబంధిత ప్రైవేటు ఏజెన్సీలు లేదా అనుబంధ సంస్థలను నిషేధించే బ్లాక్‌లిస్ట్ కాలాన్ని నాలుగు నుండి ఎనిమిది సంవత్సరాలకు రెట్టింపు చేసింది. ఈ సంస్థలకు చెందిన డైరెక్టర్ల స్థాయి వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పులకు పాల్పడితే వారికి కనీస జైలు శిక్షను మూడేళ్ల నుంచి అయిదేళ్లకు పెంచారు. వీరికి విధించే వ్యక్తిగత జరిమానాను కూడా రూ. కోటి నుండి అయిదు కోట్ల రూపాయల వరకు పెంచుతున్నారు. ముఖ్యంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలకు కనీస శిక్షను ఏడేళ్లకు పెంచడం, జరిమానాను రూ. 10 కోట్లుగాకొనసాగించాలని ప్రతిపాదించారు.

# పరిరక్షణ ప్రాంతంగా కొండకర్ల ఆవ

>>అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం కొండకర్ల ఆవ చిత్తడి నేలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అటవీశాఖ ప్రతిపాదనలకు జలవనరుల శాఖ కూడా ఆమోదం తెలిపింది. సాగునీరు, జలాశయ నిర్వహణ, హైడ్రాలిక్ వ్యవస్థలు మరియు ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఎటువంటి భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలతో ఈ అనుమతి మంజూరైంది.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ శాస్త్రీయ అధ్యయనాలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రాష్ట్రంలో 950 చిత్తడి నేలలను గుర్తించాం. వాటిని నోటిఫై చేయాల్సిన అవసరం ఉంది. తొలి దశలో 16 చిత్తడి నేలల నోటిఫికేషన్ అనుమతుల ప్రక్రియ తుది దశలో ఉంది. చిత్తడి నేలలు అద్భుతమైన జీవ వైవిధ్యానికి నిలయాలని, వాటి పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, వరదల నియంత్రణ, జల భద్రత, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు సాధ్యమవుతుంది. అలాగే స్థానిక ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు కూడా ఇవి దోహదపడతాయి. అందువల్ల చిత్తడి నేలల పరిరక్షణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణిస్తోంది. అర్హత కలిగిన అన్ని చిత్తడి నేలలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలి. సంయుక్త సర్వేలు పూర్తి చేసి, చట్టపరమైన అనుమతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పొందాలి. అదే సమయంలో ప్రజా ప్రయోజన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి. చిత్తడి నేలలపై జరుగుతున్న ఆక్రమణలు, విధ్వంసక చర్యల పట్ల కఠినంగా వ్యవహరిం చాలి. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో చిత్తడి నేలల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. కొండకర్ల ఆవ అనేక రకాల వలస. స్థానిక పక్షులకు ఆవాసంగా నిలుస్తోంది. జలవనరుల శాఖ సమన్వయంతో ఎకోటూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేసి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాల"ని అటవీశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## నేడు తీరం దాటే అవకాశం

>>విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. రేపు ఉదయం లేదా మధ్యాహ్నానికి పారాదీప్‌సాగర్ ద్వీపాల మధ్య ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలను దాటే అవకాశం ఉందన్నారు.

# పట్టణాల్లో వరద నియంత్రణకు 'సిటీ ఫ్లడ్ అలర్ట్'

## ప్రత్యేక వ్యవస్థను రూపొందించిన ఆర్టీజీఎస్

**విజయవాడ,జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:**పట్టణాల్లో వరద నియంత్రణకు "సిటీ ఫ్లడ్ అలర్ట్"ను అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఆర్టీజీఎస్ రూపొందించిన ఈ ప్రత్యేక వ్యవస్థను విజయవాడ నగరంలో తొలుత అమలు చేయనున్నది. ఈ వ్యవస్థ ముందస్తు విపత్తు నిర్వహణకు, పట్టణాల వాతావరణానుకూల సామర్థ్య పెంపునకు కీలకంగా పనిచేస్తుంది. బుడమేరు విజయవాడ నగరానికి నిత్యం పొంచి ఉన్న వరదముప్పు. ఎప్పుడు ఆకస్మిక వరదలతో నగరంపై విరుచుకుపడుతుందో తెలీని ప్రమాదకరమైన వాగు బుడమేరు. వరద ముప్పు నుంచి విజయవాడ నగరానికి శాశ్వత అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం పలురకాల ప్రయత్నాలు చేస్తోంది.

ఈ నగరమే కాదు ఇప్పుడు మారుతున్న వాతారవణ మార్పుల ప్రభావంతో పట్టణ ప్రాంతాల్లో వరదల ముప్పు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విపత్తులు సంభవించే ముందే వాటిని అంచనా వేసి, ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "సిటీ ఫ్లడ్ అలర్ట్" అనే సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ అభివృద్ధి చేసిన ఈ సాంకేతిక వ్యవస్థను పట్టణ వరదలను ముందుగానే గుర్తించి, సంబంధిత యంత్రాంగాన్ని అధికారులను అప్రమత్తం చేస్తూ సమయానుకూల చర్యలు చేపట్టడానికి దోహదపడుతుంది. ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ)తో కలిసి, ఐఐటీ గాంధీనగర్ నిపుణుల సహకారంతో ఈ సిటీ ఫ్లడ్ అలెర్ట్ వ్యవస్థను రూపొందించింది.

# విదేశీ ఉద్యోగాల మాయాజాలం

>> అనుమానం వచ్చింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, నకిలీ వీసాలు, నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు, పాస్‌పోర్టుల జిరాక్స్ ప్రతులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ముఠా జిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే తరహా మోసాలకు పాల్పడిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ, విదేశీ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమ తులు ఉన్నాయా? విదేశీ నియామకాల కోసం చట్టబద్ధమైన లైసెన్స్ ఉందా?అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచిం చారు. తప్పుడు హామీలను నమ్మి ముందస్తుగా డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు, కానిస్టేబుల్స్ కు ఉన్నతాధికారుల ఆదేశంతో క్యాష్ రివార్డులు అందించారు. ఈ సమావేశంలో నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐ వీ నాగేంద్ర కుమార్, పట్టణ ఎస్సైలు కే నాగేశ్వరరావు, లక్ష్మణ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒబిసిల సాధికారతే బిజెపి లక్ష్యం: మాధవ్

**విజయవాడ, జులై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని మోర్చాల్లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అత్యంత కీలకమైన బాధ్యతను నిర్వహిస్తోందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రంగుల గోపి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులను అభినందించిన పీవీఎన్ మాధవ్, రాష్ట్రంలోని అన్ని బీసీ కులాలను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి బీసీ కుటుంబానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారునికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వివిధ బీసీ వర్గాల సంప్రదాయ వృత్తులకు గౌరవం దక్కేలా, ఆయా వర్గాల కులదేవతలు, మహనీయులను స్మరించుకునే కార్యక్రమాలను నిర్వహించాలని మాధవ్ సూచించారు. సమాజంతో మరింత అనుబంధాన్ని పెంపొందించేలా ఓబీసీ మోర్చా కార్యాచరణ ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ, బడుగు, బలహీన వర్గాలతో కలిసి పనిచేస్తూ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, బండి ఆనంద్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలివాడ శివకుమార్ పట్నాయక్, జోనల్ ఇన్‌చార్జులు, రాష్ట్ర పదాధికారులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మడ అడవులు మొదటి రక్షణ కవచం

>> చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడటానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 202627 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందాం. పునరుద్ధరించిన ప్రతి మడ అడవి మన తీరప్రాంతాన్ని బలోపేతం చేస్తుంది. సంరక్షించబడిన ప్రతి మడ అడవి ప్రాణాలను, జీవనోపాధులను, భవిష్యత్తును సురక్షితం చేస్తుంది అని ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

# తిరుమలలో ప్రయాణీకుల సౌకర్యాలపై ఎండి కృష్ణబాబు పరిశీలన

**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకు వస్తున్న యాత్రికుల రద్దీతో బాటు ఆర్టీసి బస్టాండ్‌లో సౌకర్యాలపై ఆ సంస్థ ఎండి కృష్ణబాబు ఆదివారం సాయంత్రం ఆరా తీశారు. బస్టాండ్‌లో ప్రయాణీకులకు ఉన్న సదుపాయాలు, బస్సుల వేళలు, నడుపుతున్న విధానంపై ప్రత్యేకంగా పరిశీలన చేశారు. ఇటీవల వార్త దినపత్రికలో వెలువడిన బస్టాండ్‌లో సౌకర్యాలు ఏదీ అనే కథనంపై ఆయన స్పందించారు.తిరుమలలోని ఆర్టీసి బస్‌స్టేషన్‌ను సందర్శించి, ప్రయాణికులకు అందుతున్న రవాణా సౌకర్యాలను పరిశీలించారు.బస్‌స్టేషన్‌లోని ప్రయాణికుల రద్దీ, బస్సుల రాకపోకలు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, బస్సుల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సుల రాకపోకలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బస్‌స్టేషన్‌లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయాణికుల కూర్చునే సౌకర్యం తదితర ప్రాథమిక సౌకర్యాలను నిరంతరం



పర్యవేక్షి ంచాలని సూచించారు.

# తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్

>> అధికార వైసిపి బలమైన పార్టీగా ఉండటంతో అదికార బలం, ఇతరత్రా ప్రోద్భలాలతో 50 డివిజన్లలో 48 డివిజన్లను ఏకగ్రీవంగా మరికొన్ని ఎన్నికల్లో పలు రకాలుగా సునాయాసంగా గెలుచుకుని తొలి కార్పొరేషన్‌లో పాగా వేసింది. తిరుపతి నగరపాలకసంస్థలో తొలి కౌన్సిల్‌లో మేయర్ కూడా వైసిపి అభ్యర్థి కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. 2026లో పదవీకాలం ముగియడానికి ముందే 2025లో తిరుపతి నగర పాలకసంస్థను గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్పుకు ప్రతిపాదనలు చేశారు. అప్పట్లోనే కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. అయితే గ్రేటర్ తిరుపతి కావడానికి 10లక్షలు జనాభా అవసరం. ఇప్పటికే తిరుపతిలో 2.50లక్షల వరకు ఓటర్లు ఉండగా ఐదులక్షలవరకు జనాభా ఉన్నారు. మరో 5లక్షలు జనాభా అవసరం కావడంతో తిరుపతికి పరిసరాల్లోని మండలాలు, గ్రామ పంచాయతీలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసి ఆమోదించింది. అయితే ఈ ఫైల్ ప్రభుత్వం వద్ద ఉంది. దానికి అనుమతిలభిస్తే ఆ తరువాత పంచాయతీలు విలీనం చేస్తే గ్రేటర్ తిరుపతిగా ఆవిర్భవిస్తుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుండటంతో డివిజన్లపై కొందరు కోర్టు మెట్లెక్కారు.న్యాయస్థానం దీనిపై స్టే విధించింది. డివిజన్ల నిర్మాణం,ఏర్పాటు పూర్తిస్థాయిలో చేసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని, అప్పటివరకు నిర్వహించరాదని బ్రేక్‌వేసింది. ఈ ఆదేశాలతో తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఎన్నికలు లేనట్లేనని తిరుపతి వాసుల్లో చర్చ మొదలైంది.

## వారం - వర్జ్యం

27-07-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
త్రయోదశి సా.4.14, మూల ఉ.10.27
వర్జ్యం: ఉ.8.40–ఉ.10.27,2)రా.9.08–రా.10.55
దు.ము.12.39–మ.1.31, 2) మ.3.14–సా.4.06
శుభసమయం : ఉ.7.00–8.00
రాహుకాలం – ఉ.7.30–9.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ఎదుటి వారికి మీ సహాయాన్ని అందిస్తారు.

**వృషభం:**వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంతానరీత్యా సంతృప్తిని పొందుతారు. జీవితభాగస్వామి నుండి ఆస్తిలాభం పొందుతారు.సోదరులకలయిక.

**కర్కాటకం:** పలుకుబడి కలిగిన వ్యక్తుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**సింహం:**ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయవాల్సి ఉంటుంది. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. ఆరోగ్యం, వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**తుల:** పెద్దల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** ప్రతి చిన్న విషయాన్ని స్వయంగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవడం చెప్పదగినది. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**మకరం:** అప్పు చేయడం, అప్పు ఇవ్వడం రెండూ చేయకండి. సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా పూర్తిచేస్తారు.

**కుంభం:** అవకాశాలు అంచులవరకూ వచ్చి చేజారిపోకుండా జాగ్రత్తలు పాటించండి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దోషులకు మరణశిక్ష ఒక్కటే సరైన శిక్ష: ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లి నీలం చతుర్వేది

**నాగ్‌పూర్,జులై 26:** ఇకపై ఎలాంటి ప్రభుత్వ నిర్ణయం కూడా తన కూతురిని తిరిగి తీసుకురా లేదని కానీ న్యాయం జరుగుతుందనే తాను ఎదురు చూస్తున్నానని ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థిని తల్లి తెలిపారు. నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులకు ఉరిశిక్ష మాత్రమే సరైన శిక్ష ఆ తల్లి ఆవేదనతో డిమాండ్ చేసింది. విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, దానివల్ల తమకేం ఒరుగుతుందని మాతృమూర్తి నీలం చతుర్వేది ప్రశ్నించారు. పేపర్ లీక్‌కు కారణమైన అసలు దోషులను ఉరితీయాలని ఆమె పట్టుబట్టారు. ఆమె కుమార్తె ఆకాంక్ష చతుర్వేది (18) ఈ ఏడాది మే 20న నాగ్‌పూర్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. నీట్ పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆకాంక్ష, మరోసారి పరీక్ష రాసే ధైర్యం నాకు లేదని సూసైడ్ నోట్ రాసి ప్రాణాలు తీసుకుంది. తన కుమార్తె మరణంపై స్పందిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు సంతృప్తి లభించలేదని, కేవలం రాజీనామాతో బాధ్యత ముగిసిపోదని నీలం వ్యాఖ్యానించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి తాము మద్దతు ఇస్తున్నామని, పేపర్ లీక్‌తో లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, వారికి మరణశిక్ష విధించాలని కోరారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆకాంక్ష కుటుంబం, నీట్ కోచింగ్ కోసం నాగ్‌పూర్ వెళ్లింది. మే 3న జరిగిన పరీక్షను ఎంతో బాగా రాశానని, 650కి పైగా మార్కులు వస్తాయని ఆకాంక్ష కుటుంబ సభ్యులకు చెప్పింది. కానీ లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. తినడం, మాట్లాడటం మానేసి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. ఆమె తండ్రి చిన్న కమతంలో వ్యవసాయం చేస్తూ, నాగ్‌పూర్‌లో వంటమనిషిగా పనిచేస్తూ కూతురి చదువు కోసం అప్పులు చేశారు. ప్రస్తుతం ఆయన రెండుసార్లు గుండెపోటుకు గురై, పక్షవాతంతో బాధపడుతున్నారు.

# ప్రజాబంధు ప్రగడ కోటయ్యకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఎంపి, చేనేత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ప్రగడ కోటయ్య తెలుగుజాతికి గర్వకారణమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రగడ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఎం చంద్రబాబు నివాళి అర్పించారు. కోట్లాది మంది చేనేత కార్మికులకు కోటయ్య ఆరాధ్యుడన్నారు. ఆయనను అందరు ప్రజా బంధువుగా గౌరవిస్తారన్నారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన కోటయ్య చేనేత రంగానికి హితామహుడని శ్లాఘించారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని సిఎం తెలిపారు.



**చేనేత పితామహుడుకు మంత్రి లోకేష్ నివాళి:** చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నానని 'ఎక్స్' వేదికగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో విశేష పాత్ర పోషించడంతో పాటు చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఆయన చివరిశ్వాస వరకు కృషిచేశారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటులో ఆయన సేవలు నిరుపమానం. చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజాబంధుగా పేరు గడించిన ప్రగడ కోటయ్య జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. ప్రగడ కోటయ్య నిస్వార్థమైన సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**నేతన్నలకు సంక్షేమానికి ఆర్థిక దన్ను: మంత్రి సవిత:** రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య స్ఫూర్తితో చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేతల ఆత్మ గౌరవాన్ని పెంచుతూ, ప్రగడ కోటయ్య సేవలు భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా జరిగేలా ఉత్తర్వులు జారీచేశారన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. మంత్రి సవిత ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, చిలకలపూడి పాపారావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జి.ధనుంజరావు, చేనేత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరులకు సిఎం, డిసిఎం నివాళి

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వారు చూపిన ధైర్యసాహసాలు, పోరాడిన తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశం కోసం అమరవీరులు చేసిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ మేరకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎక్స్ వేదికగా నివాళి అర్పిస్తూ పోస్టులు పెట్టారు.

సిఎం చంద్రబాబు తన పోస్టులో తమ అసాధారణ ధైర్యసాహసాలతో భారతదేశానికి విజయాన్ని సాధించిన వీర సైనికులకు నివాళి అర్పిస్తున్నామని పేర్కొన్నారు. దుర్భేద్యమైన భూభాగం, అంతులేని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, వారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి దృఢంగా నిలబడ్డారు. వారి మహోన్నత త్యాగం, సాటిలేని వీరత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూ దేశభక్తికి, జాతీయ గర్వానికి శాశ్వత చిహ్నంగా నిలుస్తున్నాయి అంటూ చంద్రబాబు పోస్టు చేశారు.

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అసాధారణ శౌర్యం, అత్యున్నత త్యాగంతో దేశ సార్వభౌమత్వాన్ని కాపాడి, త్రివర్ణ పతాక గౌరవాన్ని నిలబెట్టిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నానంటూ 'ఎక్స్'లో డి.సిఎం పవన్ పోస్టు చేసారు. 'కార్గిల్ కేవలం యుద్ధ విజయం మాత్రమే కాదు.. అది ధైర్యం, త్యాగం, భారతదేశ అఖండ స్ఫూర్తికి ప్రతీక. కార్గిల్ మంచు శిఖరాలపై ధైర్యవంతులైన సైనికులు అసాధ్యమైన సవాళ్లను ఎదుర్కొని, మన పవిత్ర మాతృభూమిలోని ప్రతి అంగుళాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఓ భారతీయ సైనికుడి ధైర్యం కంటే గొప్పది ఏదీ లేదని ప్రపంచానికి చాటి చెప్పారు. మనం జీవించే ప్రతి ప్రశాంతమైన రోజు, వెంబడించే ప్రతి కల, ఆస్వాదించే ప్రతి అవకాశం వారి త్యాగం అనే పునాదిపైనే నిలబడి ఉన్నాయి. కార్గిల్ కేవలం చరిత్రలోని ఒక అధ్యాయం మాత్రమే కాదు.. అది దేశభక్తి, కర్తవ్యం, దృఢ సంకల్పం, నిస్వార్థ సేవకు నిదర్శనం. విజయాన్ని సాధ్యం చేసిన సైనికులందరినీ భారత్ స్మరించుకుంటుంది. జై హింద్' అంటూ పవన్ పేర్కొన్నారు.

# ఆగస్టు 1న ప్రధాని మోడీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం

- 'ఉత్తరాంధ్ర కలలకు రెక్కల్లు' పేరుతో వేడుకలు
- విమానాశ్రయ ప్రారంభోత్సవ శుభ సమయాన్ని పంచుకునేలా ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల కేంద్రాలలో 'కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు
- సమాచార శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రజాకాంక్షలు, సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేస్తూ విజయనగరం జిల్లా భోగాపురం వద్ద నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి ప్రారంభించనున్నారన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి, పర్యాటక, పారిశ్రామిక రంగాలు పుంజుకోవడమే లక్ష్యంగా 'ఉత్తరాంధ్ర కలలకు రెక్కల్లు' అనే ప్రత్యేక థీమ్‌తో నేటి నుండి ఆగస్టు 1 వరకు వారం రోజుల పాటు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నామని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలలో 'కౌంట్‌డౌన్ డిజిటల్ స్క్రీన్లు' ఏర్పాటు చేసి విమానాశ్రయ ప్రారంభోత్సవ శుభ సమయాన్ని పంచుకునేలా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు "మై డిస్ట్రిక్ట్ టేక్స్ ఆఫ్" థీమ్‌తో క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ఆగస్టు 1న జరిగే ప్రధాని ప్రారంభోత్సవ సభలో విశిష్ట ఆసనాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విమానాశ్రయం ఏ విధంగా తోడ్పడుతుందో వివరిస్తూ, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో అరకు కాఫీ, అరకు పసుపు వంటి స్థానిక ఉత్పత్తుల బ్రాండింగ్, ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, విమానాశ్రయం ద్వారా పెరగనున్న పర్యాటక అవకాశాలు, హోమ్‌స్టేల నమోదుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జులై 30న సెర్ప్, మెప్మాల ఆధ్వర్యంలో 'భోగాపురం ఉత్తరాంధ్ర కలలకు రెక్కల్లు' అంశంపై మహిళలతో బృహత్ రంగోలీ (ముగ్గుల) పోటీలు జరుగుతాయన్నారు. క్రీడలు, సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహిస్తూ 'భోగాపురం థీమ్'తో క్రికెట్, బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో, ప్రధాన కేంద్రాల్లో జానపద రూపకాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా విప్లవ వీరునికి నివాళి అర్పిస్తారన్నారు. జులై 31న విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్‌లో 5కె/ 10కె మారథాన్ రన్, సైక్లథాన్, ఫ్లాష్ మాబ్‌లు నిర్వహించడంతో పాటు, రాత్రి వేళ ఉత్తరాంధ్ర వైభవాన్ని, విమానాశ్రయ రూపురేఖలను చాటేలా కంటిపాపగా నిలిచే భారీ 'డ్రోన్ షో' నిర్వహించనున్నామన్నారు. ఈ ప్రచార ప్రణాళికలో భాగంగా ఒక్కో రోజు ఒక్కో జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు శాఖల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రగతికి సరికొత్త బాటలు వేస్తున్న ఈ సువర్ణ ఘట్టంలో ప్రజలందరూ విశేష సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్.


AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001, రాజస్థాన్, (ఇండియా), (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV-A- (నియమం 8 (6) నిబంధన చూడండి) స్థిర ఆస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకంగా రుణగ్రహీత/లు)/సహ-రుణగ్రహీత(లు), తనఖాదారులు(లు) మరియు హామీదారులు(లు) (ఎవరైతే సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖా ద్వారా ఆర్థిక రుణ సౌకర్యాన్ని పొందారో వారికి) AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకొనబడిన వారికి ఈ ప్రకటన జారీ చేయబడుతోంది. ఇక నుండి ఆపై అది AUSFBకి రిఫర్ చేయబడుతుంది. ఫైనాన్షియల్ బ్యాంక్ లిమిటెడ్ ఏదైతే ఇప్పుడు 01వ ఏప్రిల్ 2024 నుండి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ లోనికి మరియు విలీనమైందో దాని నుండి క్రింద వివరింపబడిన స్థిరాస్తులు. స్వాధీనం చేసుకొన్న సెక్యూర్డ్ ఆస్తులు క్రింద పట్టికలో పేర్కొన్న మొత్తం రికవరీ నిమిత్తం 'ఏది ఎక్కడ' 'ఎలా ఉన్నవీ అక్కడ అలా' ఏవి ఎలా ఉన్నవీ' మరియు 'అక్కడ ఏదో అలాగే' ప్రాతిపదికన తదుపరి వచ్చే వడ్డీ, ధర, ఛార్జీలు మరియు ఖర్చులు AUSFBకి అనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి కారణంగా ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహిస్తున్నారని మీరు తెలియజేస్తున్నాము.

| రుణ ఖాతా సం. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, తనఖాదారులు, హామీదారుడి పేరు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ | ఆస్తి కొరకు రిజర్వ్ ధర | ఆస్తి కొరకు బయానా | వేలం తేదీ & సమయం | బిడ్ సమర్పణ తేదీ | టెండర్ దాఖలు యొక్క ఇ-వేలం ప్రదేశం | సంప్రదించు వ్యక్తి & ఆస్తి దర్శించు తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| (లోన్ ఖాతా సం.) 20660000512131, M చంద్రప్ప (రుణగ్రహీత), M యశోద (సహ-రుణగ్రహీత) | 12-సెప్టెంబర్-22 రూ. 4,32,153/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పై రెండు వేల నూట యాభై మూడు రూపాయలు మాత్రమే) 26-ఆగస్టు-22 నాటికి | 16-ఆగస్టు-25 | రూ. 3,50,000/- మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 35,000/- ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 17-ఆగస్టు-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: 4-368, CB రోడ్, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఎదురుగా, గ్రీమ్స్ పేట, చితూరు, ఆంధ్రప్రదేశ్ 517002 | K ఉమాపతి - 7411879849 - auctions@aubank.in 12-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: చితూరు జిల్లా, పలమనేరు సబ్-డిస్ట్రిక్ట్, బిరెడ్డిపల్లి మండలం, బేలుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిక్కనపల్లి గ్రామంలో ఉన్న ఆస్తి. గ్రామకంఠం సర్వే నంబర్ 864లో 0.83 ఎకరాల విస్తీర్ణం గల భూమి మరియు దానిపై నిర్మించిన R.C.C. ఇల్లు ఇతర నిర్మాణాలు మరియు అమరికలతో సహా. కొలతలు: తూర్పు-పడమర 28.5 అడుగులు లేదా 8.686 మీటర్లు, ఉత్తర-దక్షిణం 36 అడుగులు లేదా 10.972 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 1026 చదరపు అడుగులు. | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000672973, లక్ష్మీ లీలావతి (రుణగ్రహీత), ఈదూరి వెంకటశేషాచార్యులు (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 రూ. 10,73,493/- పది లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే 19-ఆగస్టు-24 నాటికి | 09-ఫిబ్రవరి-26 | రూ. 11,00,000/- పదకొండు లక్షల రూపాయలు మాత్రమే | రూ. 1,10,000/- ఒక లక్ష పది వేల రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D - సింగరాయకొండ S.D - సింగరాయకొండ రెవెన్యూ మండలం - బింగినపల్లి గ్రామ పంచాయతీ - డోర్ నం. 1-163 - బింగినపల్లి గ్రామకంఠం, సర్వే నం. 322 - మొత్తం విస్తీర్ణం 42 ఎకరాల 40 సెంట్లు - ఇందులో ఎండోమెంట్ కమిషన్ ఉత్తర్వుల (ప్రొసీడింగ్ నం. M2/9576/2016, తేదీ 04-06-2016 ప్రకారం ఎకరాల 32 సెంట్ల ఎండోమెంట్ భూమిని మినహాయించగా మిగిలిన విస్తీర్ణం 42 ఎకరాల 08 సెంట్లు - ఇందులో ఎకరాల 0.08875 సెంట్లు లేదా 429.55 చదరపు గజాలు స్థలం, దీనికి సంబంధించిన అన్ని రాకపోకల మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలతలు: ఆస్తి పత్రం ప్రకారం 429.55 చదరపు గజాలు, కానీ వాస్తవానికి 337.87 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000594610, కంద్రకుంట రాజేశ్వరి (రుణగ్రహీత), కంద్రకుంట వెంకటేష్ (సహ-రుణగ్రహీత) | 18-జూలై-24; రూ.7,31,037/- ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 17-జూలై-24 నాటికి | 26-ఫిబ్రవరి-26 | రూ. 5,90,000/- ఐదు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 59,000/- యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: D No 31/4/363, GB Prime, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్-జిల్లా, మాచవరం మండలం, మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని మాచవరం గ్రామం, గ్రామ కంఠం D.No. 304/1లో ఉన్న 193.6 చదరపు గజాల స్థలం మరియు దానిలో నిర్మించిన 150 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (నిర్మాణ వైశాల్యం) కలిగిన ఇల్లు తలుపు నం. 8-13/1, అసెస్‌మెంట్ నం. 1697, విద్యుత్ సర్వీస్ మీటర్ మరియు ఫిట్టింగ్‌లతో సహా. ఈ ఆస్తికి సంబంధించిన పూర్తి హక్కులు మరియు సరిహద్దులు వర్తిస్తాయి. **విస్తీర్ణం: 193.6 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000672483, సంకూరి నాగ రత్నం (రుణగ్రహీత), సంకూరి విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 రూ. 5,49,236/- రూ. ఐదు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే 19-ఆగస్టు-24 నాటికి | 10-ఫిబ్రవరి-26 | రూ. 6,00,000/- రూ. ఆరు లక్షలు మాత్రమే | రూ. 60,000/- రూ. అరవై వేలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 31/4/363, GB ప్రైమ్, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా R.D., ఫిరంగిపురం సబ్-డిస్ట్రిక్ట్, ఫిరంగిపురం గ్రామ పంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే నం. 393/A/A1, డోర్ నంబర్: 10-118, అసెస్‌మెంట్ నంబర్: 3908 పరిధిలోని ఆస్తి. దీనిపై 435 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC ధాబా ఉంది. **విస్తీర్ణం: 113.33 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000866259, అంబటి హిమానీయేలు (రుణగ్రహీత), అంబటి కోటేశ్వరమ్మ (సహ-రుణగ్రహీత) | 16-ఆగస్టు-24 రూ. 6,95,804/- (రూ. ఆరు లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల నాలుగు మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 17-మార్చి-26 | రూ. 4,90,000/- నాలుగు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 49,000/- నలభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26, మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, పెట్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెట్లూరు గ్రామం, సర్వే నం. 318లో ఉన్న స్థిరాస్తి 145.2 చదరపు గజాల విస్తీర్ణం. ఈ సరిహద్దుల మధ్య 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం, అన్ని రాకపోకల మరియు అనుబంధ హక్కులతో సహా. **కొలత: 145.20 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660001190223, యేటి శ్రీను (రుణగ్రహీత), యేటి సుజాత (సహ-రుణగ్రహీత) | 16-ఆగస్టు-24; రూ. 6,27,958/- ఆరు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 07-ఏప్రిల్-26 | రూ. 5,70,000/- ఐదు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే | రూ. 57,000/- యాభై ఏడు వేల రూపాయలు | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (అపరిమితంగా 5 నిమిషాల పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 02-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు రెవెన్యూ డివిజన్ దర్శి సబ్-డివిజన్ తల్లూరు మండలం, నాగంబొట్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగంబొట్లపాలెం గ్రామంలో గల ఆస్తి. సర్వే నం. 381/2, డోర్ నం. 2-274-1 వద్ద ఉన్న 0-03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాల స్థలం మరియు అందులోని RCC ఇల్లు. ఈ సరిహద్దుల మధ్య 0-03 1/2 సెంట్లు లేదా 169.4 చదరపు గజాల స్థలంలో 299 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన RCC ఇల్లు, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలత: 169.40 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660001291543, పోట్లూరి చిన్న బాలకృష్ణ (రుణగ్రహీత), పోట్లూరి రాజ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత) | 18-జూలై-24 రూ. 10,52,114/- (పది లక్షల యాభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయలు మాత్రమే 17-జూలై-24 నాటికి | 20-ఏప్రిల్-26 | రూ. 9,00,000/- తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే | రూ. 90,000/- తొంభై వేలు రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-డివిజన్, నాగులుప్పలపాడు మండలం, మట్టిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మట్టిగుంట గ్రామంలో గల ఆస్తి. సర్వే నం. 151/3, బ్లాక్ నం. 1, డోర్ నం. 1-52, అసెస్‌మెంట్ నం. 321 వద్ద ఉన్న RCC ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 138.25 చదరపు గజాలు లేదా 16.13 చదరపు మీటర్ల స్థలం మరియు అందులో 6191/2 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా ఉన్నాయి. **కొలత: 138 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 22660001212935, ఆంద్రాజుపల్లి సురేష్ (రుణగ్రహీత), ఆంద్రాజుపల్లి మనోహరి (సహ-రుణగ్రహీత) | 18-జూలై-24 రూ. 4,82,043/- (రూ. నాలుగు లక్షల ఎనభై రెండు వేల నలభై మూడు మాత్రమే 17-జూలై-24 నాటికి | 05-మే-26 | రూ. 5,50,000/- రూ. ఐదు లక్షల యాభై వేలు మాత్రమే | రూ. 55,000/- యాభై ఐదు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గంటల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ డివిజన్ - పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి - పొదిలి మండలం - ఉప్పలపాడు గ్రామ పంచాయతీ - ఉప్పలపాడు గ్రామం - సర్వే నం. 56/1 లోని స్థలం; అసెస్మెంట్ నం. 661. **విస్తీర్ణం 96.66 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000268544, రావినూతల కిషోర్ (రుణగ్రహీత), రావినూతల నరసమ్మ (సహ-రుణగ్రహీత) | 27-ఆగస్టు-24; రూ. 7,43,656/- ఏడు లక్షల నలభై మూడు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 19-ఆగస్టు-24 నాటికి | 08-మే-26 | రూ. 9,90,000/- తొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే | రూ. 99,000/- తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 03-సెప్టెంబర్-26, మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, నెన్నూరుపాడు గ్రామ పంచాయతీ పరిధి, నెన్నూరుపాడు గ్రామకంఠం, సర్వే నం. 406లో ఉన్న మొత్తం 15 ఎకరాల 83 సెంట్ల విస్తీర్ణంలో; డోర్ నం. 2-18 అసెస్‌మెంట్ నం. 515 కలిగిన ఇల్లు మరియు స్థలం. ఈ సరిహద్దుల మధ్య 145.2 చదరపు గజాలు లేదా 121.968 చదరపు మీటర్ల స్థలంలో, 390 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. **కొలత: 145 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 22660001283790, సకినాల ఎర్రక్క (రుణగ్రహీత), కుక్కల కీర్తన (సహ-రుణగ్రహీత), మాసపోగు చంటి (సహ-రుణగ్రహీత) | 28-మే-25; రూ. 5,07,780/- ఐదు లక్షల ఏడు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 27-మే-25 నాటికి | 10-జూన్-26 | రూ. 8,60,000/- ఎనిమిది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | రూ. 86,000/- ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: నం. 8/150, 1వ అంతస్తు, పార్వతీ నగర్, కల్లూరు, కర్నూలు - 518002 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: డాక్యుమెంట్ నం. 1-102-A ప్రకారం ఉన్న ఇంటి ఆస్తి - SC కాలనీ, వార్డు నం. 1, ABM పాలెం, గూడూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లా (AP) 518466; గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి. వివరాలు: (గ్రౌండ్ ఫ్లోర్ డాక్యుమెంట్ నం. 1-102-A ప్రకారం), SC కాలనీ, వార్డు నం. 1, ABM పాలెం, సర్వే నం. 777/B, వార్డు నం. 1. మొత్తం విస్తీర్ణం 57.00 చదరపు గజాలు. కొలతలు (ఇంటి ఆస్తి - గ్రౌండ్ ఫ్లోర్): తూర్పు వైపు 19 అడుగులు, పడమర వైపు 19 అడుగులు, ఉత్తర వైపు 27 అడుగులు, దక్షిణ వైపు 27 అడుగులు. మొత్తం వైశాల్యం 57.00 చదరపు గజాలు మరియు 513 చ.అ. **కొలత: 513 చదరపు అడుగులు.** | | | | | | | | |

| రుణ ఖాతా సం. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారులు, హామీదారుడి పేరు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ | ఆస్తి కొరకు రిజర్వ్ ధర | ఆస్తి కొరకు బయానా | వేలం తేదీ & సమయం | బిడ్ సమర్పణ తేదీ | టెండర్ దాఖలు యొక్క ఇ-వేలం ప్రదేశం | సంప్రదించు వ్యక్తి & ఆస్తి దర్శించు తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| (లోన్ ఖాతా సం.) 23660000468108, బిడుగు భాస్కర్ (రుణగ్రహీత), బిడుగు అనిత (సహ-రుణగ్రహీత) | 15-మే-24 రూ. 9,26,645/- తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 02-మే-24 నాటికి | 22-జనవరి-26 | రూ. 4,50,000/- నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 45,000/- నలభై ఐదు వేల రూపాయల మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: వార్డు నం. 25, డోర్ నం. 25/684/223/1A, 1వ అంతస్తు, ప్లాట్ నం. 81, పద్మావతి నగర్, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ 518501 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరాలు: సర్వే నం. 400/A, ఇంటి నం. 7-99, అసెస్‌మెంట్ నం. 738, 7వ వార్డు, చిందుకూరు గ్రామ పంచాయతీ & గ్రామం, గడివేముల మండలం, నంద్యాల జిల్లా, బండిఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది. విస్తీర్ణం: 72 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం: 324 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు-పడమర వైపు: 36 అడుగులు, ఉత్తర-దక్షిణ వైపు: 18 అడుగులు. **విస్తీర్ణం: 72 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000275711, ఈడిగ పుల్లయ్య గౌడు (రుణగ్రహీత), ఈడిగ భరతమ్మ (సహ-రుణగ్రహీత) | 15-మే-24 రూ. 7,38,389/- ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే 02-మే-24 నాటికి | 23-జనవరి-26 | రూ. 4,00,000/- నాలుగు లక్షల రూపాయలు మాత్రమే | రూ. 40,000/- నలభై వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం.వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: వార్డు నం. 4, 1వ అంతస్తు, రాజా వీధి, పగిద్యాల రోడ్, నందికొట్కూరు, కర్నూలు - 518401 | తోగట విజయ్ - 9182357270 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: షెడ్యూల్-1 లోని ఆస్తి (నమోదిత సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 252/2023, తేదీ 23-01-2023 ప్రకారం) - గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహ ఆస్తి. సర్వే నం. 790, ఇంటి నం. 3-52 K, చబోలు గణపురం మజరా కె. చబోలు గ్రామం, జూపాడు బంగ్లా మండలం, బండి ఆత్మకూరు సబ్-డివిజన్, నంద్యాల జిల్లా, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. షెడ్యూల్ విస్తీర్ణం: 171.61 చదరపు గజాలు. కొలతలు: గ్రౌండ్ ఫ్లోర్ - తూర్పు వైపు 15.5, పడమర వైపు 15.5, ఉత్తర వైపు 23.0, దక్షిణ వైపు 23.0; మొత్తం విస్తీర్ణం 58.33 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం: 365.49 చదరపు అడుగులు. (RCC) **విస్తీర్ణం: 171.61 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000830947, యలమంచిలి సత్యనారాయణ (రుణగ్రహీత), యలమంచిలి కనకదుర్గ (సహ-రుణగ్రహీత) | 25-జూన్-24 రూ. 16,69,119/- (పదహారు లక్షల అరవై తొమ్మిది వేల నూట పందొమ్మిది రూపాయలు మాత్రమే 20-జూన్-24 నాటికి | 07-ఫిబ్రవరి-26 | రూ. 10,50,000/- పది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | రూ. 1,05,000/- ఒక లక్షా ఐదు వేల రూపాయలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: శ్యామల సెంటర్, డోర్ నం. 7/30/28, పలివేల ప్లాజా, మెయిన్ రోడ్, టాకీస్ రోడ్, ఆకృతి షోరూమ్ దగ్గర, త్యాగరాజ నగర్, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ 533101 | అప్పసపల్లి సూర్య ప్రకాష్ -9491829022 auctions@aubank.in - 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: మొత్తం 0-03 ఎకరాల 145.2 చదరపు గజాలకు సమానం ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం డోర్ నం. 5-49/1, అసెస్‌మెంట్ నం. 2713, RS నం. 163+. ఇది I. పోలవరం సబ్-రిజిస్ట్రీ, I. పోలవరం మండలం, కేశనకూరు గ్రామ పంచాయతీ పరిధి, కేశనకూరు గ్రామం గ్రామకంఠం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. 145.2 చదరపు గజాల స్థలం మరియు RCC భవనంతో పాటు సాధారణ దారి హక్కులు మరియు ఇతర అనుబంధ హక్కులు దీనికి వర్తిస్తాయి. **విస్తీర్ణం: 145 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 22660000884446, మున్నంగి ఉష (రుణగ్రహీత), మున్నంగి సామ్యేలు (సహ-రుణగ్రహీత) | 06-ఫిబ్రవరి-24 రూ. 8,55,803/- రూ. ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే 29-జనవరి-24 నాటికి | 23-మార్చి-26 | రూ. 8,30,000/- రూ. ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే | రూ. 83,000/- రూ. ఎనభై మూడు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-డివిజన్, నాగులుప్పలపాడు మండలం, రాపరాల గ్రామ పంచాయతీ పరిధి చవటపాలెం (గ్రామ పంచాయతీ పరిధిలోనిది), సర్వే నం. 233, డోర్ నం. 5-125 వద్ద ఉన్న ఇల్లు మరియు స్థలం. దీని సరిహద్దుల మధ్య 194.2 చదరపు గజాల స్థలం మరియు అందులో 460 చదరపు అడుగుల RCC భవనం (అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా ఉన్నాయి. **మొత్తం విస్తీర్ణం: 194.20 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 22660000704147, వేల్పూరి రవితేజ (రుణగ్రహీత), వేల్పూరి పద్మ (సహ-రుణగ్రహీత) | 06-ఫిబ్రవరి-24 రూ. 6,35,011/- రూ. ఆరు లక్షల ముప్పై ఐదు వేల పదకొండు మాత్రమే 29-జనవరి-24 నాటికి | 23-సెప్టెంబర్-25 | రూ. 5,60,000/- రూ. ఐదు లక్షల అరవై వేలు మాత్రమే | రూ. 56,000/- రూ. యాభై ఆరు వేలు మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: D No 31/4/363, GB Prime, 4వ లేన్, అరుండల్‌పేట, గుంటూరు - 522002 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-డిస్ట్రిక్ట్, ఉప్పరపాలెం గ్రామం, సర్వే నం. 70/9, ఇంటి నం. 3-121, అసెస్‌మెంట్ నం. 559 పరిధిలోని ఆస్తి; 750 చదరపు అడుగులు, RCC ధాబా నిర్మాణం కలిగి ఉంది. **విస్తీర్ణం 66.41 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000857756, బల్లాని నారాయణ (రుణగ్రహీత), బల్లాని పోలమ్మ (సహ-రుణగ్రహీత) | 19-నవంబర్-24 రూ. 7,28,430/- రూ. ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై మాత్రమే 23-అక్టోబర్-24 నాటికి | 18-ఏప్రిల్-26 | రూ. 6,20,000/- రూ. ఆరు లక్షల ఇరవై వేలు మాత్రమే | రూ. 62,000/- అరవై రెండు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 నుండి సా.4:00 వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, చీమకుర్తి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చీమకుర్తి మండలం, పల్లమల్లి గ్రామ పంచాయతీ పరిధి, పల్లమల్లి గ్రామం, సర్వే నం. 207/1, వార్డు నం. 6, డోర్ నం. 6-34 సమీపంలో స్థలం లేదా 0-02 1/2 సెంట్లు లేదా 15 గదీలు లేదా 100.35 చదరపు మీటర్లు. విస్తీర్ణం-120 చ.గ. దీనికి రాకపోకల మరియు అనుబంధ హక్కులు వర్తిస్తాయి. **దీని విస్తీర్ణం 120 చదరపు గజాలు** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660000866039, మక్కెన మోజెస్ (రుణగ్రహీత), మక్కెన ఎలిజబెత్ (సహ-రుణగ్రహీత), మక్కెన బాల కోటయ్య (సహ-రుణగ్రహీత) | 18-జూలై-24 రూ. 7,39,638/- (ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే 17-జూలై-24 నాటికి | 21-ఏప్రిల్-26 | రూ. 6,10,000/- ఆరు లక్షల పది వేల రూపాయలు మాత్రమే | రూ. 61,000/- అరవై ఒక వేయి మాత్రమే | 09-సెప్టెంబర్-26 మ.2.00 గం. నుండి సా.4.00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 07-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | నాగిరెడ్డి శివకుమార్-9966729111 - auctions@aubank.in 02-సెప్టెంబర్-26 |
| ఆస్తి వివరాలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డివిజన్ సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, గుర్రప్పడియ గ్రామ పంచాయతీ, వార్డు నం. 2, గుర్రప్పడియ గ్రామం, సర్వే నం. 83 పరిధిలోని 109.88 చదరపు గజాల స్థలం. ఇందులో డోర్ నం. 2-123 అసెస్‌మెంట్ నం. 14 కలిగిన ఇంటి స్థలం ఉంది. ఈ 109.88 చదరపు గజాల లేదా 92.29 చదరపు మీటర్ల స్థలంలో 200 చదరపు అడుగుల RCC భవనం, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులు ఉన్నాయి. **విస్తీర్ణం: 109.88 చదరపు గజాలు.** | | | | | | | | |
| (లోన్ ఖాతా సం.) 23660001385706, రేపూరి పేతురు (రుణగ్రహీత), రేపూరి నిర్మల (సహ-రుణగ్రహీత) | 19-నవంబర్-24; రూ. 8,07,510/- (రూ. ఎనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల పది రూపాయలు మాత్రమే) 23-అక్టోబర్-24 నాటికి | 18-మే-26 | రూ. 7,60,000/- రూ. ఏడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | రూ. 76,000/- డెబ్బై ఆరు వేలు మాత్రమే | 03-సెప్టెంబర్-26 మ.2:00 గం. నుండి సా. 4:00 గం. వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) | 01-సెప్టెంబర్-26 లేదా అంతకు ముందు | AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ చిరునామా: డోర్ నం. 18/04/3/4, 1వ అంతస్తు, జయసాయి ఆర్కేడ్, ఒంగోలు న్యూ బైపాస్ రోడ్, ఒంగోలు - 523001 | బి.చంద్రమౌళి శశిధర్ 9182682325 - auctions@aubank.in 27-ఆగస్టు-26 |
| ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా-ఒంగోలు గ్రామ పంచాయతీ- కొత్తపట్నం మండలం- మోటుమల గ్రామ పంచాయతీ ప్రాంతం- పదార్తి గ్రామకంఠం సర్వే నెం.428-లోని 145.2 చదరపు గజాల స్థలం, దాని సరిహద్దుల లోపల 1307 చదరపు అడుగులు లేదా 18.11 గదీలు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.405 చదరపు మీటర్ల స్థలం అన్ని మార్గాలతో సహా ఉన్నది. మరియు సులభతర హక్కులు. **కొలత:-145.2 చదరపు గజాలు** | | | | | | | | |

**ఇ-వేలం అమ్మకం నిబంధనలు మరియు షరతులు:-**

1) సెక్యూర్డ్ ఆస్తి యొక్క E-వేలం అమ్మకం "ఎక్కడ ఉన్నది ఉన్నట్టుగానే", "ఏది ఉందో అలాగే", "ఏది ఉందో అలాగే" మరియు "అక్కడ ఏదీ" ఆధారంగా సెక్యూర్డ్ క్రెడిటర్ అంటే AUSFB తరపున జరుగుతుంది మరియు పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి తెలిసిన చిక్కులు లేవు.

2). ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి, బిడ్ డాక్యుమెంట్, పాన్ కార్డ్ కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు రిజల్యూషన్ మరియు ఫోటో ఐడీ, చిరునామా రుజువును బయానాతో పాటు సమర్పించాలి, దీనిని MSME AUCTION POOL ACCOUNT OF AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, కరెంట్ ఖాతా నం. 1921201121711599 AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఐదవ మరియు ఆరవ అంతస్తు సన్నీ బిగ్ జంక్షన్ STC ఖస్రా నం. 64 నుండి 67, గ్రామ్ సుఖైపురా న్యూ ఆతిష్ మార్కెట్ జైపూర్ 302020, IFSC కోడ్: AUBL0002011. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత, దానిని ఉపసంహరించుకోలేరు. ఇంకా బిడ్డర్ సమర్పించిన ఏదైనా EMD రద్దు చేయబడిన చెక్కు కాపీతో RTGS/NEFT యొక్క UTR/రిఫరెన్స్ నంబర్‌ను ఈ క్రింది ఇమెయిల్ IDలకు అంటే auction@aubank.in కు పంపాలి.

(3) ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ మరిన్ని వివరాల కోసం https://sarfaesi.auctiontiger.net & https://www.aubank.in/bank-auction వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. ఇ-వేలం అమ్మకాల ప్రక్రియలో పాల్గొనడానికి నిబంధనలు & షరతులు మరియు auctions@aubank.in ఇమెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చు.

**దయచేసి గమనించండి:** పైన పేర్కొన్న తేదీన టెండర్/ఇంటర్ సే బిడ్డింగ్ ద్వారా అమ్మకం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులకు నియమం 8(6) తో కలిపి చదవబడిన నియమం 9(1) కింద ఇది 15 రోజులు మరియు 30 రోజుల నోటీసు కూడా. ఇచ్చిన నోటీసు వ్యవధిలో రుణగ్రహీత వారి బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించకపోతే ఆస్తి అమ్మబడుతుంది.

తేదీ : 24/07/2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

దుఃఖం అనేది శిక్ష కాదు, సంతోషం అనేది వరమూకాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే!

న- ఆర్‌జి ఇంగర్సాల్

# తగ్గేదేలే.. తగ్గకేంచేస్తాం!

'యువతకు ఉజ్వల భవితే మా సంకల్పం' అని చెప్తున్న కేంద్ర ప్రభుత్వం కాస్త ఆలస్యంగానైనా 'లీకు' వీరుల పని పట్టేందుకు నడుం కట్టిందనే చెప్పాలి. యువత భవిష్యత్‌ను కాలరాసిన 'నీట్' ప్రశ్న పత్రాల లీకుల నాడే ప్రభుత్వం స్పందించి ఉంటే'కాక్రోచ్ జనతాపార్టీ' ఉద్భవించేదే కాదు. 'జెన్‌జీ' ఉద్యమానికి మొగ్గ తొడిగేదే కాదు. పేపరు లీకు కేసుల్లో నిందితులకు వేగంగా శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించడాన్ని స్వాగతిద్దాం. కానీ దొంగల పడ్డ ఆరు నెలలకు తస్మాత్ జాగ్రత్త! అంటూ మేమున్నామంటూ పోలీసులు బాధితులకు భరోసా ఇస్తే ఏంలాభం? అన్న చందాన ఈ వ్యవహారం సాగిన తీరే ఏమాత్రం బాగోలేదు. ఇంత ఆలస్యంగా నిర్ణయం తీసుకుని కూడా కేంద్ర ప్రభుత్వం ఇదితమ నిబద్ధతకు నిదర్శనం అని సోషల్ మీడియాలో చెప్పుకున్న సంగతులు వినేవారికి ఎబ్బెట్టుగా ఉన్నాయి. ఒక పక్కన కాక్రోచ్ విద్యార్థి సంఘాల ఆగ్రహంకట్టలు తెంచుకుని ఢిల్లీ పుర వీధుల్లో వీరంగమాడుతుంటే వారిని అణచివేయడానికి ఢిల్లీ పోలీసులు చేసారని వైరల్ అవుతున్న దమనకాండను కూడా దేశ ప్రజలంతా చూసారు. ఇలా జరుగుతోందేమిటి? అని బాధపడ్డారు కూడా. తలవని తలంపుగా అభిజిత్ దీప్‌కే అనే నిరుద్యోగి 'కాక్రోచ్' జనతాపార్టీకి ప్రాణం పోసినా వారి ఆశలు, ఆశయాలు రాజకీయాలు కాదు గనుకనే ఇప్పటికీ 'నీట్' లీక్‌కు బాధ్యులైనవారిని శిక్షించాలని కోరుతున్నారు. అందుకే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలనే ఏకైక డిమాండ్ మీదనే నిలబడి పట్టుపట్టి సాధించుకున్నారు. ఈ డిమాండ్ ఉభయ వర్గాల్లో 'కాక' రేపిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కేంద్ర ప్రభుత్వ ఎన్‌డిఎ పేరు మీద ఉన్నా పట్టువిడుపుల్లేకుండా సిజెపినా, బిజెపియా అనే ధోరణిలో వ్యవహారం నానింది. ఢిల్లీ ప్రధాన వీధుల్లో తమతోపాటు గళమెత్తిన ఏ రాజకీయ పార్టీతోనూ తమకు సంబంధం లేదని నిర్ద్వందంగా ప్రకటించింది. 'నీట్-యుజీ' ప్రశ్నాపత్రం లీక్ అంశంపై కొనసాగుతున్న ఆందోళనలతో సిజెపి మూడు డిమాండ్లను ప్రభుత్వం ముందుపెట్టింది. 'నీట్' లీకులతో భంగపడిన విద్యార్థుల భవితవ్యాన్ని వారికి నష్టపరిహారాన్ని చెల్లించడం వంటి ప్రధాన విద్యార్థులకు సంబంధించిన డిమాండ్‌లున్నాయి. విద్యార్థులకు పరిహారం, కేసుల ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం తరపున చర్చలలో కూర్చున్న మంత్రులు అంగీకరించారు. మరో పక్క'నీట్ తప్పిదాలకు ముగింపు పలకాలని తనముందు కొచ్చిన పిటీషన్‌లపై సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అసలు 'నీట్' పరీక్షను అన్ని రాష్ట్రాల విద్యార్థులపై రుద్దుతున్న తీరునే విద్యార్థిలోకం తప్పు పడుతోంది. కాగా 'నీట్' పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ ప్రతిసారీ గతి తప్పుతోంది. చెప్పాలంటే పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేపట్టలేకపోతోంది. తొలిసారి 2013లో నిర్వహించిన 'నీట్'పరీక్ష న్యాయపరమైనచిక్కులతో రద్దయ్యింది. 2015లో 'లీక్' అయి మళ్లీ నిర్వహించారు. 'లీక్'ల వ్యవహారం ఇదే మొదటిసారి కాదు. ప్రస్తుతమున్న వ్యవస్థలో ఇదే ఆఖరుసారి అని చెప్పలేని పరిస్థితులున్నాయి. ఢిల్లీలో విద్యార్థుల 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర స్థాయిలో మొదలై అన్ని రాష్ట్రాల విద్యార్థుల్లో చైతన్యం కలిగించాక, ప్రభుత్వంలో కదలిక మొదలైనట్లుంది. తాజాగా 'లీకేజ్ బాధ్యులకు పదేళ్ల జైలుశిక్ష, రూ.10కోట్ల జరిమానా అనే విధంగా గరిష్ట జరిమానా విధించే స్థాయిలో చట్టసవరణ చేస్తామంటోంది. అందుకు ప్రతిపాదనలు చేసింది. లీక్‌లపై విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ)లో భారీ ప్రక్షాళన చేపట్టింది. ఇదిలా ఉండగా మరోపక్క ఎన్‌టిఏ ఘనకీర్తిని రాజ్యసభలో విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంతమజుందార్ వివరిస్తూ 24 మంది శాశ్వత సిబ్బంది, 124 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో 'ఎన్టీఏ' నిర్వహిస్తున్నట్లు వివరించారు. కేవలం సిబ్బంది లేకపోవడం వల్లనే 'లీకు'లు అవుతున్నాయా? అనే సందేహం ఎవరికీ రాదు కానీ 'ప్రశ్నాపత్రాల రూపకల్పన, వాటి ప్రింటింగ్‌లోనూ భాగస్వాములైన వారిలో నిబద్ధత, నిజాయితీలు లేకనే అలా జరుగుతుండడం సహజం. కాగా ఎన్టీఏ ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం మరో విధమైన లెక్కలకు ఆస్కారమిస్తోంది. అందులో విధులు నిర్వహిస్తోన్న 47మంది అధికారులపై వేటు వేసినట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. వారిలో ఎంతో నిబద్ధత కూడిన ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన ఆ ఉద్యోగులను బర్తరఫ్ చేసింది. ఈ చర్యలన్నీ జాతీయ స్థాయి పరీక్షలపై ప్రజలకున్న విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయా? లేదా?తెలుసుకోవాల్సిందే. ఇకపేపరు లీకుల నివారణ చట్టసవరణ ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదంతెలిపింది. దోషులకు ప్రస్తుతమూడు సంవత్సరాల కనిష్ట జైలుశిక్షను ఐదేండ్లకు పెంచాలన్నది ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. నీట్ ప్రశ్నపత్రాల లీకేజి జరిగి దాదాపు నాలుగుమాసాల తర్వాత మేల్కొని 'లీక్' వీరులకోసం పెంచిన శిక్షతో కొత్తచట్టం ఆమోదించబోవడం ఏలినవారి నిబద్ధతను ప్రశ్నిస్తోంది. పార్లమెంటులో ఐదు రోజులపాటు ఇదే అంశంపై విపక్షాలు పట్టుబట్టాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వినా వేరే మార్గం లేదన్నాయి. పట్టువీడేది చెప్పకనే చెప్పారు. సిజెపి తాజా చర్చలు కూడా అదే డిమాండ్‌వల్లిస్తున్నాయి. ప్రధాన్ లేక ప్రధాని ఎవరు రాజీనామాచేస్తారో ఆలోచించుకోండని కాక్రోచ్ జనతా పార్టీ అల్టిమేటమ్ ఇచ్చింది. ఏదిఏమైనా ప్రభుత్వ విశ్వసనీయత ప్రస్తుతం ప్రశ్నార్థకమైంది. కేంద్ర మంత్రి రాజీనామా సిజెపి ఉద్యమాన్ని ఎటువైపు పరుగులు పెట్టిస్తుందో చూడాలి.



ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

ఎమర్సన్



ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తరువాత కాని, మనిషికి వినయం, వివేకంరాదు.

ఫ్రాంక్లిన్


# విద్య నాణ్యత పేరుతో అనుభవానికి పరీక్ష?

**ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతింటే దాని ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతుంది. గురువును అనుమానంతో చూడడం కాదు, విశ్వాసంతో బలోపేతం చేయడం ప్రభుత్వాల బాధ్యత. విద్యా నాణ్యత పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని పెంచేదిగా ఉండాలి. దశాబ్దాల సేవ చేసిన గురువును మళ్లీ పరీక్షల ముందు నిలబెట్టడం కంటే, ఆధునిక బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, డిజిటల్ విద్యలో ప్రావీణ్యం కల్పించడం, కృత్రిమ మేధస్సు ఆధారిత బోధనా సాధనాల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు విద్యార్థులకు కూడా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తాయి.**



రామ కిష్టయ్య సంగన భట్ల

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు సాకారం కావాలంటే పాఠశాలలుండాలి, పాఠ్యపుస్తకాలు ఉండాలి, మౌలిక సదుపాయాలు ఉండాలి. కానీ ఇవన్నింటికంటే ముఖ్యంగా నిబద్ధత, నైపుణ్యం, అనుభవం కలిగినఉపాధ్యాయుడు ఉండాలి. అందుకే ఉపాధ్యాయ నియామకాల్లో నాణ్యతా ప్రమాణాలను తీసుకురావాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ప్రవేశపెట్టారు. ప్రారంభంలో ఈ నిర్ణయం విద్యా సంస్కరణగా ప్రశంసలు అందుకున్నప్పటికీ, కాలక్రమేణా అదే టెట్ ఇప్పటికే ఉద్యోగాల్లో కొనసాగుతున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా తప్పనిసరిగా మారిన సందర్భాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. దశాబ్దాలుగా బోధనలో విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు మరోసారి పరీక్ష రాసి తన అర్హతను నిరూపించుకోవాల్సి రావడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఇప్పుడు విద్యారంగంలో ప్రధాన చర్చగా మారింది. 2009లో విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) ఉపాధ్యాయ అర్హతకు దేశవ్యాప్తంగా కనీస ప్రమాణాలను నిర్దేశించింది. ఆ మార్గదర్శకాల ప్రకారం టెట్‌ను ప్రవేశపెట్టారు. కొత్తగా నియమితులయ్యే ఉపాధ్యాయులకు ఇది అవసరమనే విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. అయితే టెట్ అమలుకు ముందు నియమితులై, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల పైనా ఈ నిబంధనలను వర్తింప జేయడం వివాదాస్పదమైంది. ఒకవైపు ఉపాధ్యాయులపై రోజురోజుకూ బాధ్యతలు పెరుగుతున్నాయి. తరగతి బోధనతో పాటు మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, విద్యార్థుల హాజరు నమోదు, వివిధ ప్రభుత్వ సర్వేలు, ఓటరు జాబితాల సవరణ, ఎన్నికల విధులు, జనగణన, సంక్షేమ పథకాల అమలు, డిజిటల్ డేటా నమోదు, తల్లిదండ్రుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పాఠశాల పరిపాలన ఇలా అనేక పనులు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మరోసారి టెట్ పరీక్షకు సిద్ధం కావడం వారికి అదనపు భారం అవుతోంది. ముఖ్యంగా 45 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉపాధ్యాయులు ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మళ్లీ పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాల్సి రావడం తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులలో చాలామంది పదిహేను, ఇరవై, ముప్పై సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్నారు. వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చారు. వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులను తీర్చిదిద్దిన గురువులే నేడు మరోసారి అర్హతను నిరూపించుకోవాల్సి రావడం సహజంగానే బాధను కలిగిస్తోంది. ఒక ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని అతని విద్యార్థుల విజయాలు, సేవా చరిత్ర, తరగతి గది నిర్వహణ, సామాజిక బాధ్యతలు తెలియజేస్తే, వాటిని పక్కనబెట్టి కేవలం ఒక ప్రశ్నాపత్రం ఆధారంగా అంచనా వేయడం న్యాయమా అనే ప్రశ్నకు విద్యాశాఖ సమాధానం చెప్పాల్సి ఉంది. టెట్‌పరీక్ష ప్రధానంగా బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో నిర్వహించబడుతుంది. బాల మనోవిజ్ఞానం, బోధనా పద్ధతులు, భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సామాజికశాస్త్రం వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ఇవి సిద్ధాంతపరమైన అవగాహనను పరీక్షించ గలవు. కానీ ఒక ఉపాధ్యాయుడి బోధనా నైపుణ్యం, విద్యార్థులను ప్రేరేపించే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే చాతుర్యం, విలువల



బోధన, తరగతి గది నిర్వహణ వంటి లక్షణాలను పూర్తిగా కొల వలేవు. అనుభవం ద్వారా వచ్చిన ప్రజ్ఞను ప్రశ్నాపత్రంతో కొలవడం సాధ్యం కాదని అనేక మంది విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల విద్యావ్యవస్థలో సుమా రు 95 లక్షలకు పైగా ఉపాధ్యాయులు సేవలందిస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. వీరిలో గణ నీయమైన సంఖ్యలో టెట్ అమలుకు ముందే నియమితులై నవారే. కొన్ని రాష్ట్రాలు వారికి మినహాయింపులు ఇచ్చాయి. మరికొన్ని రాష్ట్రాలు మాత్రం టెట్ ఉత్తీర్ణతను తప్పనిసరి చేశాయి. ఒకే దేశంలో ఒకే విధానానికి వేర్వేరు అమలు విధానాలు ఉండటం వల్ల ఉపాధ్యాయుల్లో అయోమయం నెలకొంది. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి నిర్దేశిత ప్రమాణాలకు చేరని పాఠశాలలు కూడా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల శక్తిని పరీక్షలకే పరిమితం చేయడం కంటే, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి సారించడం అవసరమనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. పరీక్షలు నిర్వహించడం కన్నా తరగతి గదిలో బోధనా నాణ్యతను పెంచేకార్యక్రమాలు చేపట్టడం మరింత ప్రయోజనకరమని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ విద్యా విధానం-2020 ఉపాధ్యాయుడిని విద్యా వ్యవస్థకు కేంద్రబిందువుగా పేర్కొంది. ఉపాధ్యాయుడు జీవితాంతం నేర్చుకుంటూ ఉండాలని, సేవలో ఉన్న సమయంలోనూ నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించింది. అయితే ఆ విధానం కూడా పరీక్షలకే పరిమితం కాలేదు. శిక్షణ, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, తరగతి గది పరిశీలన, నూతన బోధనా విధానాల అవలంబన వంటి అంశాలకు ప్రాధాన్యంఇచ్చింది. అందువల్ల ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల విషయంలో కూడా అదే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో సేవలో ఉన్న ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వారి తరగతులను పరిశీలించి సూచనలుఇస్తారు. బోధనా పద్ధతులను నవీకరించే కార్యశాలలు నిర్వహిస్తారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, తల్లిదండ్రుల అభిప్రాయాలు, పాఠశాల పరిశీలన నివేదికలు వంటి అనేకఅంశాల ఆధారంగా వారి పనితీరును అంచనా వేస్తారు. ప్రతి కొన్నేళ్లకోసారి అర్హత పరీక్షలు నిర్వహించడం సాధారణ పద్ధతి కాదు. భారతదేశం కూడా పరీక్షా సంస్కృతికి బదులుగా నైపుణ్యాభివృద్ధి సంస్కృతిని పెంపొందించాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతింటే దాని ప్రభావం నేరుగా విద్యార్థులపై పడుతుంది. గురువును అనుమానంతో చూడడం కాదు, విశ్వాసంతో బలోపేతం చేయడం ప్రభుత్వాల బాధ్యత. విద్యా నాణ్యత పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని పెంచేదిగా ఉండాలి. దశాబ్దాల సేవ చేసిన గురువును మళ్లీ పరీక్షల ముందు నిలబెట్టడం కంటే, ఆధునిక బోధనా పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, డిజిటల్ విద్యలో ప్రావీణ్యం కల్పించడం, కృత్రిమ మేధస్సు ఆధారిత బోధనా సాధనాల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు విద్యార్థులకు కూడా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తాయి. విద్యా నాణ్యత అనేది కేవలం పరీక్షలతో పెరగదు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా సామగ్రి, నిరంతర శిక్షణ, సమర్థవంతమైన పర్యవేక్షణ, విద్యార్థి కేంద్రిత బోధన ఇవి అన్నీ కలిసివచ్చినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. టెట్ ఒక్కటే విద్యా ప్రమాణాలకు కొలమానం కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల విషయంలో అనుభవానికి తగిన గౌరవం ఇవ్వాలి. ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయులను పదేపదే పరీక్షల బాట పట్టించడం వల్ల వారి సమయం, శ్రమ, మానసిక ప్రశాంతత దెబ్బతింటాయి. అదే సమయాన్ని వారు విద్యార్థుల అభ్యాసాభివృద్ధికి వినియోగిస్తే సమాజానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఉపాధ్యాయుడు పరీక్ష రాసే అభ్యర్థి కాదు పరీక్షలకు తరాలను సిద్ధం చేసే మహోన్నత గురువు. ఆయన జ్ఞానాన్ని, అనుభవాన్ని, సేవాస్ఫూర్తిని గౌరవించడం నాగరిక సమాజ లక్షణం. విద్యా నాణ్యతను పెంపొందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఎవరూ వ్యతిరేకించరు. కానీ ఆ లక్ష్యం సాధించే మార్గం ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేదిగా, వారి అనుభవాన్ని సద్వినియోగం చేసేదిగా, విద్యార్థి ప్రయోజనాలను ముందుంచేదిగా ఉండాలి. టెట్ పరీక్షలు విద్యా వ్యవస్థను బలోపేతం చేసే సాధనంగా నిలవాలి గానీ, ఇన్‌సర్వీస్

# 'అసమానతల అత్యవసర పరిస్థితి'లో ప్రపంచ మానవాళి

బుర్ర మధుసూదన్ రెడ్డి

నేడు ప్రపంచం అనేక సంక్షోభాలతో అతలాకుతలం అవుతున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి సాధించడానికి అనేక నూతన ఆలోచనలకు పదును పెట్టాల్సి ఉన్నది. నేటిడిజిటల్ ప్రపంచం వాతావరణ ప్రతికూల మార్పులు, అభివృద్ధి కుంటుపడడం, అసమానతలు, పేదరికం, ఆకలి కేకలు, నిరుద్యోగం, సాంకేతిక తికమకలు, భౌగోళిక రాజకీయ అస్థిరతలు, సాయుధ సంక్షోభాలు, యుద్ధాల మోతలు లాంటి పలు సంక్లిష్ట సమస్యలతో సంసారం చేస్తున్నది. వీటిలో ప్రపంచ జనాభా నేడు అసమానతల విషవలయంలో చిక్కి విలవిలలాడుతున్నట్లుపలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఆర్థికశాస్త్ర నోబెల్ పురస్కార గ్రహీత 'జోసెఫ్ స్టిగ్లిట్జ్' అభిప్రాయం ప్రకారం నేటి డిజిటల్ ప్రపంచం 'అసమానతల అత్యవసర పరిస్థితి' లేదా ఇన్‌ఈక్వాలిటీ ఎమర్జన్సీలో ఉందని హెచ్చరికలు చేశారు. ఇటీవల సౌత్ ఆఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసా ఏర్పాటు చేసిన జీ20 ఎక్స్‌ట్రార్డినరీ కమిటీ తయారు చేసిన నివేదికను విడుదల చేశారు. ఈ కమిటీకి నోబెల్ పురస్కార గ్రహీత జోసెఫ్ స్టిగ్లిట్జ్ చైర్మన్‌గా సేవలు అందించారు. నేటి విపరీత పరిస్థితుల్లో వెంటనే ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆన్ ఇన్‌ఈక్వాలిటీని ఏర్పాటు చేసి అసమానతల విష వలయాలను తొలగించే ప్రయత్నాలను చేస్తూ, ప్రపంచ దేశాలకు మార్గ నిర్దేశనం చేయాలని సూచించడం కూడా జరిగింది. జీ20 ఎక్స్‌ట్రార్డినరీ కమిటీ అధ్యయనంలో పలు ఆసక్తికరమైన, ఆందోళనకరమైన అంశాలు బయట పడడం జరిగింది. 2000-04 మధ్య కాలంలో 1శాతం ప్రపంచ సంపన్నులు 41శాతం నూతన సంపదలను సొంతం చేసుకున్నారని, 50 శాతం ప్రపంచ పేద జనాభా




కేవలం 1శాతం సంపదను మాత్రమే పొందారని తెలుస్తున్నది. ఈఅసమానతలను తగ్గించడానికి ప్రభుత్వాలచొరవ, పాలసీల తయారీ, అంతర్జాతీయ సమాజ ఏకీకరణ జరగాలని కూడా సూచించారు. సంపన్నుల ఆదాయంతో పాటు సంపద కూడా అనేక రెట్లు పెరుగుతున్నట్లు, అట్టడుగు పేదలకు బతుకు వెతలు, జీవనోపాధ సంఘర్షణలు కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతున్నట్లు నివేదిక సూచిస్తున్నది. 83శాతం ప్రపంచ దేశాల్లో 90శాతం ప్రపంచ జనాభా ఉన్నదని, అసమానతలు పెరిగినపుడు ప్రజాస్వామ్యస్ఫూర్తి పూర్తిగా పలుచబడుతుందని, అశాంతి పురుడు పోసుకుంటుందని తెలిపారు. ఒక శాతం సంపన్నుల సగటుసంపద పెరుగుదల 1.3 మిలియన్ డాలర్లు ఉండగా, 50 శాతం పేద జనాభా సగటు ఆదాయం/సంపద కేవలం 585 డాలర్లు పెరిగిందనే సంచలన విషయాలను బహిర్గత పరిచింది. ప్రపంచ స్థాయిలో ఆదాయ మార్గాలు పెరగడంతో ప్రజల్లో అసమానతలు కొంత తగ్గుతున్నట్లు తెలియజేస్తున్నారు. ఎన్నిజరిగిన ఉత్తర దేశాలకు, దక్షిణదేశాలకుమధ్య ఆదాయ వ్యత్యాసాలు అధికంగా ఉన్నట్లు తేల్చారు. అధ్య యన సంస్థ సూచనల ప్రకారం సంపన్నులు, బహుళజాతి కంపెనీలపై తగు రీతిలో పన్నులను పెంచడం, దేశాలు స్థానిక ప్రజల కేంద్రంగా అభివృద్ధి పథంలో నడవడంతో పాటు ఆయా దేశాల్లోని సంపన్నులపై పన్నులను పెంచ డం జరగాలని సూచించింది. వివిధ దేశాల మధ్య సాను కూల సంబంధాలు బలపడడం, అంతర్జాతీయ వాణిజ్యం పెరగడం, పర్యావరణహిత అభివృద్ధికి బాటలు వేయడం నిరంతరం జరగాలని అభిప్రాయపడింది. నేను బాగుండాలంటే నా చుట్టు ఉన్న జనులు, పర్యావరణం కూడా బాగుండాల్సిందే' అనే సరికొత్త భావనలను చిగురింపజేయాలి. ప్రజల మధ్య సంఘీభావం, సమానత్వం, సుస్థి

# అవినీతి జాతరను కట్టడి చేయలేమా!



మేకిరి దామోదర్

మన దేశం, రాష్ట్రాలలో అవినీతికి పాల్పడుతున్న అధికారులకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిరోధక(ఏసీబీ)శాఖ దాడులు జరపడం అభినందనీయమే, కానీ శిక్షలు పడడంలో జాప్యం జరగడంతో అవినీతి బట్టబయలవుతోంది. కానీ ఆ అధికారులు భయపడటంలేదు. స్వతంత్ర తక్షణ విచారణ, కఠిన శిక్షలు అమలుచేసే వ్యవస్థ కా(రా)వాలి? అప్పుడే పాలన వ్యవస్థలో వేళ్లూనుకపోయినా అవినీతి కూకటివేళ్లతో పెకిలించవచ్చు. ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఉందనే ఆరోపణలు వినిపించేవి. ఇప్పుడు మన రాష్ట్రంలో ఇటీవల వరుసగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహిస్తున్న దాడులు ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నాయి. ఒక్కోఅధికారి ఇంటిపై దాడి చేస్తే గుట్టల కొద్దీ నగదు, కిలోల కొద్దీ బంగారం, వెండి, ఖరీదైన విల్లాలు, లగ్జరీ కార్లు, విలువైన ప్లాట్లు, ఎకరాల కొద్దీ భూములు, బినామీ పెట్టుబడులు, భారీ బ్యాంకు డిపాజిట్లు వెలుగులోకి వస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, రోడ్లుభవనాలు, హెచ్ఎండీఏ, మెట్రోవాటర్ వర్క్స్, రవాణా వంటి కీలక శాఖల్లో బయటపడుతున్న ఈ అక్రమ ఆస్తులు ప్రభుత్వ వ్యవస్థల్లో అవినీతి ఎంతలోతుగా వేళ్లూనుకుపోయిందో తెలియజేస్తున్నాయి. అయితే ప్రజలను వేధిస్తున్న అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే. దాడులు, అరెస్టులు జరుగుతున్నాయి. కానీ ఆ తర్వాత ఏమవుతోంది? కేసులు ఏళ్ల తరబడి కోర్టుల్లో నత్తనడకన సాగుతుండగా, అక్రమంగా కూడబెట్టిన ఆస్తులు ప్రభుత్వ ఖజానాకు ఎందుకు చేరడం లేదు? ఈ ప్రశ్నకు సమాజం సమాధానం కోరుతోంది. అంతర్జాతీయ పారదర్శకత సంస్థ అవినీతి అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా పేర్కొంటోంది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం ట్రిలియన్ల డాలర్ల మేర అవినీతి, లంచాల రూపంలో నష్టం జరుగుతోంది. భారతదేశంలో కూడా కేంద్ర విజిలెన్స్ కమిషన్, సీబీఐ, రాష్ట్ర ఏసీబీలు ప్రతి సంవత్సరం వందలాది కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, శిక్షలశాతం ఆశించిన స్థాయిలో ఉండడం లేదు. రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అధికారులు పట్టుబడుతున్నా, విచారణలు పూర్తవ్వడానికి ఐదునుంచి పది సంవత్సరాలు పట్టే సందర్భాలు ఉన్నాయి. కొందరు పదవీ విరమణ పొందేవరకు కూడా కేసులు తేలడం లేదు. ఈజాప్యమే అవినీతి అధికారుల్లో భయాన్ని తగ్గిస్తోంది. మరోవైపు అవినీతికి, రాజకీయ అవినీతి తోడవడం



ఒక కారణమే!. ప్రభుత్వ ఉద్యోగి సంపాదించే ప్రతిరూపాయి ప్రజల పన్నుల ద్వారానే వస్తుంది. అలాంటి వ్యక్తి చట్టవిరుద్ధంగా వేల కోట్ల విలువైన ఆస్తులు కూడబెడితే, ఆ సంపద అసలు యజమానులు ప్రజలే. అయినప్పటికీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో ఆస్తులు సంవత్సరాల తరబడి అలాగే ఉండిపోతున్నాయి. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే శాశ్వత స్వాధీనం సాధ్యమైనా, విచారణలను వేగవంతం చేసి అక్రమ ఆస్తులను ప్రభుత్వానికి జమ చేసే వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. స్వాధీనం చేసుకున్న నిధులను విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు వంటి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తే సమాజానికిప్రత్యక్ష లాభం చేకూరుతుంది. అవినీతిని అరికట్టేందుకు కేవలం దాడులుసరిపోవు. అవినీతి చేయాలనే ఆలోచన వచ్చినప్పుడే భయం కలిగించే పాలనా వ్యవస్థ అవసరం. అందుకోసం కొన్ని కీలక సంస్కరణలు అత్యవసరం. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల కోసం ప్రత్యేక వేగవంతమైన కోర్టులు ఏర్పాటు చేయాలి. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆస్తుల వివరాలను డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులోఉంచాలి. బినామీ ఆస్తుల గుర్తింపుకు కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్, డిజిటల్ లావాదేవీల సమగ్ర విశ్లేషణను వినియోగించాలి. ప్రభుత్వ కొనుగోళ్లు, టెండర్లు పూర్తిగా పారదర్శక ఈ గవర్నెన్స్ విధానంలో నిర్వహించాలి. అవినీతిని బయటపెట్టే విజిల్‌బ్లోయర్లకు సమగ్ర రక్షణ కల్పించాలి. శిక్షలు ఖరారైన అధికారులకు జీవితకాలం ప్రభుత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టులు, ప్రజాప్రతినిధి పదవులకు అనర్హత వంటి కఠిన నిబంధనలు అమలు చేయాలి. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాలు స్వతంత్ర అవినీతి నిరోధక సంస్థలు, వేగవంతమైన విచారణలు, కఠిన శిక్షల ద్వారా ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచిన వాస్తవం గ్రహించి మన దగ్గర అమలు చేయాలి. భారతదేశం కూడా అదే దిశగా మరింత దృఢమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. నిజాయితీకి గౌరవం పెరిగితేనే ప్రజాస్వామ్యానికి బలం. 'అవినీతి వటవృక్షానికి తల్లి వేరు రాజకీయ అవినీతే' దాన్ని సమూలంగా నిర్మూలించినప్పుడే అభివృద్ధి సుసాధ్యం. అవినీతి అధికారి ఇంటి నుంచి కోట్ల రూపాయలు బయట పడటం వార్త మాత్రమే. కానీ ఆ కేసులో త్వరగా తీర్పు రావడం, అక్రమ ఆస్తులు ప్రభుత్వ ఖజానాకు చేరడం, నేరస్థుడికి కఠిన శిక్ష పడటం అదే నిజమైన ప్రజా న్యాయం. అరెస్టులు సంచలనం సృష్టిస్తాయి. శిక్షలే మార్పు తీసుకొస్తాయి. దాడులు అవినీతిపై తొలి అడుగు మాత్రమే. చివరి అడుగు మాత్రం వేగవంతమైన విచారణ, నిష్పాక్షిక న్యాయం, అక్రమ ఆస్తుల స్వాధీనం, నిజాయితీకి గౌరవం కల్పించే పాలనా వ్యవస్థ. ప్రజల కష్టార్జిత పన్నులతోనడిచే ప్రభుత్వ వ్యవస్థలో రాజకీయ నాయకుల కుంభకోణాలైనా, అధికారు ల అవినీతి అయినా జాతర కారాదు? నిజాయితీకి పరీక్ష అనే పరిస్థితి కొనసాగ కూడదు. చట్టం, న్యాయం ముందు ప్రతి ఒక్కరూ సమానమే అనే నమ్మకం ప్రజల్లో బలపడా లంటే అవినీతికి తావులేని పాలన, ఆలస్యం లేని న్యాయం, రాజీ లేని శిక్షలు తప్పనిసరి. అదే నిజమైన సుపరిపాలనకు పునాది. అదే ప్రజాస్వామ్యానికి అసలైన

## ప్రజావాక్కు



### విరాళాల చోరీ చిన్న విషయం కాదు

**అయోధ్య** రామాలయంలో భక్తుల విరాళాలు చోరీ సంఘటన చిన్న విషయం ఏం కాదు! పటిష్ట నిఘా వ్యవస్థ ఉన్నా దేవుని సొమ్ము దొంగిలించటానికి ఒడిగట్టారంటే వారికి కించిత్తు కూడా దైవచింతన, పాపభీతి లేదని అర్థమవుతోంది. శతాబ్దాలుగా పోరాడి నిర్మించుకున్న ఈ భవ్య శ్రీరామ ఆలయంలో ఇలాంటి తుచ్ఛ సభ్యులు, ఉద్యోగులు ఉండటానికి వీలులేదు. ఒకప్రక్క హిందువులందరూ దేవాలయాలను ప్రభుత్వ అజమాయిషీ నుంచి విముక్తం చేయాలని కోరుకుంటుంటే, ప్రైవేట్ ట్రస్టులు ఈ విధంగా వ్యవహరిస్తే ఇక దిక్కేది. దేవుడి సొమ్ము మీద చెయ్యేసిన వాడికి మన పూర్వపు రాజులు విధించిన శిరచ్ఛేదన వంటి శిక్షలు అమలు చేయాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### పెరుగుతున్న మూఢనమ్మకాలు

**టీవీలు** ప్రజలకు చైతన్యంచెయ్యవలసిన బాధ్యత ఉంది. అసలు టీవీలు పత్రికలు, రేడియోలు అన్ని కూడా ప్రజలను జ్ఞానవంతులుగా చెయ్యటానికి, ప్రపంచంలో జరిగే రకరకాల సంఘటనలు తెలియచేయటానికి ఏర్పడ్డాయి. మరి అలా చెయ్యకుండా ప్రజలను మూఢులుగా చేసే కార్యక్రమాలు చూపిస్తున్నాయి. అందువలన అవి అన్నీ నిజమేననుకొని ప్రజలు మూఢనమ్మకాలవైపు పరుగెడుతున్నారు. ఈమధ్య వశీకరణం అంటూ కొంతమంది ప్రజలను దోచుకుంటున్నారు. మేము కొండజాతివారం, ఈ మంత్రం మావంశ పారంపర్యంగా నేర్చుకున్నాను, అన్నీ రకాల సమస్యలు తీరుస్తాను, ఉద్యోగం ,ఆరోగ్యం కోర్టు సమస్యలు ఇట్టేతీరుస్తాము. ఈకనపడే నంబర్లకు ముందుగా డబ్బు పంపండి, సమస్య తీరకపోతే డబ్బు వాపసు అంటూ మోసం చేస్తున్నారు. ఇలా ఎంతకాలం మోసపోవాలి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### అంతా రాజకీయమే

**ఆప్తులు** అర్థాంతరంగా మరణిస్తే రాజకీయాలకు స్వస్తి పలికినవారు పదవులను తృణప్రాయంగా భావించి వాటిని వదులుకున్నవారు చాలా తక్కువగా ఉంటారు. కానీ వారి వారసులమంటూ రాజకీయాల్లోకి వస్తున్న వారు ఎన్నికల్లో పోటీచేస్తున్నవారు గెలిచినమూడోరోజు మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నవారు, పదవుల కోసం ఆప్తులైన వారికివెన్నుపోటు పొడుస్తున్న వారు కోకొల్లలు.

- కె.రామారావు, హైదరాబాద్

### పీ.ఎఫ్ నిబంధనలు సక్రమంగా అమలవుతాయా?

గతంలో ప్రావిడెంట్ ఫండ్ (పీ.ఎఫ్) డబ్బు తీసుకోవడం చాలా శ్రమతో కూడుకున్న పని. 'చెప్పులు అరిగినా పీఎఫ్ డబ్బులు దొరకడం కష్టం' అనే నానుడి అప్పట్లో ప్రచారం ఉద్యోగుల్లో ప్రబలంగా ఉండేది. సాంకేతిక యుగంలో, పీఎఫ్ డబ్బులు తీసుకునే ప్రక్రియ మెరుగుపడింది. పీ.ఎఫ్ క్లెయిమ్ దరఖాస్తులు, పెన్షన్, బీమా ప్రయోజనాలను ఇరవై రోజుల్లోగా పరిష్కరించేందుకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కొన్ని నిబంధనలను అమలులోకి తీసుకుని రావడం మంచి పరిణామం. ఈవ్యవధిలో క్లెయిమ్ ఆలస్యమైతే, దానికి 'ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్' కార్యాలయ మే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ డబ్బుపై 12 శాతం వడ్డీ చెల్లించాలని ఆదేశించడం జరిగింది. ఈ కొత్త నిబంధనలను ప్రకటనల వరకే పరిమితం కాకుండా సరిగ్గా అమలు చేస్తే, అది దేశవ్యాప్తంగా ఉన్న ఈ.పీ.ఎఫ్ ఓ చందాదారులకు ఇదో ప్రయోజనం.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గొప్పలు చెప్పకుంటున్న ఎమ్మెల్సీలు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమిగా ఏర్పడిన ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్ణయాలకు లోబడి పని చేస్తూ ఉన్నది అన్నది చర్విత చరణం. ఇలాంటి ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయాలను మాసిఫార్సులతోనే, విజ్ఞప్తితోనే చేస్తున్నారని ప్రచారం చేసుకునే అత్యంత అదృష్టవంతులైన ఎమ్మెల్సీలు, కొన్ని ఉపాధ్యాయసంఘాల నేతలునిస్సిగ్గుగా ప్రకటించుకోవడం విచారించదగ్గ విషయం. నిజంగా ఉపాధ్యాయుల సాధకబధకాలను, సమస్యలను ఒక వాణిగా చేసి వినిపించాల్సినబాధ్యత ఉపాధ్యాయులు ఎన్నుకున్నఎమ్మెల్సీలపై ఉన్నది. ఉపాధ్యాయులు తెలియజేసిన సమస్యలను ఏవైతే ప్రభుత్వం పరిష్కరిస్తుందో వాటిని మేము చెప్పడంవల్ల పరిష్కరించారని గొప్పలు చెప్పుకుంటున్నారు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### దివ్యాంగులైన టీచర్ల ఇబ్బందులు

రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో విద్యాబోధన చేస్తున్న వైకల్యం కలిగిన వికలాంగుల లెక్చరర్స్, టీచర్స్, సమస్యలు పరిష్కారంచేయాలి. వైకల్యం గురువులను విద్యార్థులు హేళన చేస్తున్నారు. లెసన్స్ వినడంలేదు. దృష్టిలోపం కలిగిన అంధులు రాత్రిపూట నైట్ స్టడీ డ్యూటీలో ఇబ్బంది పెడుతున్నారు. వివిధ రాకలైన వైకల్యం కలిగిన వికలాంగుల గురువులను నైట్ స్టడీ డ్యూటీ నుండి మినహాయించాలి.

-కదురు శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

27-7Pg5:27-7Pg5.qxd 7/26/2026 10:49 PM Page 1





# సరికొత్త శిఖరాలకు భారత్

## విశ్వసనీయ ప్రపంచ రక్షణ భాగస్వామిగా గుర్తింపు
## స్థానిక ఉత్పత్తులు, చేనేత, ఖాదీని ప్రోత్సహించాలి
## మట్టి విగ్రహాలను పూజించి గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలి
## 'నారీ శక్తి' దేశానికి కీర్తిని తెచ్చింది
## మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
### కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బృందం విజయం సాధించాలని ఆకాంక్ష

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ ఒక విశ్వసనీయ ప్రపంచ రక్షణ భాగస్వామిగా ఎదుగుతోందని, తన రక్షణ సామర్థ్యాలను నిరంతరం బలోపేతం చేసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. ఆదివారం నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, కార్గిల్ యుద్ధంలో పోరాడిన భారతీయ సైనికులకు ఆయన నివాళి అర్పించారు. 1999లో పాకిస్థాన్‌తో జరిగిన సంఘర్షణ సమయంలో, కఠినమైన వాతావరణ పరిస్థితులు, శత్రువుల సవాళ్లను ఎదుర్కొని వారు అసాధారణ ధైర్యసాహసాలను ప్రదర్శించారని ఆయన గుర్తుచేశారు. "కార్గిల్ విజయ్ దివస్ మనలో గర్వభావాన్ని నింపుతుంది. మన వీర సైనికుల అసాధారణ ధైర్యసాహసాలను ఈ రోజు మనకు గురుచేస్తుంద్ని అని ఆయన అన్నారు. రక్షణ రంగ ఉత్పత్తి లేదా ఎగుమతులు ఏ విషయంలోనైనా భారత్ నిరంతరం కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. జులై ప్రారంభంలో తాను ఇండోనేషియాలో ఉన్నానని, అక్కడ బ్రహ్మోస్, అస్త్ర క్షి పణుల కోసం ఒక కీలక ఒప్పందం కుదిరిందని మోడీ తెలిపారు. 'పినాక్లా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్, 'కుష్ క్షి పణిని విజయ వంతంగా పరీక్షి ంచినందుకు డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను ప్రధాని మోడీ అభినందించారు. ఈ విజయాలు భారతదేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ముఖ్యమైన మైలురాళ్ళుగా ఆయన అభివర్ణించారు.

జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం, గ్రామీణ, పట్టణ భారతదేశం అంతటా ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సాంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బృందం విజయం సాధించాలని ఆకాంక్షి స్తూ, భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ప్రధాని మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పివి సింధును ప్రధానమంత్రి అభినందించారు. లండన్‌లోని లార్డ్స్‌లో చారిత్రాత్మక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన భారత మహిళల క్రికెట్ జట్టును ప్రశంసించారు.

ఎర్నాకుళం జిల్లా, దక్షి ణ చిత్తూరులోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు అభిలాష్ ఫుట్‌బాల్ సంబంధిత పదాల ద్వారా సంస్కృతాన్ని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు భాషా అభ్యసనాన్ని ఆసక్తికరంగా మారుస్తున్న 'అక్షరకందుక్ష కార్యక్ర మాన్ని ప్రధాని అభినందించారు. భారత దేశపు మొట్టమొదటి ప్రైవేటుసంస్థ అభివృద్ధి చేసిన రాకెట్ అయిన విక్రమ్1 విజయవంతమైన ప్రయోగాన్ని, భారతదేశ అంతరిక్షరంగానికి ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ప్రధాని ప్రశంసించారు. అలాగే దేశంలోని యువ ఆవిష్కర్తల అంకితభావాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని కొనియాడారు.

తాను గతంలో చేసిన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ, స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేష్ ఉత్సవాన్ని జరుపుకోవాలని, తద్వారా పర్యావరణ అనుకూల పండుగను ప్రోత్సహించాలని ప్రధాని పౌరులను కోరారు. ఆగస్టు 7న దేశం జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఖాదీకి దేశవ్యాప్తంగా ఆదరణ పెరుగుతూనే ఉందని, భారతదేశ నేత కార్మిక వర్గానికి మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి పౌరులను కోరారు. భారతదేశపు గొప్ప గిరిజన సాంస్కృతిక వార సత్వాన్ని ప్రదర్శించే త్రిపురకు చెందిన సాంప్ర దాయ మూడు తీగల వెదురు వాద్యమైన 'చోంగ్‌ప్రెంగ్'ను ప్రధాని మోడీ ప్రముఖంగా ప్రస్తా వించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు, 2026 ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగుర



# అమెరికా క్షిపణుల నిల్వలు కరిగిపోతున్నాయి
## ఆందోళనలో అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జులై 26 :** ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా కొంచెం వెనక్కి తగ్గింది. తమ వద్దనున్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో క్షిపణుల నిల్వలు తగ్గిపోతున్నాయనే ఆందోళనల నేపథ్యంలోనే ఇరాన్‌పై సైనిక చర్యలు తీవ్రం చేసే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. సీనియర్ సలహాదారులతో సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికా దళాలు, స్థావరాల రక్షణ కోసం పోరాడితే నిల్వలలు వేగంగా కరిగిపోచ్చని సైనికాధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.

ప్రస్తుత యుద్ధంలో ఇరాన్ చౌకగా తయారుచేసిన డ్రోన్లను భారీ సంఖ్యలో వినియోగిస్తోంది. ఒక్కో డ్రోన్ ధర కేవలం 20వేల నుంచి 50 వేల డాలర్లలోపే. అయితే వీటిని ఎదుర్కోవడానికి అమెరికా వినియోగిస్తున్న ఒక్కో ఇంటర్‌సెప్టర్ క్షిపణి ధర మాత్రం 1.5మిలియన్ డాలర్ల పైమాటే. ఆర్థిక పరమైన ఈ అంతరం యుద్ధంలో అమెరికాపై ప్రభావం చూపనుందని నిపుణులు అంటున్నారు. అంతే కాకుండా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు తీవ్రం చేయడంతో అమెరికాకు చెందన అనేక స్థావరాలు దెబ్బతిన్నాయి. వాటిని రక్షించడానికి పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ ఇంటర్‌సెప్టర్‌లు ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో ఉపయోగించింది. ఫలితంగా ప్రస్తుతం ఆయా ఆయుధాల కొరత ఏర్పడింది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే పశ్చిమాసియా దేశాల్లో సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించే యుఎస్ సెంట్రల్ కమాండ్‌కు అందుబాటులో ఉన్న ఇంటర్‌సెప్టర్ నిల్వలు గణనీయంగా తగ్గిపోతాయని జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కెయిన్ హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ మాట్లాడుతూ యుద్ధాన్ని కొనసాగించడం కంటే ట్రంప్ దౌత్యపరమైన పరిష్కారాన్నే ఇష్టపడతారని పేర్కొన్నారు. కానీ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తే మాత్రం అమెరికా తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మరోవైపు యుద్ధం విషయంలో మధ్యవర్తిత్వం వహించమని శనివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖతార్, పాకిస్థాన్‌లను కోరినట్లు తెలుస్తోంది.



# పిఒకె మినహా పాక్‌తో మరే ఇతర చర్చలు ఉండవు
## కార్గిల్ దివస్ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**శ్రీనగర్,జులై 26:** పాక్ ఆక్రమిత్ కాశ్మీర్ మినహా పాకిస్థాన్‌తో భవిష్యత్తులో మరే అంశంపైన చర్చలు ఉండవని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టంచేసారు. భారత్ ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, స్పేస్ మిషన్ల వైపు అడుగులు వేస్తుంటే పాకిస్థాన్ మాత్రం చౌరబాటు మార్గాలను వెతుక్కుంటోందని ఎద్దేవా చేశారు. మనం డేటా సెంటర్లను నిర్మిస్తుంటే వాళ్లు ఉగ్రవాద కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. పాకిస్థాన్‌తో చర్చలంటూ జరిగితే అది పీవోకే కోసమే తప్ప మరే విషయంలోనూ జరగబోవని పేర్కొన్నారు. పీవోకేను పాక్ అక్రమంగా ఆక్రమించుకుందని మండిపడ్డారు. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని యుద్ధ స్మారక చిహ్నం వద్ద మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధంలో దేశం సాధించిన విజయాన్ని భారతమాత కిరీటంలో పొదిగిన వజ్రంగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ దేశ విధానంలో ఒక భాగంగా మార్చుకుందని రాజ్‌నాథ్ సింగ్ దుయ్యబట్టారు. ఉగ్రవాదులను అడ్డు పెట్టుకొని భారత్‌ను బెదిరించడానికి ప్రయత్నిస్తే ఏమవుతుందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచమంతా చూసిందన్నారు. 27వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇతర ఆర్మీ అధికారులు అమరవీరులకు నివాళులర్పించారు.

# ఇక ఏ ఎన్నికల్లోను పోటీ చేయను: సిద్దరామయ్య



**బెంగళూరు,జులై 26:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని ప్రకటించారు. ప్రస్తుత రాజకీయాల్లో నైతిక విలువలు క్షీణించాయని, అవినీతి పెరిగిపోయిందని వ్యాఖ్యానించారు. వయసు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మండ్య జిల్లా కేఆర్ పేటలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఎక్స్ లో ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత రాజకీయాలపై సిద్ధరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు వరుణ నియోజకవర్గం ఓటర్లు డబ్బులు విరాళంగా ఇచ్చి తనను గెలిపించారని గుర్తు చేసుకున్నారు. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, నేటి తరం రాజకీయాల్లో ఓట్లు పొందడానికి అభ్యర్థులే ప్రజలకు డబ్బులు పంచాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. విలువలు లేని కలుషిత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేసే వారికి గుర్తింపు దక్కట్లేదని సిద్ధరామయ్య చెప్పారు. ప్రస్తుతం సిద్ధరామయ్య వయసు ప్రస్తుతం 79 ఏళ్లు. 2028 ఎన్నికల నాటికి 82 సంవత్సరాలకు చేరుకుంటుంది. వయసు పైబడటంతో పాటు శారీరక దృఢత్వం తగ్గడం వల్ల ఒకప్పటిలా ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లడం సాధ్యం కాదని ఆయన అభిప్రాయ పడ్డారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ చురుగ్గా సేవ చేయాలంటే శారీరక శక్తి ఎంతో అవసరమని, అందుకే ఎన్నికల బరి నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయంగా తాము భావించినట్లు స్పష్టం చేశారు. ఇటీవల కర్ణాటక రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాలు ఈ నిర్ణయానికి కారణమంటూ వస్తున్న ఊహాగా నాలకు సిద్ధరామయ్య పరోక్షంగా తెరదించారు. ఈ నిర్ణయం వ్యక్తిగత కారణాల వల్లేనని తాజాగా తేల్చి చెప్పారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ కూడా సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశానని, మనస్సాక్షికి విరుద్ధంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు.

# బిజెపిని కట్టడి చేసేందుకు పొత్తులకు సిద్ధమే..
## అఖిలేష్‌కు ఒవైసీ ఓపెన్ ఆఫర్



**మొరాదాబాద్,జులై 26:** దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో మరోసారి రాజకీయ సమీకరణాలు వేడెక్కుతున్నాయి. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు పొత్తు కోసం బహిరంగ ఆహ్వానం పంపారు. బీజేపీని మరోసారి అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు కలిసి పనిచేయడానికి ఇదే సరైన సమయమని ఆయన స్పష్టం చేశారు. మొరాదాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఓవైసీ మాట్లాడుతూ "ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని మజ్లిస్ కోరుకోవడం లేదు. అందుకే నేను చేతులు కలంపడానికి, పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. మాట్లాడటానికి ఇదే సరైన సమయం. ఎన్నికలు ముగిశాక తర్వాత ఏడవద్దు అంటూ అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తమ పార్టీ పోటీ చేయడం వల్ల ఎస్పీకి నష్టం జరుగుతుందనే వాదనను ప్రస్తావిస్తూ, ఆ నష్టం జరగకుండా ఉండేందుకే తాను పొత్తుకు సిద్ధంగా ఉన్నానని వివరించారు. ఈ పొత్తులో తమకు సమాన గౌరవం, హక్కులు కావాలని ఓవైసీ స్పష్టమైన సంకేతాలిచ్చారు. మా పోరాటం ఏ మతానికి వ్యతిరేకం కాదు. మా గౌరవం, న్యాయం కోసమే ఈ పోరాటం. అఖిలేశ్ యాదవ్ కుర్చీలో కూర్చుంటే, నేను కూడా ఆయన ముందు సమానంగా కూర్చుని హక్కులు, న్యాయం గురించి చర్చిస్తానని ఆయన పేర్కొన్నారు. ఓవైసీ పొత్తు ప్రతిపాదనపై బీజేపీ వెంటనే స్పందించింది. ఇది బుజ్జగింపు రాజకీయాల కలయిక అని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు. అఖిలేశ్, ఓవైసీ ఇద్దరూ బుజ్జగింపు రాజకీయాల్లో ఒకరితో ఒకరు పోటీ పడతారు. ఇప్పుడు పెద్ద భాయిజాన్ ఎవరు అనే పోటీని పక్కనపెట్టి భాయిజాన్ కలయిక కోసం చూస్తున్నారు. అందుకే ఓవైసీ, అఖిలేశ్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. యూపీలో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా సమాజ్‌వాదీ పార్టీ ఉంది. 2027 ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్న తరుణంలో ఓవైసీ ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ ఆఫర్‌పై అఖిలేశ్ యాదవ్ నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

# కొత్త విద్యామంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం
## తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్న మంత్రి



**న్యూఢిల్లీ,జులై 26:** తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమితులైన ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంతో వినయంతో ఈ బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించిన ఆందోళనలు తీవ్రమైన నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీసలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రిగా ఉన్న ఆయన ఇకపై విద్యాశాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు. నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా తాను ప్రధాని నరేంద్రమోడీకి రాజీనామా సమర్పించినట్లు ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ కీలకశాఖను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్ఠతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. 2024 ఎన్నికల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను నిర్వహించారు.

# విద్యార్థులపై ప్రాణాంతక పెల్లెట్‌గన్‌లు అనుమతించింది మీరేనా?
## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు రాహుల్ గాంధీ లేఖ



**న్యూఢిల్లీ,జులై 26:** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనెల 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు, సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు వారిని రంగంలోకి దించింది ఎవరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.



# ప్రపంచ వారసత్వ ప్రాంతాల జాబితాలోకి సారనాథ్

**లక్నో,జులై 26:** బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన తర్వాత తన తొలి ఉపన్యాసం ఇచ్చిన పురాతన ప్రదేశమైన ఉత్తరప్రదేశ్‌లోని ప్రాచీన బౌద్ధ క్షేత్రమైన సారనాథ్‌కు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో అధికారికంగా స్థానం లభించింది. సారనాథ్ ఒక పవిత్ర భూమి. ఇక్కడే బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన తర్వాత మానవాళికి తన మొదటి ప్రబోధాన్ని ఇచ్చి ధర్మచక్రప్రవర్తనకు నాంది పలికారు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 48వ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# గిన్నిస్ రికార్డుల్లోకి హుబ్బలి రైల్వే ప్లాట్‌ఫామ్

**హుబ్లి,జులై 26:** భారతీయ రైల్వేల అద్భుతమైన ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచిన హుబ్బలి(హుబ్లీ) రైల్వే ప్లాట్‌ఫామ్, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. కర్ణాటకలోని హుబ్బళ్లి జంక్షన్ రైల్వే స్టేషన్, ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైల్వే ప్లాట్‌ఫామ్‌కు నిలయంగా మారింది. దీని పొడవు ఏకంగా 1507 మీటర్లు. 2023లో ఈ ప్లాట్‌ఫామ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో అధికారికంగా స్థానం సంపాదించింది. అంతకుముందు ఈ రికార్డు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జంక్షన్ (1,366 మీటర్లు) పేరిట ఉండేది. దానిని హుబ్బళ్లి అధిగమించింది. రైల్వే యార్డ్ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ ప్లాట్‌ఫామ్‌ను నిర్మించారు. రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని పెంచడం, భద్రత, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలు. కర్ణాటకలోని అత్యంత రద్దీగా ఉండే రైల్వే హబ్‌లలో ఒకటైన హుబ్బళ్లిలో కార్యాచరణ అవసరాల దృష్ట్యా ఇది ఎంతో కీలకం.

# పంజాబ్‌లో ఏ పేపరూ లీక్ కాలేదు: సిఎం భగవంత్‌మాన్



**అమృత్‌సర్,జులై 26:** నీట్ పేపర్ లీక్ అంశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన రాజీనామాకు కీలక పాత్ర పోషించిన సీజేపీ పార్టీ పంజాబ్ రాష్ట్రంలో జరిగిన పేపర్ లీక్ అంశంపై కూడా నిరసనలు తెలపాలని దేశవ్యాప్తంగా డిమాండ్ మొదలైంది. దీంతో అప్రమత్తం అయిన పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ ఆదివారం మీడియా ముందు వచ్చి రాష్ట్రంలోని పేపర్ లీక్‌పై కీలక ప్రకటన చేశారు. పంజాబ్‌లో తమ ఆప్ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు పూర్తవుతోందని, ఈ కాలంలో ఒక్కటి కూడా క్వశ్చన్ పేపర్ లీక్ కాలేదని ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు తాము ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల రెండు ప్రాంతాల నుంచి కాపీయింగ్ (మాస్ కాపీయింగ్) రాయడానికి ప్రయత్నించినట్లు సమాచారం అందిందని, వెంటనే అధికారులు రంగంలోకి దిగి ఆ కుట్రను ఛేదించారని సీఎం వెల్లడించారు. బ్లూటూత్ పెన్నుల ద్వారా ప్రశ్నాపత్రాలను డిజిటల్‌గా స్కాన్ చేసి బయటకు పంపి, ఆపై బయటి నుంచి సమాధానాలు పొందేందుకు ప్రయత్నించిన ముఠాను పోలీసులు పట్టుకున్నారని భగవంత్ మాన్ వివరించారు. పరీక్ష ప్రారంభమైన కేవలం 10 నిమిషాల్లోనే లోపల కాపీయింగ్ చేస్తున్న విద్యార్థులతో పాటు, ఒక్కో పేపర్‌కు రూ.3 నుంచి 5 లక్షలు వసూలు చేస్తూ బయట నుంచి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న సూత్రధారులను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మొత్తం 21 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు సీఎం వెల్లడించారు.



# నల్లసముద్రంలో నౌకల రవాణాపై విదేశాంగశాఖ అలర్ట్

**న్యూఢిల్లీ,జులై 26:** భారత పౌరులకు తాజాగా విదేశాంగశాఖ కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. నల్లసముద్రంతో పాటు దాని పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధం, ఘర్షణల నేపథ్యంలో అక్కడ ప్రయాణించే పౌరులు, పని చేసే వ్యాపార నౌకలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టంచేసింది. తాజాగా నల్లసముద్రంలో ప్రయాణించే సరుకు రవాణా నౌకలపై క్షిపణులు, డ్రోన్ల దాడులు పెరిగాయి. ముఖ్యంగా ఏప్రిల్ నెల నుంచి ఈ తరహా దాడుల తీవ్రత మరింత ఎక్కువైంది. ఇప్పటి వరకు ఐదుగురు భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలిపింది.

# సంక్షిప్త వార్తలు

## అమెరికాను భయపెడుతున్న ఖైబర్ షెకాన్!



**వాషింగ్టన్, జులై 26:** అమెరికాను ఇన్నాళ్లు షాహెద్ డ్రోన్లు గుక్క తిప్పుకోనీయకుండా చేస్తే ఇప్పుడు దానికి తోడుగా ఓ చౌకబారు క్షిపణి వచ్చి చేరింది. దాని ఖైబర్ షెకాన్. దీని రేంజి 1,400కిలోమీటర్లు. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై జరిగిన భీకర దాడుల్లో ఈ క్షిపణిదే కీలక పాత్ర. పాత ఇరాన్ క్షిపణులతో పోలిస్తే ఇది విభిన్నమైనది. ఘన ఇంధనంతో పనిచేస్తుంది. శత్రువుపై వినియోగించే ముందు దీనిలో ఇంధనం నింపాల్సిన అవసరంలేదు. ఫలితంగా వీటిని ట్రక్కులపై లోడ్‌చేసి వేగంగా తరలించి శత్రువుపై దాడిచేయవచ్చు. దీంతో ఇరాన్‌క్షిపణి లాంచర్లకోసం యుద్ధ విమానాలు వెతికే వేళ త్వరగా తప్పించుకొనే అవకాశం ఉంది.

## వచ్చేవారమే కర్ణాటక కేబినెట్ విస్తరణ



**బెంగళూరు,జులై 26:** కర్ణాటక మంత్రివర్గాన్ని వచ్చే వారం విస్తరించే అవకాశం ఉందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. మంత్రులంతా ఐక్యంగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. శనివారం చిత్రదుర్గలో జరిగిన బెంగళూరు రీజనల్ డివిజన్ అభివృద్ధి ప్రగతి సమీక్ష సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్‌ను వచ్చే వారం విస్తరించవచ్చు. అది జరిగిన వెంటనే మంత్రులంతా చేతులు కలిపి పనిచేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కరువు పరిస్థితిని సమష్టిగా అంచనా వేసి, గ్రామాల్లో రైతులు ఇబ్బంది పడకుండా చూడటం మనందరి బాధ్యతని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఇమ్రాన్ సోదరి వ్యాఖ్యలపై షరీఫ్ సర్కార్‌లో కలకలం



**కరాచి,జులై 26:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి నోరీన్ నియాజీ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఆ దేశంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు దేశ ప్రయోజనాలకు, అంతర్జాతీయ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని పాకిస్థాన్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమెకు నేషనల్ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జులై 18న విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన తన ఇంటర్వ్యూలో నోరీన్ నియాజీ అమెరికా, భారత్, ఇరాన్‌తో పాకిస్థాన్ సంబంధాలు, అబ్రహం ఒప్పందాల విస్తరణ వంటి అంశాలపై మాట్లాడారు. అయితే ఆమె వ్యాఖ్యలు తప్పుడు, రెచ్చగొట్టే సమాచారాన్ని వ్యాప్తి చేసేలా ఉన్నాయని ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## హైడ్రోజెన్ రైల్ ట్రయల్ రన్ విజయవంతం



**చండీగఢ్,జులై 26:** భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది.

## ఐదుగురు పోలీస్ అధికారులపై సువేందు సర్కార్ వేటు



**కోల్‌కతా,జులై 26:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వం లోని ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పాలనలో వివాదాస్పదంగా, పక్షపాత వైఖరితో వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ముగింపు రోజున ముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

27-7Pg6exHMNWJQE:27-7Pg6exHMNWJQE.qxd 7/26/2026 10:50 PM Page 1



# బాలకృష్ణను పరామర్శించిన సిఎం చంద్రబాబు



**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 26, ప్రభాతవార్త:** సినిమా షూటింగ్‌లో గాయపడి, మోకాలి శస్త్రచికిత్స చేయించుకొని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టాలీవుడ్ అగ్రనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. తన బావమరిది బాలకృష్ణకు శ స్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న చంద్రబాబునాయుడు ఆది వారం గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతోపాటు బాలకృష్ణకు నిర్వహించిన శస్త్రచికిత్స పై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. టాలీవుడ్ అగ్రహీరో నందమూరి బాలకృష్ణ హీరోగా గోపిచంద్ మలినేని దర్శ కత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ కొన్నిరోజుల క్రితం రాజమండ్రిలో నిర్వహించారు. ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ఈ నెల 21న చోటుచేసుకున్న స్వల్పప్రమాదంలో హీరో బాలకృష్ణ గాయపడ్డారు. దీంతో రాజమండ్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఎయిర్ అంబులెన్స్ ద్వారా ఆయనను నగరంలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు మొదట చిన్న గాయంగా భావించినా, బాలకృష్ణ ఎడుమ మోకాలు వాపురావడం, పరీక్షల్లో కాలి క్వాడ్రిసెప్స్ టెండన్ చిరిగిందని, కణజలాలు సైతం దెబ్బతిని రక్తం గడ్డకట్టిందని గుర్తించారు. దీంతో బాలకృష్ణ కాలికి శస్త్రచికిత్స అనివార్యమైంది. ఈ మేరకు ఈనెల 23న ఏఐజీ ఆసుపత్రి వైద్యుల బ ృందం బాలకృష్ణ కాలికి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వ హించారు. అప్పటి నుంచి బాలకృష్ణ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ

# వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స



ఆస్పత్రిలో వైఎస్ షర్మిల

- పొత్తికడుపుకు ఆపరేషన్ జరిగిందని స్వయంగా వెల్లడి
- ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్
- ఆందోళన చెందవద్దని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచన
- ఆమె త్వరగా కోలుకోవాలని సిఎం చంద్రబాబు ఆకాంక్ష

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందో ళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించు తూ, తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టత ఇచ్చారు. తనకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలు కుంటున్నానని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపు ఆప రేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విష యాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలా న్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని భరోసా ఇచ్చారు.

**షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా: సిఎం చంద్రబాబు**

వైఎస్ షర్మిల త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని సిఎం చంద్రబాబు ఆకాంక్షించారు. వైఎస్ షర్మిలకు మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. మనోధైర్యంతో త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

**సంపూర్ణ ఆరోగ్యంతో రావాలని కోరుకుంటున్నా: డి.సిఎం పవన్‌కల్యాణ్**

వైఎస్ షర్మిలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని ఆకాంక్షి స్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజాజీవితంలోకి రావాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. 'ఎక్స్' వేదికగా షర్మిల ఆరోగ్యం పట్ల పవన్ వ్యాఖ్యానించారు.

**షర్మిల ఆరోగ్య పరిస్థితిపై స్పందించని మంత్రి లోకేష్**

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. షర్మిల వేగంగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "షర్మిల, మీరు త్వరగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉంది. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. జాగ్రత్తలు తీసుకోండి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల చేసిన ట్వీట్‌ను ఆయన రీపోస్ట్ చేశారు.

# 'కల్తీనెయ్యి' కేసులో తదుపరి చర్యలేంటో?

## ఇడి సోదాలనంతరం అంతా స్తబ్దత



**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కొండను తవ్వి ఎలుకను పడుతారా అనే చందంగా తిరుమల లడ్డూప్రసాదం తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేసిన ఉదంతంలో సిబిఐ సిట్, ఏకసభ్యకమిటీ దర్యాప్తు నివేదికలపై చర్యలు స్తబ్ధుగా ఉండటం అటు శ్రీవారి భక్తులను ఇటు టిటిడి ఉద్యోగులను విస్మయ పరుస్తోంది. ఈ వ్యవహారంలో 2019నుండి 2024 ఏప్రిల్ వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అసలు దోషులెవరనేది తేల్చాలనేది ప్రభుత్వం కృతనిశ్చయంతో తీసుకున్న నిర్ణయం. అయితే ఆ దిశగా ఇప్పటికీ తీసుకున్న చర్యలు మాత్రం అంతంత మాత్రమేననేది చర్చసాగింది. కల్తీనెయ్యి సరఫరా, లడ్డూల తయారీ వ్యవహారంలో అప్పట్లో కీలకంగా వ్యవహరించిన కొందరు టిటిడి ఉన్నతాధికారులు, మార్కెటింగ్, కొనుగోళ్ళ కమిటీ ఉద్యోగులపై కేసులు నమోదు చేసి వారిలో కొందరిని సిబిఐ సిట్ అరెస్ట్ చేసింది. ఇంకా అసలు సూత్రధారులను తేల్చలేక వారెవరనేది వెల్లడించలేని స్థితిలో ప్రభుత్వం సాహసం చేయలేకపోతోందనేది ఉద్యోగవర్గాల్లో వీడని సందిగ్ధత. 2019-24 మధ్యకాలంలో టిటిడికి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయడం, ఒప్పందం కుదుర్చుకున్న డెయిరీలకంటే ఇతర డెయిరీలనుండి నెయ్యి సరఫరా జరిగిందనేది సిట్ అధికారుల నివేదికలు కీలకంగా మారింది. ఈ కేసులో బోలేబాబా డెయిరీ, ఏవన్ డెయిరీ, ప్రీమియర్ డెయిరీ, వైష్ణవీడెయిరీలకు సంబంధించిన కీలక వ్యక్తులు పోమిల్ జైన్, విపిన్ జైన్, రాజు రాజశేఖరన్, రాజేష్ చావ్డా, అపూర్వ చావ్డా, సుచీంద్ర శాంతారామ్ లాంకే, అజయ్ కుమార్ సుగంధ్, మహేష్‌కుమార్ రోహిరా, ఆశిష్ అగర్వాల్ తదితరులను సిబిఐ అరెస్ట్ చేసి రిమాండ్ రిపోర్టుల్లో సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఆ తరువాత తెరవెనుక సూత్రదారులను మాత్రం వెల్లడించలేక పోయింది. ఈ విషయంగా మరింత లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు విశ్రాంత సిఎస్, సీనియర్ ఐఎఎస్ అధికారి దినేశ్ కుమార్‌ను ఏకసభ్య కమిటీగా నియమించింది. ఆయన దాదాపు 80రోజుల వరకు దర్యాప్తును చేపట్టి కీలక లోపాలు, టిటిడిలో అధికారులు చేసిన తప్పిదాలను తేల్చారు. ఆదిశగా అందించిన నివేదికలతో గతంలోనే టిటిడి మార్కెటింగ్ విభాగం జిఎంలను, డెయిరీ నిపుణులను దోషులుగా తేల్చింది. కీలకంగా కల్తీనెయ్యి వ్యవహారంలో గత వైసిపి బోర్డులో పనిచేసిన కీలక అధికారులు దోషులేననేది తేల్చారు. టిటిడి కొనుగోలు విభాగం, మార్కెటింగ్ విభాగాలను ప్రక్షాళన చేయాలని, అనుబంధంగా ఉన్న పోటులో కూడా భారీగా సంస్కరణలు అమలు చేయాలని దినేశ్ కుమార్ నివేదికలో పేర్కొన్నారు. టిటిడి మార్కెటింగ్ కొనుగోలు విధానం అనుసరిస్తున్న పద్ధతులు బాగాలేదని, మొత్తంగానే ఆ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని కమిటీ 54పేజీల నివేదికలో సూచించడం జరిగింది. నెయ్యి సరఫరా నిబంధన లను సడలించడం ద్వారా కల్తీకి టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు భారీగా సహకరించారనేది సమాచారం. నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తలెత్తిన వ్యవస్థాగత వైఫల్యాలే లడ్డూ ప్రసాద పవిత్రతను దెబ్బతీశాయనేది కమిటీ నివేదికలో పేర్కొన్న విషయంగా వెల్లడైంది. ఈ వివాదంలో గతనెలలో ఇడి అధికారులు కీలక వ్యక్తులపై దాడులు కూడా చేయడం సంచలనం కలిగించింది. సుమారు 70లక్షల కిలోల నెయ్యి కల్తీ టిటిడికి తిరుమలకు చేరిందని, దాదాపు రూ.300 కోట్ల పైమాటే ఆర్థిక లావాదేవీలు జరిగాయనేది సిబిఐ సిట్, ఏకసభ్య కమిటీలు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వా నికి అందించాయి. మరీ ఈ వ్యవహారంలో అప్పటి టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా తప్పించింది. ఇదే కేసులో ఎఫ్ఎసిఎఒ బాలాజీ విధులకు దూరంగా ఉంటున్నారు. అప్పటి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ల కమిటీ, పోటు విభాగంకు చెందిన పాత్రధారులను 36మందిని గుర్తించిన సిట్ 11మంది టిటిడి అధికారులే ఉన్నారనేది తేల్చింది. ఇక అసలైన సూత్రధారులను మాత్రం వెల్లడించడంలో సస్పెన్షన్ కొనసాగుతోందనేది టిటిడిలో హాట్‌టాఫిక్. ఈ కేసులో తాజాగా ప్రభుత్వం అక్రమార్కులపై దర్యాప్తుకు ఫ్యాక్టరీస్, బాయిలర్స్ విభాగం అధికారులపై విచారణకు ఆదేశించడంతో రానున్న రోజుల్లో ఏం జరగనుందనేది మాత్రం ఉత్కంఠతగా మారింది.

# పెద్దాపురం ఆర్డీఒ నివాసంలో చోరీ

**ఉమ్మడి. తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 26 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలో దొంగలు బరితెగించారు. పెద్దాపురం ఆర్డీవో కృష్ణమూర్తి ఇంటినే టార్గెట్ చేశారు. రాత్రి కుటుంబ సభ్యులంతా ఇంట్లో నిద్రిస్తున్న సమయం లో దుండగులు గుట్టుచప్పుడు కాకుండా లోపలికి ప్రవేశించారు. ఇంటి సభ్యులు గాఢ నిద్రలో ఉన్న సమయం చూసి అత్యంత చాకచక్యంగా చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న 15 తులాల బంగారంతో పాటు, రూ.70 వేల నగదును అపహరించారు. ఉదయం నిద్రలేచిన కుటుంబ సభ్యులు ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగలు ఇంట్లోకి ఎక్కడి నుంచి ప్రవేశించారు? అన్న కోణంలో ఆధారాలు అన్వేషిస్తూ బీరువా తలుపులు, కిటికీల వద్ద వేలిముద్రలను సేకరించారు. ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు, కాలనీకి వెళ్లే మార్గాల్లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు. నిందితులను వీలైనంత త్వరగా పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# 29న తిరుమలలో పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పౌర్ణమి ఘడియలు సందర్భంగా బుధవారం 29వ తేదీ రాత్రి పున్నమి గరుడసేవ జరగనుంది. తిరుమలలో ప్రతినెలా పౌర్ణమిన మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడం పరిపాటి. ఆలయ అర్చకులు మలయప్పను విశేష అలంకార భూషితుడ్ని చేసి కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ గరుడవాహనంపై అధిరోహింపజేస్తారు. తరువాత ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు.

# విద్యుత్ సమస్యలుంటే చెప్పండి

## నేడు డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి



**తిరుపతి, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు "డయల్ యువర్ సిఎండి" కార్యక్రమాన్ని ఎస్‌పిడిసిఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ సిఎండ్డి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. కాగా సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 గంటల నుండి నుంచి 9:30 గంటల వరకు "డయల్ యువర్ ఎస్ఇ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను ఎస్ఇల దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 87126 52679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562242457, కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847 నంబర్లకు ఫోన్‌చేసి తెలియజేయాలి.

# తిరుమల సమాచారం



## జ్యేష్టాభిషేకంలో కవచ సమర్పణ

**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన జ్యేష్టాభిషేక మహోత్సవాలు ఆదివారం ఉత్సవమూర్తులకు దివ్య కవచ సమర్పణతో శాస్త్రోక్తంగా ముగిశాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. ఆ తరువాత స్వామివారి కవచాలను ఆలయ ప్రాంగణంలో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శతకలశ స్నపనం, మహా శాంతి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం కవచ ప్రతిష్ఠ, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోషల మధ్య ఆస్థానం జరిపారు. చివరగా స్వామివారు, అమ్మవార్లకు పవిత్ర కవచాలను సమర్పించి జ్యేష్టా భిషేక మహోత్సవాలను వైభవంగా ముగించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో కలిసి గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణ చౌదరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయులు, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనోత్సవం



**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఆదివారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్ఠించారు. ముందుగా శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాప నోత్సవం నిర్వహించారు. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# వైదిక మంత్రోచ్చారణల నడుమ కపిలేశ్వరస్వామి పవిత్రోత్సవాలకు శ్రీకారం



**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక పవిత్రోత్సవాలు ఆదివారం వైదిక మంత్రోచ్చారణలు, శైవాగమ సంప్రదాయాల నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయం అంతా వేదఘోషలు, మంగళ వాయిద్యాలు, శివనామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ, విఘ్నేశ్వరస్వామి, సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, గంధం, సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్యాభిషేకాన్ని తిలకించిన భక్తులు పరమశివుని కృపాకటాక్షాలను పొందుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ:** సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం ఘనంగా నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాల్లో భాగంగా నేడు గ్రంథి పవిత్ర సమర్పణ, రేపు మహాపూర్ణాహుతి నిర్వహించి శాస్త్రోక్తంగా ఉత్సవాలను ముగించనున్నారు. ఆలయంలో ఏడాది పొడవునా నిర్వహించే నిత్యార్చనలు, ఉత్సవాలు, ప్రత్యేక కైంకర్యాల్లో తెలిసీ తెలియక సంభవించిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా, ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం మరింత వృద్ధి చెందాలని, లోకక్షేమం, భక్తుల సర్వమంగళాలు సిద్ధించాలని సంకల్పిస్తూ శైవాగమ శాస్త్రోక్త విధానాల ప్రకారం పవిత్రోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ

# ఆగస్టు 1నుండి పుష్కరిణి శుద్ధి పనులు

- స్నానాలకు తిరుమల శ్రీవారి భక్తులకు అనుమతి నో



**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్ర పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టేందుకు నెలరోజులపాటు పుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేయనుంది. సాధారణం గా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో 15వ తేదీ నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్‌లో 11నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీనికంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కారణంగా ఆగస్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నెలరోజుల పాటు పూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాల కోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు జరుగుతుంది.

అలాగే భారీ వర్షాలు, తుఫాన్లు, ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందుస్తు జాగ్రత్తలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి 10వ తేది వరకు పుష్కరిణి మూసివేయబడుతుంది. ఈ 40 రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. కొన్నివేల పుణ్య తీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంత రాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి విని యోగిస్తారు. నెలరోజులు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్నచిన్న మరమ్మతులను పూర్తిచేస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపడతారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. అదేవిధంగా భక్తులను పుష్కరిణి లోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేసింది.

# వారాంతం భక్తులతో కొండ కిటకిట

- వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు




**తిరుమల, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిట లాడుతోంది. వారాంతం శని, ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1, 2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు శిలాతోరణం వరకు చేరాయి.

ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఎనిమిది గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు.

టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 41వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శ్రీకాళహస్తి



**శ్రీకాళహస్తి, జులై 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిటకిట లాడుతుంది. ఆదివారం ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయంలో శివనామస్మరణతో పునీతమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ ఇఒ బికె వెంకటేశులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశపడకుండా పసిబిడ్డలకు పాలు, వృద్ధులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్ధులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్రదర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటస్వామి, హరియాదవ్, ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది సహకరించారు.

**ద్రౌపదమ్మ పుర ఉత్సవం:** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో దుర్యోధన, దుశ్శాసన వధ తరువాత ద్రౌపదీ అమ్మవారి సిగ ముడి వేసిన తరువాత పట్టణంలో భీమసమేత ద్రౌపదమ్మ పట్టణంలో కన్నుల పండువగా ఊరేగించారు. పోతురాజు ముందువెళుతుండగా గ్రామోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుతో పాటు ఉభయదారులు పి.సుధీర్‌బాబు తరపున బంధువులు హాజరయ్యారు. ఉత్సవాల ఇన్‌చార్జి సుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, దఫేదార్ సిబ్బంది తదితరులు పాతవందయ్యపాళెం రోడ్డు, జయరామారావు వీధి, జబారువీధి, తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా ఉత్సవం సాగింది. పట్టణ వాసులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భక్తులు పసుపు పచ్చ పంచెలు, టవల్స్ ధరించి కనబడ్డారు.



భీమునితో ద్రౌపదమ్మ ఊరేగింపు దృశ్యం

**ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భారత పఠనంలో చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు వేలాది మంది భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఆలయ ఆవరణలోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటు చేశారు. నాడు భారత యుద్ధంలో దుర్యోధనుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, నాగరాజు, డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసులు రాజు, ఎఇఒ హేమామాలిని, అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి, ఆలయ ఇన్‌చార్జి లక్ష్మయ్య ఉత్సవాల ఇన్‌చార్జి సుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, వేదపండితుడు అర్థగిరి పాల్గొన్నారు.



దుర్యోధన దుశ్శాసన వధ దృశ్యం

27-7Pg7exHMNWJQE:27-7Pg7exHMNWJQE.qxd 7/26/2026 10:59 PM Page 1



## కుప్పంలో నేటి నుంచి భువనేశ్వరి పర్యటన



**కుప్పం, జులై 26 ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 27–30 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నాలుగు రోజుల పర్యటన లో భాగంగా ఈసారి గ్రామీణ ప్రాంత మహిళ లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించ నున్నారు. అలాగే విద్యార్థులతో సైతం ప్రత్యేకంగా సమావేశం అవుతారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా లబ్ధిదారులకు లబ్ధి కలిగించనున్నారు. సోమవారం రామకుప్పం మండలం కావలిమడుగు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సాధకబాధలు తెలుసు కుంటారు. అలాగే కుప్పం పర్యటనలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కుప్పంలో చేపడుతున్న సుమారు 139 ఆలయాల అభివృద్ధికి సంబంధించిన నిర్వాహకు లతో సమావేశం అవుతారు. అదేవిధంగా మృతి చెందిన ఇద్దరు తెదేపా సీనియర్ నాయకుల కుటుంబాలను కలసి పరామర్శిస్తారు. కాగా నారా భువనేశ్వరి ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం నియోజకవర్గంలో పర్య టించి ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు, సమస్యలు, సాధక బాధలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నారు.

## శ్రీసిటీని సందర్శించిన బిజినెస్ ఫ్యామిలీ




**సత్యవేడు, జులై 26 ప్రభాతవార్త:** దేశంలోని ప్రముఖ వ్యాపార కుటుంబాలు, ఫ్యామిలీ ఆఫీసులకు చెందిన 10 మంది ప్రతినిధులతో కూడిన బృందం ఆదివారం శ్రీసిటీని సందర్శించింది. ఫ్యామిలీ పెట్టుబడుల ప్లాట్‌ఫాం సంస్థ ఐక్యా కనెక్ట్ ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. ప్రస్తుతం ఐక్యా కనెక్ట్‌కు 6 దేశాలు, 16 నగరాల నుంచి 85 సింగిల్ ఫ్యామిలీ ఆఫీసులు అనుబంధంగా ఉండగా ఇవి కలిపి 30 బిలియన్ డాలర్లకు పైగా కుటుంబ పెట్టుబడులను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రతినిధి బృందానికి అక్షత్ ఫ్యామిలీ ఆఫీస్ చైర్మన్ మెహతాస్ ఆస్పత్రి చైర్మన్ డా. సమీర్ మెహతా నాయకత్వం వహించారు. పర్యటనలో భాగంగా బృందం శ్రీసిటీలోని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను పరిశీలించడంతో పాటు బీఎఫ్‌జీ, ఆల్‌స్టామ్, టీపీఐకే పానాసోనిక్ వంటి ప్రముఖ పరిశ్రమలను సందర్శించి వాటి తయారీ కార్యకలాపాలను పరిశీలించింది. శ్రీసిటీ పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణంపై సమగ్ర అవగాహన పొందింది. ఈ సందర్భంగా సమీర్ మెహతా మాట్లాడుతూ తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అనుకూల పారిశ్రామిక వాతావరణం తమను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ఐక్యా కనెక్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ దినేష్ హిందుజా ఫ్యామిలీ ఆఫీస్ హెడ్‌గా రూపాని మాట్లాడుతూ దూరదృష్టితో కూడిన ప్రణాళిక, సుస్థిర అభివృద్ధిపై నిబద్ధతకు శ్రీసిటీ ఎంతో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. భారతదేశంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి ఒక ప్రమాణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ఫ్యామిలీ ఆఫీసు పెట్టుబడిదారులు శ్రీసిటీ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా అంచనా వేసే అవకాశం లభించిందని తెలిపారు.

## సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యం

### వైదిక మహాయజ్ఞంలో సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్‌జీ మహారాజ్



**తిరుచానూరు, జులై 26 ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మాన్ని పరిరక్షి ంచడంలో భాగంగా, లోక కళ్యాణార్థం, విశ్వశాంతి కోసం తిరుపతి శిల్పారామంలో నిర్వహించిన 'వైదిక మహాయజ్ఞం' వైభవంగా, దిగ్విజయంగా పూర్తయిందని సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్‌జీ మహారాజ్ తెలిపారు. ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ మహాయజ్ఞం కోసం నిర్వాహకులు ప్రాంగణంలో 251 అగ్నికుండాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది దంపతులు ఈ యజ్ఞంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారణాసిలోని ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రాలలో ఒకటైన "స్వరవేద మహా మందిర ధామం" అధిపతి సద్గురు ఆచార్య స్వతంత్రదేవ్ జీ మహారాజ్‌కు నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ మంత్రరాజ పీఠం ట్రస్ట్ వ్యవస్థాపకులు సింహయాజి స్వామీజీ, అలాగే రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడులకు కార్యక్రమ నిర్వాహకులు కుమార్ నాయుడు దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక సందేశంయజ్ఞాన్ని ప్రారంభించే ముందు సద్గురు స్వతంత్ర దేవ్ జీ మహారాజ్ ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'విహంగం యోగసాధన ద్వారా మనసుకు ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుంది. ఇటు మానసిక ప్రశాంతత, అటు శారీరక దృఢత్వం చేకూరి మానవాళి ఆరోగ్యకరమైన, ఆనందమయ జీవితాన్ని గడపవచ్చు' అని పేర్కొన్నారు. ఈ బృహత్తర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు మహాప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. యజ్ఞాన్ని దిగ్విజయంగా పూర్తిచేసినందుకు వారణాసి నుంచి వచ్చిన స్వామీజీ లకు,

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి పాదయాత్ర

**చిత్తూరు(హెల్త్), జులై 26 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశ వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు పాదయాత్రలు నిర్వహించాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లాలో సైతం పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు పిలుపునిచ్చారు. జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆదివారం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు సమక్షంలో సిపిఐ నాయకుల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి హాజరైన రామానాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ప్రధాని మోడి అధికారంలోకి రాకముందు ప్రజలకు పలు హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలు అమలు చేయకుండా ప్రజలను ప్రధాని మోడి నిట్టనిలువున ముంచారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ధ్వజమెత్తారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు, రైతులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించకుండా కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు ప్రభుత్వ రాయితీలు కల్పించి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ నాయకులు ఎస్ నాగరాజు, విసి గోపినాథ్, కె.శివవారెడ్డి, కె.మణి, విజయగౌరి, రమాదేవి, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రుణ వితరణలో నిశ్శబ్ద విప్లవం!




**న్యూఢిల్లీ, జులై 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కనీసం రెండు మిలి యన్‌ల గ్రామీణ రైతుల్లో, చిన్న వ్యాపారులలో చైతన్యం నిం పిన రుణ వితరణ సంస్థ అదైనా ఉందంటే అదే జాతీయ చిన్న ఫైనాన్స్ బ్యాంక్. పరిశ్రమల వృద్ధిని సాధ్యం చేస్తుంది. పొదుపు రేట్లను 35 శాతం మెరుగుపరుస్తుంది. గ్రామీణ భార్నతలో చిన్న ఫైనాన్స్ బ్యాంక్ నమూనాను విశ్లేషించడం. అనధికారిక వడ్డీ వ్యాపారుల నుండి నియంత్రిత బ్యాంకింగ్ సంస్థలకు మారడం స్థిరత్వాన్ని సూచిస్తున్నప్పటికీ, గ్రామీణ రుణ చక్రాలు ,సంస్థాగత స్థితిస్థాపకతపై దాని దీర్ఘకాలిక ప్రభావం దృష్ట్యా, జాతీయ ఆర్థిక గమనంలో రెండు మిలియన్ల కుటుంబాలను అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థలో ఏకీకృతం చేయడం చెప్పుకోదగిన విశేషమే. ఈ సంస్థలు గ్రామీణలకు చేరువవుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని మౌలికంగా మార్చడాన్ని నిదర్శనంగా చూడచ్చు దశాబ్దాలుగా, భారత గ్రామీణ రుణరంగం రాయితీ లను కల్పించే ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ , అధిక వడ్డీతో కూడిన అనధికారిక రుణ వ్యవస్థల మధ్య ఊగిసలాడుతోంది. 1970ల నాటి ప్రాధాన్యతా రంగ రుణాల ఆదేశాల అంతరాన్ని పూడ్చడానికి చేసిన చారిత్రక ప్రయత్నాలు, తరచుగా తక్కువ రుణ వసూళ్ల రేట్లు ,విచ్ఛిన్నమైన పంపిణీ మార్గాల వల్ల విఫలమయ్యాయి. నిజానికి ఈ సంస్థలు తక్కువ సేవలు పొందుతున్న వర్గాలకు చిన్న మొత్తాల రుణాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాయి. ఈ ఆదేశం ప్రకారం, ఈ బ్యాంకులు తమ నికర బ్యాంక్ రుణంలో 75 శాతాన్ని వ్యవసాయం ,సూక్ష్మపరిశ్రమలతో సహా ప్రాధాన్యతా రంగాలకు కేటాయించాలి. ఒక నిర్దిష్ట కార్యాచరణ దృష్టిని తప్పనిసరి చేయడం ద్వారా, నియంత్రణ చట్రం ఈ సంస్థలను సామీప్య ఆధారిత బ్యాంకింగ్ నమూనాలను నిర్మించేలా ఒత్తిడి చేస్తుంది. ఈ మార్పు, కుటుంబాలను జాతీయ చెల్లింపుల వ్యవస్థలో ఏకీకృతం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధం చేసే ప్రయత్నాన్ని సూచిస్తుంది, తద్వారా నగదు అధికంగా ఉండే, అనియంత్రిత రుణ మార్కెట్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అక్షరాస్యత లేని ప్రాంతాల్లో కనీస విద్యార్హత లేని వారు సైతం ఆ బ్యాంక్ ప్రాంగణం లోకి అడుగుపెట్టగానే ఒక సంతృప్తికర భావన పొందడం ఇక్కడ విశేషం. తన వద్ద ఎలాంటి సంప్రదాయ పూచీకత్తు లేకపోయినా, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు , ఒక నీటి పారుదల పంపును కొనుగోలు చేయడానికి అతనికి ఎంతో తేలికగా రుణ సదుపాయం అందింది.

### పంట కోత చక్రానికి సరిపోయే రుణ సౌకర్యాలు

సుదూర గ్రామీణ ప్రాంతాలకు సేవలు అందించడంతో ముడిపడి ఉన్న సగటు కంటే అధిక నిర్వహణ ఖర్చులను నిర్వహిస్తూనే, నిధుల వ్యయాన్ని తక్కువగా ఉంచగల బ్యాంకు సామర్థ్యంపై ఈ రుణ విస్తరణ సుస్థిరత ఆధారపడి ఉంటుంది. ఈ కుటుంబాలలో పొదుపు రేట్లు 35 శాతం పెరిగాయని, ఇది బ్యాంకులకు స్థిరమైన, తక్కువ ఖర్చుతో కూడిన డిపాజిట్ ఆధారాన్ని అందిస్తోందని డేటా సూచిస్తోంది. ఈ డిపాజిట్ సమీకరణ వడ్డీ రేటు అస్థిరతకు వ్యతిరేకంగా ప్రాథమిక రక్షణగా పనిచేస్తుంది. నియంత్రణ సంస్థల పరిశీలన అనేక ప్రధాన బలహీనతలపై కేంద్రీకృ తమై ఉంది ఈ రుణాలు ఆదాయాన్నిచ్చే ఆస్తులకు ప్రాధాన్యతనిస్తాయి. కచ్చితమైన నెలవారీ వ్యవధులకు బదులుగా, వ్యవసాయ పంట కోత చక్రానికి సరిపోయేలా తిరిగి చెల్లింపు షెడ్యూళ్లను ప్రత్యేకంగా రూపొందిస్తాయి.

### పంట నష్టాలతో రుణ పరిమితి గందరగోళం!

స్థానిక వాతావరణ సంఘటనలు లేదా పంట నష్టాల వల్ల గ్రామీణ రుణపోర్ట్‌ఫోలియోలు దెబ్బతినే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సదుపాయాల ముందస్తు అవసరాలు సమర్థవంతమైన కార్యకలాపాలకు స్థిరమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ , విద్యుత్ అవసరం, ఈ రెండూ మారుమూల ప్రాంతాలలో స్థిరంగా ఉండవు. తక్కువ జనసాంద్రత గల గ్రామీణ ప్రాంతాలలో ఉనికిని కొనసాగించడం వలన గణనీయమైన అదనపు ఖర్చులు ఏర్పడతాయి. బ్యాంకులు తరచుగా తక్కువ సిబ్బందిని నియమించడం, స్థానిక థర్డ్‌పార్టీ సేవా ప్రదాతలపై ఎక్కువగా ఆధారపడటం ద్వారా దీనిని సమతుల్యం చేస్తాయి. సూక్ష్మసంస్థలు స్వయం సమృద్ధిని సాధించడంలో విఫలమైతే, తరచుగా, తక్కువ విలువ గల రుణాలపై ఆధారపడటం రుణ ఉచ్చును సృష్టించే ప్రమాదం ఉందని విమర్శకులు వాదిస్తున్నారు.

### పొదుపు రేట్లలో వృద్ధి

ఈ సంస్థలు రుణ పంపిణీదారుల నుండి స్థానిక సంపద నిర్వహణకు కీలక కేంద్రాలుగా మారతాయి. దీర్ఘకాలిక విజయం సాధించాలంటే, బ్యాంకింగ్ కార్యకలాపాలను విస్తృత వ్యవసాయ విధానంతో, ముఖ్యంగా చిన్న తరహా ఉత్పత్తులకు సరఫరా గొలుసు లభ్యత , మార్కెట్ ధరల స్థిరత్వం విషయంలో అనుసంధానించడం అవసరం. అటువంటి అనుసంధానం లేకుండా, గ్రామీణ ఉత్పాదకతలో నిర్మా ణాత్మక మార్పులను సాధించడానికి అందించే రుణం సరిపోదు. ప్రస్తుత వ్యవస్థ ఒక పటిష్టమైన పునాదిని అందిస్తుంది, కానీ దాని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన నష్టాలకు ఈ బ్యాంకులు అనుగుణంగా మారగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. రుణ చెల్లింపు ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షించడం, గృహఆదాయ వైవిధ్యీకరణ అనేవి, ఈ కార్యక్రమం దీర్ఘకాలిక ఆర్థిక సమ్మిళితం అనే లక్ష్యం సాధిస్తుందో లేదో నిర్ధారిస్తాయి.

# అప్పుడు ఇందిరా.. ఇప్పుడు మోడీ

## 43యేళ్ల తర్వాత విజయనగరంలో ప్రధాని పర్యటన



**విజయనగరం, జులై 26 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లాకు నరేంద్ర మోడీ రానుండటం చారిత్రక ఘట్టంగా మారింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొనే మోడీ పర్యటనతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దేశవ్యాప్తంగా దృష్టి కేంద్రీకృతమవుతుందని భావిస్తున్నారు. ఇందిరా గాంధీ తర్వాత ప్రధానమంత్రి హోదాలో జిల్లాకు వస్తున్న నాయకుడిగా మోడీ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. విజయనగరం జిల్లా చరిత్రలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లా పర్యటనకు రానుండటంతో అన్ని వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక ప్రధానమంత్రి అధికారిక హోదాలో విజయనగరం జిల్లాకు రావడం అనేది చాలా అరుదైన సంఘటన. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా విరామం తర్వాత మరోసారి ప్రధానమంత్రి జిల్లా గడ్డపై అడుగు పెట్టబోతుండటం చారిత్రక ప్రాధాన్యతను సంతరించు కుంది. 1983లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జిల్లా పర్యటన ప్రజల్లో విశేష స్పందన తెచ్చింది. ఆమె పర్యటన అనంతరం మళ్లీ ప్రధాన మంత్రి స్థాయిలో ఏ ఒక్కరు కూడా జిల్లా సందర్శన చేయకపోవడంతో, ఈ ప్రాంత ప్రజలు అప్పటి నుంచి అలాంటి సందర్భాన్ని చూడలేదు. ఇప్పుడు నరేంద్ర మోడీ రాకతో ఆ నిరీక్షణకు తెరపడుతోంది. ఈ పర్యటనను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అభివర్ణిస్తున్నారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనడం వల్ల దేశవ్యాప్తంగా ఉత్తరాంధ్రపై దృష్టి మరింత కేంద్రీకృతమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం తర్వాత విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకం, పారిశ్రామిక రంగం, ఐటీ, లాజిస్టిక్స్, ఎగుమతులు, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి స్వయంగా వచ్చి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేపట్టింది. భద్రతా ఏర్పాట్ల నుంచి ట్రాఫిక్ నియంత్రణ వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాజకీయంగా కూడా ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పర్యటన ప్రతిబింబిస్తోందని ఎన్డీఏ వర్గాలు చెబుతుండగా, ప్రతిపక్షాలు కూడా ఈ పర్యటనపై ఆసక్తిగా దృష్టి సారించాయి. ప్రజల్లో మాత్రం అభివృద్ధి ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలని, కొత్త పెట్టుబడులు రావాలని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 43యేళ్ల తర్వాత విజయనగరం జిల్లా మరోసారి ప్రధానమంత్రి పర్యటనకు వేదిక కావడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా నిలవనుంది. ఇందిరా గాంధీ తర్వాత నరేంద్రమోడీ జిల్లా గడ్డపై అడుగు పెడుతున్న ఈ సందర్భం, ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే నరేంద్ర మోడీ విజయనగరం జిల్లాలో 2014 ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికీ అప్పటికి ప్రధాని కాకపోవడంతో ప్రధాని హోదాలో ఇప్పుడు మరోసారి రావడం గమనార్హం.



# ప్రధాని సభకు భారీ జన సమీకరణ

## • మోడీ పర్యటనను విజయవంతం చేయాలి: మంత్రులు

**భోగాపురం, జులై 26 ప్రభాతవార్త:** ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో జిఎంఆర్ అడ్మిన్ బ్లాక్‌లో ఆదివారం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, బిసి జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజక వర్గాల పరిశీలకులు పాల్గొన్నారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రధానమంత్రి సభకు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా భారీగా ప్రజలను సమీకరించాలని సూచించారు.

ముఖ్యంగా విజయనగరం జిల్లాతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉదయం 8 గంటలకే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ కోసం తగిన ప్రైవేటు స్థలాలను గుర్తించి, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన లో వివిఐపి, విఐపి, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఏర్పాటును సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి 13 వేల మంది బాలికలతో అరకు ధీంసా గిరిజన నృత్యం ద్వారా ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం ప్రాంతం నుంచి 2 వేల మంది బాలికలు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సమావేశంలో వివరించగా, ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు.

# చిన్నారి ఆరోగ్యం కోసం మంత్రి ఆరాటం

- వైద్యుల సిఫార్సు మేరకు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు తరలింపు
- హాస్పిటల్‌కి వెళ్లి బాలికను పరామర్శించిన మంత్రి సత్యకుమార్
- ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.1.37 లక్షల ఉచిత వైద్యానికి ఆదేశాలు



**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు చెందిన ఆరేళ్ల చిన్నారి ఎస్. చంద్రిక చికిత్స విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మొదటి నుంచే ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ క్రమ లోనే హైద్రాబాద్ లోని బసవ తారకం ఇండో అమెరికన్ హాస్పిటల్లో చేరిన బాలికను ఆదివారం పరామర్శించి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చంద్రిక కు రెండు రోజుల్లో శస్త్ర చికిత్స ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జరగనుంది. ఈ నెల 4న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, నేత్ర వైద్యులు తదితరులతో కూడిన బృందాన్ని నేరుగా ఆమె ఇంటికి పంపించి పరీక్షలు నిర్వహింపజేశారు. బాలిక లక్షణాలు, కుటుంబ వైద్య చరిత్రను పరిశీలించిన వైద్యులు ప్రాథమికంగా జెరోడెర్మా పిగ్మెంటోసమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి అయి ఉండొచ్చని అభిప్రాయపడటంతో, మంత్రి ఆదేశాల మేరకు ప్రత్యేక అంబులెన్స్ లో వెంటనే తిరుపతి రూయా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తిరుపతి రూయా ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్య నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, నేత్ర వైద్యులు, ఆంకాలజిస్టులు కలిసి చంద్రికకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. కంటి సమీపంలో ఉన్న గాయం, వాపుపై బయాప్సీ తో పాటు ఇతర వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మరింత ఉన్నత స్థాయి చికిత్స అవసర మని వైద్యులు సూచించడంతో, వారి సిఫార్సు మేరకు హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చికిత్స అందేలా మంత్రి సత్యకుమార్ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో చేరిన చిన్నారిని ఆదివారం మంత్రి సత్యకుమార్ స్వయంగా వెళ్లి పరామర్శించారు. చంద్రిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక వైద్య సేవలు అందించాలని వారిని కోరారు. చిన్నారి చికిత్సకు తక్షణ అవసరం కింద డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా రూ.1,37,339 విలువైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రంగాస్వామిని ఆదేశించారు. అధిక ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని మంత్రి రంగస్వామికి స్పష్టం చేశారు. హైదరాబాదులో చికిత్సకు సంబంధించిన ఇతర అవసరాల కోసం ఆర్థిక సాయం అందించిన మంత్రి, చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పౌష్టికాహార కిట్‌ను అందజేశారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడి, "మీరు అధైర్యపడొద్దు.. చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం" అని భరోసా ఇచ్చారు. చంద్రిక ఆరోగ్య సమస్య వెలుగులోకి వచ్చిన నాటి నుంచి ఇంటి వద్ద ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం, తిరుపతి రూయాలో నిపుణులతో ప్రత్యేక పరీక్షలు చేయించడం, వైద్యుల సిఫార్సు మేరకు హైదరాబాద్‌లో అత్యాధునిక చికిత్స అందేలా చూడడం, ప్రస్తుతం ఆస్పత్రికి వెళ్లి స్వయంగా చికిత్సను సమీక్షించడం వరకు ప్రతి దశలోనూ మంత్రి సత్యకుమార్ వ్యక్తిగతంగా చొరవ చూపడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో చిన్నారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వియత్నాం ప్రమాదంలో గాయపడ్డ కిషోర్ కోలుకోవడం సంతోషం: మంత్రి కొండపల్లి

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వియత్నాం సముద్ర తీరంలో ఈ నెల 11న జరిగిన బోటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆ దేశంలో చికిత్స పొందుతున్న గెల్లి కిషోర్ ఆరోగ్యంతో కోలుకోవడం సంతోషకరం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోటు ప్రమాదంలో చిక్కుకున్న 30మంది తెలుగు పర్యాటకులు సురక్షితంగా స్వగ్రామాలకు చేరుకున్నారని, ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి భౌతికకాయాలను భారత రాయబార కార్యాలయం, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలు, ఏపీ భవన్ సమన్వయంతో స్వస్థలాలకు తరలించామని మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మచిలీపట్నానికి చెందిన గెల్లి కిషోర్ పరిస్థితి మొదట్లో అత్యంత విషమంగా ఉన్నా ఏపీ భవన్ ప్రత్యేక శ్రద్ధతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని మంత్రి పేర్కొన్నారు. హో చి మిన్ సిటీలోని ఖిచో రేఖి ఆసుపత్రిలో 12 రోజుల అత్యవసర చికిత్స అనంతరం కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిందని.. వైద్యుల పర్యవేక్షణలో కిషోర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడి సాధారణ విమానంలో ప్రయాణించే స్థాయికి కోలుకోవడం సంతోషకరం అని మంత్రి తెలిపారు. భారత ఎంబసీ, వియత్నాం ప్రభుత్వం, స్థానిక తెలుగు సంఘాలతో పాటు కిషోర్ కుటుంబ సభ్యులతో నిరంతరం టచ్‌లో ఉంటూ బాధితుడికి ఏపి భవన్ బృందం పూర్తి వైద్య సదుపాయాలు అందించిందన్నారు.

## 'తల్లికి వందనం'... మరో అవకాశం - ఆగస్టు 3 వరకు ఫిర్యాదుల స్వీకరణ

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లికి వందనం పథకంలో అర్హులైనా ఆర్థిక సాయం అందని విద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్హులు, అనర్హుల జాబితాలను స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. లబ్ధిదారుల నుంచి ఆగస్టు 3 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. అందిన ఫిర్యాదులను ఆగస్టు 4 నుంచి 10 వరకు పరిశీలించి, అదనపు అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేయనున్నారు. మొదటి విడతలో ఆర్థిక సాయం అందని వారు, అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్తగా అర్హులుగా గుర్తించిన విద్యార్థులతో పాటు ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్‌లో తాజాగా చేరిన విద్యార్థుల జాబి తాలను ఆగస్టు 30న విడుదల చేయనున్నారు. అదే రోజు అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్‌లో కొత్తగా చేరే విద్యార్థుల ప్రవేశాలకు ఆగస్టు 25 వరకు గడువు నిర్ణయించారు. ఆ లోపు ప్రవేశాలు పూర్తి చేసుకున్న వారు అవసరమైన పత్రాలతో సంబంధిత స్వర్ణ కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థులు సాధించిన విజయమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "12 యేళ్ల మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలకు ఇది చెంపపెట్టు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బిజెపికి చెందిన ప్రహ్లాద్ జోషికి కాకుండా లౌకిక పార్టీలైన టిడిపి లేదా జెడియులకు ఇవ్వాలన్నారు. 2020లో ప్రవేశపెట్టిన కమ్యూనల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని ఉపసంహరించుకోవాలి. ఎన్‌టిఎ, ఎన్ఇపిల రద్దును డిమాండ్ చేస్తూ జులై 27 దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు జయప్రదం చేయండి" అని రామకృష్ణ పిలుపునిచ్చారు.

## 'ఇది విద్యార్థి- యువజనుల చారిత్రాత్మక పోరాట విజయమ్మే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్‌టిఎను రద్దు చేసి, మెడికల్ ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేసారు. ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలకు సిపిఐ పిలుపు నిచ్చిందన్నారు. 'నీట్ పేపర్ లీక్‌తో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు రూ.కోటి పరిహార మివ్వాలి. ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువజనులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. ఉద్యమాల సందర్భంగా మహిళలు, విద్యార్థులు, యువతపై అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. 2020లో ప్రవేశపెట్టిన కమ్యూనల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాల్లి అని గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

27-07pg10exHMNWJQEL:27-07pg10exHMNWJQEL.qxd 7/26/2026 10:51 PM Page 1



# కామన్వెల్త్ గేమ్స్‌లో తొలి స్వర్ణం



## వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చానుకు గోల్డ్

**గ్లాస్గో,జులై 26:** గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఆదివారం జరిగిన మహిళల 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి అగ్రస్థానంలో పసిడి వెలుగులు విరజిమ్మింది. ఆసియా క్రీడలే తన అసలైన లక్ష్యమని, కామన్వెల్త్‌లో వందశాతం ప్రయత్నిస్తానో లేదోనని చెప్పిన ఆమె అందరి అంచనాలు అందుకుంటూ ఈ టోర్నీలో వరసగా మూడోసారి గోల్డ్‌మెడల్‌తో మెరిసింది. కామన్‌వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2018, 2022లో పసిడి పతకం కొల్లగొట్టిన మీరాబాయి గ్లాస్గోలోనూ పట్టువదల్లేదు. ఫైనల్లో బరువులు ఎత్తిన భారత స్టార్ ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఇదివరకు 82 కిలోలతో కామన్వెల్త్‌లో రికార్డు నెలకొల్పిన మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో తొలి ప్రయత్నంలో విఫలమైంది. రెండోసారి తడబడకుండా 82 కిలోలు, మూడో ప్రయత్నంలో 85 కిలోలు ఎత్తి సరికొత్త రికార్డు సాధించింది. అనంతరం 105 కిలోలను సైతం అవలీలగా ఎత్తిన మీరాబాయి పసిడి పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. తద్వారా భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది.మీరా కంటే ముందు వెయిట్‌లిఫ్టింగ్‌లోనే చనంబమ్ రిషికాంత సింగ్ రజతంతో మెరిశాడు. పురుషుల 60 కిలోల విభాగంలో సత్తా చాటిన అతడు రెండోస్థానంతో సరిపెట్టుకున్నాడు. కామన్వెల్డ్ రికార్డు నెలకొల్పిన రిషికాంత సింగ్ పసిడి వేటలో వెనకబడి వెండి వెలుగులు విరజిమ్మాడు. మలేషియా వెయిట్‌లిఫ్టర్ మొహమద్ అనిక్ బిన్ కస్దాన్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. రిషికాంత్, మొహమూద్‌లు ఇద్దరూ విజయవంతంగా 121 కిలోలు ఎత్తడం ఈ క్రీడల చరిత్రలో ఇదే మొదటిసారి.




## కామన్‌వెల్త్.. వెయిట్‌లిఫ్టింగ్‌లో
# రిషికాంతకు రజతం

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్-2026 పురుషుల 60 కేజీల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్‌లో, స్నాచ్‌లో భారత్ వెయిట్‌లిఫ్టర్ రికార్డు బ్రేకింగ్ ప్రదర్శన కనబరిచాడు. ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలిచిన భారత క్రీడాకారుడు రిషికాంత సింగ్ రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. గ్లాస్గోలో ఆదివారం జరిగిన ఈ పోటీలో రిషికాంత తన తొలి స్నాచ్ ప్రయత్నంలో 116 కేజీలు ఎత్తి, ఆత్మవిశ్వాసంతో ప్రారంభించాడు. తదుపరి రెండవ ప్రయత్నంలో 119 కేజీలకు మెరుగుపడ్డాడు. ఆతర్వాత అతడు తన మూడవ ప్రయత్నంలో 121 కిలోల బరువును విజయవంతంగా ఎత్తి, గత యేడాది కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లలో నెలకొల్పిన తన 120 కిలోల అత్యుత్తమ రికార్డును అధిగమించి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. ఈ ప్రయత్నం కామన్వెల్త్ గేమ్స్ స్నాచ్‌లో కూడా కొత్త రికార్డును నెలకొల్పింది. మలేషియాకు చెందిన బిన్ కాస్దాన్ మొహమద్ అనిక్ తన చివరి స్నాచ్ ప్రయత్నంలో రిషికాంత 121 కేజీల బరువును సమం చేసి, క్లీన్ అండ్ జర్క్‌లో ఉత్కంఠభరితమైన పోరుకు రంగం సిద్ధం చేశాడు. క్లీన్ అండ్ జర్క్‌లో అగ్రస్థానంతో బరిలోకి దిగిన రిషికాంత, తన తొలి ప్రయత్నంలో 145 కేజీలు ఎత్తగలిగాడు. కానీ, మిగిలిన రెండు లిఫ్టులలో 148 కేజీలు, 151 కేజీలు ఎత్తడంలో విఫలమయ్యాడు. అతను మొత్తం 266 కేజీలతో ముగించాడు. ఈలోగా, కాస్దాన్ క్లీన్ అండ్ జర్క్‌లో 145 కేజీలు, 149 కేజీలు మరియు 152 కేజీలను విజయవంతంగా ఎత్తి, మొత్తం 273 కేజీల గేమ్స్ రికార్డును నమోదు చేసి, స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

## హాకీ ఫైవ్స్ ఆసియా..
# ఛాంపియన్‌గా భారత్
### 3-1 తేడాతో పాకిస్థాన్ చిత్తు



**న్యూఢిల్లీ:** మస్కట్ వేదికగా ఉత్కంఠభరితంగా జరిగిన ఎఫ్ఐహెచ్ యూత్ హాకీ ఫైవ్స్ ఆసియా ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోటీల్లో భారత సబ్ జూనియర్ పురుషుల జట్టు తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 3-1 తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో రోమిత్ పాల్(5వ నిమిషం), కెప్టెన్ కేతన్ కుష్వాహా(12వ నిమిషం), షారుఖ్ అలీ(13వ నిమిషం) చేసిన 3 గోల్స్‌తో భారత్ ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంతో భారత పురుషుల జట్టు ఎలైట్ పూల్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఖచ్చితమైన పాస్‌లు, క్రమశిక్షణతో కూడిన వ్యూహాల పుణ్యమా అని ఫైనల్‌లో భారత్ ఆరంభంలోనే ఆధిక్యం సాధించింది. తొలి అర్ధభాగంలో పాకిస్థాన్ గోల్ కీపర్‌ను ఓడించి రోమిత్ పాల్ తొలి గోల్ చేయడంతో విరామ సమయానికి భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగం ఆరంభంలోనే కెప్టెన్ కేతన్ కుష్వాహా (12వ నిమిషం) గోల్ చేసి భారత్‌ను పటిష్టమైన స్థితిలో నిలబెట్టాడు. ఆ వెంటనే షారుఖ్ అలీ మరో గోల్ చేసి స్కోరును 3-0కి చేర్చాడు. మహమ్మద్ ఉస్మాన్ (16వ నిమిషం) ద్వారా పాకిస్థాన్ ఆధిక్యాన్ని తగ్గించినప్పటికీ చివరి నిమిషాల్లో భారత డిఫెన్స్ విభాగం పటిష్టంగా నిలబడి మరిన్ని గోల్స్ జరగకుండా అడ్డుకుంది. ఫైనల్‌కు చేరడం ద్వారా భారత్, పాకిస్తాన్ దేశాలు రెండూ తొలి ఎఫ్ఐహెచ్ యూత్ హాకీ ఫైవ్స్ ప్రపంచ కప్‌కు అర్హత సాధించాయి.





# జింబాబ్వేపై హ్యాట్రిక్ విక్టరీ
### క్లీన్‌స్వీప్ చేసిన భారత్

**న్యూఢిల్లీ:** హరారే వేదికగా జరిగిన చివరి టి20 పోరులో భారత్ అద్భుత విజయం సాధించింది. జింబాబ్వేను 35 పరుగుల తేడాతో చిత్తు చేసి 3-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. బ్యాటింగ్, బౌలర్ల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనతో టీమిండియా ఈ పర్యటనను క్లీన్ స్వీప్‌తో ఘనంగా ముగించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు వైభవ్ సూర్యవంశీ ఆరంభాన్ని అందించాడు. క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే 49 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 81 పరుగులు చేసి జట్టుకు స్కోరు అందించాడు. ఇషాన్ కిషన్ (29), శ్రేయస్ అయ్యర్ (27) తమ వంతు సహకారం అందించగా, ఆఖరి ఓవర్లలో రింకూ సింగ్ (25) వేగంగా ఆడటంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించింది.

ఇక 193 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేకు తొలి బంతికే గట్టి షాక్ తగిలింది. భారత పేసర్ మయాంక్ యాదవ్ మొదటి బంతికే ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్‌ను అవుట్ చేసి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాడు. జింబాబ్వే బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయారు. భారత బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తూ జింబాబ్వేను ఎక్కడా కోలుకోనివ్వలేదు. మయాంక్ యాదవ్, యష్ ఠాకూర్, రవి బిష్ణోయ్ వరుస వికెట్లతో విరుచుకుపడ్డారు. జింబాబ్వే బ్యాటర్లలో ర్యాన్ బర్ల్, వెస్లీ మధ్వేరే కాసేపు పోరాడినా జట్టును విజయం వైపు నడిపించలేకపోయారు. నిర్ణీత 20 ఓవర్లలో జింబాబ్వే 7 వికెట్లు కోల్పోయి 157 పరుగులకే పరిమితమైంది.

## బాక్సింగ్‌లో రికార్డు సృష్టించిన నిశాంత్



**న్యూఢిల్లీ:** భారత బాక్సర్ నిశాంత్ దేవ్ మరో సంచలన ప్రదర్శన చేశాడు. తొలి రౌండ్‌లోనే సీజర్ డియాజ్‌ను ఓడించి తన అజేయ ప్రొఫెషనల్ రికార్డును కొనసాగించాడు. ఆంథోనీ జాషువా వర్సెస్ క్రిస్టియన్ ప్రెంగా ఈవెంట్ పోరులో, సూపర్ వెల్టర్‌వెయిట్ ఫైటర్, డియాజ్‌ను మూడుసార్లు కింద పడేసిన తర్వాత, మొదటి రౌండ్‌లో కేవలం 2:56 నిమిషాలలోనే టెక్నికల్ నాకౌట్ విజయాన్ని సాధించాడు. ఆరంభ గంట మోగినప్పటి నుంచే దేవ్ పట్టు సాధించి, తన ప్రత్యర్థిని వెంటవెంటనే రెండుసార్లు నేలకూల్చాడు. ఆ తర్వాత నిశాంత ఓపికగా ఉండి, మరో అవకాశం కోసం వేచి చూసి, రౌండ్ చివర్లో ఒక పదునైన లెఫ్ట్ అప్పర్‌కట్‌తో ప్రత్యర్థిని మూడోసారి కిందపడగొట్టాడు. డియాజ్ తిరిగి లేచి నిలబడగలిగినప్పటికీ, అతను పోటీని కొనసాగించలేని స్థితిలో ఉన్నాడని రెఫరీ తీర్పునిచ్చి, మొదటి రౌండ్‌లో కేవలం 4 సెకన్లు మిగిలి ఉండగానే పోటీని నిలిపి వేశారు. ఈ విజయంతో దేవ్ ప్రొఫెషనల్ రికార్డు 70కి మెరుగుపడగా, అందులోని ఐదు విజయాలు నాకౌట్ ద్వారా వచ్చాయి. ఇది భారతదేశపు అత్యంత ప్రతిభావంతులైన బాక్సింగ్ క్రీడాకారులలో ఒకరిగా అతని ఖ్యాతిని మరింత బలపరిచింది. ఈ అద్భుతమైన విజయంతో, 24 ఏళ్ల యువకుడు తన ప్రొఫెషనల్ కెరీర్‌లో అద్భుతమైన ఆరంభాన్ని కొనసాగిస్తూ, సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఉన్నత ర్యాంకు ప్రత్యర్థులను సవాలు చేసేందుకు మరో అడుగు ముందుకు వేశాడు. బాక్సింగ్‌లోని అత్యున్నత టైటిళ్ల కోసం అతను ప్రయత్నిస్తున్న తరుణంలో, అతని తాజా మొదటి రౌండ్ స్టాపేజ్ విజయం అతని స్థాయిని మరింత పెంచుతుందని భావిస్తున్నారు.



**వాణిజ్యం**

## ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి
# రూ. లక్ష కోట్లు
### 3.5 కోట్ల ఉద్యోగాలే లక్ష్యం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 26:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద రూ.1 లక్ష కోట్లను కేటాయించి దేశవ్యాప్తంగా 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రభుత్వ ప్రధాన కార్యాచరణలో కీలకమని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ నియామక కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 12 లక్షలకు పైగా నియామక పత్రాలను అభ్యర్థులకు అందించినట్లు తెలిపారు.పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనకు రూ.1 లక్ష కోట్ల నిధులు కేటాయించామని, దీని ద్వారా 3.5 కోట్ల ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని సీతారామన్ చెప్పారు. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఇప్పటి వరకు 1.6 కోట్లకు పైగా యువతకు 200కు పైగా కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించినట్లు వెల్లడించారు. వెయ్యి పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఆధునీకరణ కోసం రూ.60,000 కోట్లను కేటాయించి వృత్తి విద్యను బలోపేతం చేయడంతో పాటు యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరచనున్నట్లు చెప్పారు. యువతకు దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కలిస్తున్నామని. వ్యవస్థాపకతను ప్రోత్సహించేదిశగా ప్రభుత్వం పలు పథకాల ద్వారా 12 కోట్లకు పైగా కొత్త పారిశ్రామికవేత్తలకు రుణాలు అందించి, కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు లేదా ఇప్పటికే ఉన్న వ్యాపారాలను విస్తరించేందుకు సహకరిస్తోందని సీతారామన్ పేర్కొన్నారు.కృత్రిమ మేధ (ఏఐ) విప్లవం కేవలం మహా నగరాలకే పరిమితంకాకూడదని ప్రభుత్వం భావిస్తోందనిఆమె చెప్పారు. ఇప్పటికే 27ఎఐప్రయోగశాలలు రెండు, మూడో శ్రేణినగరాల్లో ఏర్పాటు చేశామని, మరో 543ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆమోదం లభించిందని వెల్లడించారు.

# వచ్చే నెల ఐపిఒల జోరు
### రూ.25 వేల కోట్లకు పైగా సమీకరణ లక్ష్యం




**ముంబయి,జులై 26:** దేశీయ ప్రాథమిక మూలధన మార్కెట్‌లో వచ్చే నెల ఐపిఒల సందడి నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్విక్ కామర్స్ సంస్థ జెప్టో, గృహ రుణాల సంస్థ ట్రూహోమ్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్ సహా డజన్‌కు పైగా కంపెనీలు తమ ఐపీఓల కోసం సిద్ధమవుతున్నాయి. ఈ ఐపీఓల ద్వారా మొత్తం రూ.25 వేల కోట్లకు పైగా నిధులు సమీకరించే అవకాశం ఉందని మర్చంట్ బ్యాంకర్ల అంచనా. ఈ ఐపీఓల్లో కొత్త ఈక్విటీ షేర్ల జారీతో పాటు, ప్రస్తుత ప్రమోటర్లు లేదా ఇన్వెస్టర్లు తమ వాటాలను విక్రయించే ఆఫర్ ఫర్ సేల్ భాగం కూడా ఉంటుంది. పెద్ద ఐపిఒల్లో ఒకటైన జెప్టో రూ.8,010 కోట్ల వరకు తాజా షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించనుండగా, అదనంగా 11.34 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒ ద్వారా విక్రయించనుంది. ట్రూహోమ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల ఐపీఓను ప్రతిపాదించింది. ఇందులో రూ.1,500 కోట్ల తాజా షేర్ల జారీతో పాటు, మరో రూ.1,500 కోట్ల ఓఎఫ్ఎస్ ఉంటుంది.ఎలివేట్ క్యాంపసెస్ పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,550 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, షిప్‌రాకెట్ రూ.2,342.35 కోట్ల ఐపీఓ కోసం దరఖాస్తు చేసింది. ఇందులో రూ.1,100 కోట్ల తాజా షేర్ల జారీ, రూ.1,242.35 కోట్ల ఓఎఫ్ఎస్‌లు ఉన్నాయి. ఇన్నోవేటివ్ ఇండియా మొత్తం ఓఎఫ్ఎస్ ద్వారా రూ.2వేల కోట్ల వరకు సమీకరించాలని భావిస్తుండగా, మిల్కీ మిస్ట్ డెయిరీ ఫుడ్ రూ.1,553 కోట్ల ఐపిఒకువస్తోంది. అదనంగా ధూత్ ట్రాన్స్‌మిషన్, ఆర్సిల్, ఆర్డీ ఇండస్ట్రీస్, గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్, రేస్ ఆఫ్ బిలీఫ్, హైటెక్ ఇంజినీర్స్, శంకేశ్ జ్యువెలర్స్, లెర్న్‌ఫ్లూయెన్స్ ఎడ్యుకేషన్ సంస్థలు కూడా తమ తొలి పబ్లిక్ ఇష్యూలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 36 కంపెనీలు తమ ఐపీఓలను ప్రారంభించగా, అందులో తొమ్మిది సంస్థలు ఈ నెలలోనే మార్కెట్‌లోకి వచ్చాయి. కంపెనీల విస్తరణకు ఈక్విటీ ద్వారా నిధుల సమీకరణ ప్రధాన మార్గంగా మారుతోంది,ఈ క్యాలెండర్ ఏడాదిలో దేశీయ కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు 20 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించే అవకాశం ఉన్నట్లు మార్కెట్ నిపుణుల అంచనా.

## హిందూస్థాన్ జింక్ రూ.5వేల కోట్ల పెట్టుబడులు
### భారీగా పెంచుతున్న మూలధన వ్యయ ప్రణాళిక

న్యూఢిల్లీ,జులై 26: వేదాంత గ్రూప్‌కు చెందిన హిందుస్థాన్ జింక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.5వేల కోట్లు మూలధన వ్యయం నిర్ణయించిందని కంపెనీ సిఇఒ అరుణ్ మిశ్రా తెలిపారు. ఇందులో అధిక భాగం ఇప్పటికే అమల్లో ఉన్న ప్రాజెక్టులకే కేటాయించగా, మిగిలిన మొత్తాన్ని త్వరలో ప్రకటించనున్న కొత్త ప్రాజెక్టులకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. మొత్తం క్యాపెక్స్‌లో సుమారు 80 శాతం ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల కోసం వినియోగిస్తామని, మిగిలిన 20 శాతం కొత్త ప్రాజెక్టులకు కేటాయిస్తామని చెప్పారు.ప్రస్తుతం కంపెనీ మొత్తం ప్రాజెక్టు సామర్థ్యం 10 లక్షల టన్నులు కాగా, అందులో 2.5 లక్షల టన్నుల (25 శాతం) సామర్థ్య విస్తరణకు ఇప్పటికే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ దశలో గనుల అభివృద్ధి, ఖనిజీకరణ పనుల కోసం రూ.12వేల కోట్ల క్యాపెక్స్ మంజూరైందన్నారు. గనుల అభివృద్ధికి సంబంధించిన ఆర్డర్లు ఇప్పటికే జారీ చేసినట్లు, స్మెల్టర్ నిర్మాణ పనులు కూడా ప్రారంభమైనట్లు చెప్పారు. మిల్లింగ్, కాన్సన్‌ట్రేట్‌కు సంబంధించిన ఆర్డర్లు ఇంకా ఖరారు చేయాల్సి ఉందన్నారు. మిగిలిన 6.5 లక్షల టన్నుల సామర్థ్య విస్తరణకు కూడా ఇదే తరహాలో పెట్టుబడులు అవసరమవుతాయని, ఈ వ్యయాన్ని రాబోయే నాలుగు నుంచి ఐదు సంవత్సరాల్లో దశలవారీగా చేపడతామని అరుణ్ మిశ్రా తెలిపారు. దీనివల్ల ప్రతి ఏడాది సగటున ఏడెనిమిదివేల కోట్ల క్యాపెక్స్ అవసరమవుతుందని పేర్కొన్నారు.

## తొమ్మిది లక్షల సిఎన్‌జి సేల్స్
# మారుతి సుజుకి కొత్త టార్గెట్

MARUTI SUZUKI

**ముంబయి,జులై 26:** దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ ఇండియా ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 9 లక్షల సిఎన్‌జీ వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వెస్ట్ ఆసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు పెరగడంతో సిఎన్‌జీ వాహనాలపై వినియోగదారుల ఆసక్తి గణనీయంగా పెరిగిందని కంపెనీ సీనియర్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. సిఎన్‌జీ డిమాండ్ చిన్న కార్లు, వ్యాన్లకే కాకుండా ఎస్‌యూవీ విభాగంలోనూ పెరుగుతోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వివిధ మోడళ్లలో కలిపి 2.2 లక్షల సిఎన్‌జీ వాహనాలను విక్రయించామని, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 58 శాతం వృద్ధి అని ఆయన తెలిపారు.వెస్ట్ ఆసియా యుద్ధం అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో సీఎన్‌జీ వాహనాల కొనుగోళ్లకు వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బెనర్జీ పేర్కొన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి కంపెనీ విక్రయ లక్ష్యంపై స్పందిస్తూ, తొలి త్రైమాసికంలో నమోదైన బలమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని మొత్తం యేడాదిలో సుమారు 9 లక్షల సిఎన్‌జీ వాహనాల విక్రయాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మారుతి సుజుకీ దేశీయ మార్కెట్లో లైట్ కమర్షియల్ వెహికల్స్‌తో పాటు మొత్తం 15 సిఎన్‌జీ మోడళ్లను విక్రయిస్తోంది. గత యేడాది కంపెనీ 7 లక్షలకు పైగా సిఎన్‌జీ వాహనాలను విక్రయించింది. కంపెనీ విక్టోరిస్-వి ఎస్‌యూవీలో అండర్‌బాడీ సిఎన్‌జీ ట్యాంక్ కలిగిన వేరియంట్ నుంచే మొత్తం విక్రయాల్లో 50 శాతానికి పైగా అమ్మకాలు నమోదవుతున్నాయని బెనర్జీ వెల్లడించారు. ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తాజాగా విడుదల చేసిన బ్రెజ్జా ఎస్‌సిఎన్‌జీలో కూడా అదే అండర్‌బాడీ సిఎన్‌జీ ట్యాంక్ సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు చెప్పారు.కొత్త బ్రెజ్జా ఎస్‌సిఎన్‌జీలో ఐడిల్ స్టార్ట్‌స్టాప్ టెక్నాలజీ, 6స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ను అందుబాటులోకి తీసుకువచ్చామని, దీని ద్వారా కిలో సీఎన్‌జీకి 26.9 కిలోమీటర్ల మైలేజ్ లభిస్తుందని కంపెనీ తెలిపింది.

## టాప్‌తొమ్మిది కంపెనీల మార్కెట్ విలువ
# రూ.2.74 లక్షల కోట్లు ఆవిరి




**న్యూఢిల్లీ,జులై 26:** దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీల్లో తొమ్మిది సంస్థల సంయుక్త మార్కెట్ విలువ గత వారం రూ.2.74 లక్షల కోట్ల మేర క్షీణించింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల ధోరణి కారణంగా ఈ నష్టాలు నమోదయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా నష్టపోయిన సంస్థగా నిలిచింది.

టాప్10 అత్యంత విలువైన కంపెనీల్లో హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రమే మార్కెట్ విలువను పెంచుకున్న సంస్థగా నిలిచింది. మిగిలిన రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బజాజ్ ఫైనాన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ , లార్సెన్ అండ్ టుబ్రో సంస్థల మార్కెట్ విలువ తగ్గింది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ అత్యధికంగా రూ.1,18,383.91 కోట్లు తగ్గి రూ.11,43,985.90 కోట్లకు చేరుకుంది. మార్జిన్‌లపై ఆందోళనల నేపథ్యంలో గత వారం బ్యాంక్ షేరు ధర 9.40 శాతం పడిపోయింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.65,429.82 కోట్లు తగ్గి రూ.17,29,661.44 కోట్లకు చేరుకుంది. ఎస్‌బీఐ మార్కెట్ విలువ రూ.26,814.94 కోట్లు తగ్గి రూ.9,36,953.84 కోట్లకు పడిపోగా, బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.26,802.74 కోట్లు తగ్గి రూ.6,30,471.54 కోట్లకు చేరింది.

ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.15,116. 74 కోట్లు తగ్గి రూ.5,33,007.56 కోట్లకు, ఐసీఐసీఐ బ్యాంక్ విలువ రూ.6,223.84 కోట్లు తగ్గి రూ.10,28,217.93 కోట్లకు చేరింది.భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ రూ.6,021.64 కోట్లు తగ్గి రూ.11,85, 046.13 కోట్లకు చేరుకోగా, టీసీఎస్ విలువ రూ.5,191.95 కోట్లు తగ్గి రూ.8,15,480.75 కోట్లకు పరిమితమైంది.లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్అండ్‌టీ) మార్కెట్ విలువ కూడా రూ.4,092.79 కోట్లు క్షీణించి రూ.5,20,747.89 కోట్లకు చేరింది. మరోపక్క హిందుస్థాన్ యూనిలీవర్ మార్కెట్ విలువ మాత్రం రూ.152.73 కోట్లు పెరిగి రూ.5,03,928.59 కోట్లకు చేరింది.

మార్కెట్ విలువ పరంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా కొనసాగుతుండగా, తర్వాతి స్థానాల్లో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్ఐసీ, లార్సెన్ అండ్ టుబ్రో, హిందుస్థాన్ యూనిలీవర్ ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# చిటికెలో మేకప్



వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా ముఖానికి తక్కువగా అయినా మేకప్ ఉండాలని అనుకుంటున్నారు. అదీ సహజంగా కనిపించాలని భావిస్తున్నారు. ఇలాంటి వారికోసమే ఈ చిట్కాలు.

మేకప్ వేయడానికి ముందు చర్మాన్ని దానికి అనువుగా మార్చుకోవాలి. చర్మం నిర్జీవంగా ఉంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. తేమను అందించాలి. ఇందుకోసం రెండు ఐసు ముక్కల్ని తీసుకుని చర్మంపై రుద్దాలి. ఐదు నిమిషాలు ఇలా చేసి.. ఆపై ముఖానికి మాయిశ్చరైజర్ రాయాలి. ఇలా చేయడం వల్ల చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. ✦ ముఖంపై ప్యాచ్‌లూ, గీతలూ, మచ్చలూ కనిపించ కూడదంటే పౌడర్ ఆధారిత కన్సీలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్న వాటిని ఎంచుకోండి. కన్సీలర్, ప్రైమర్‌లని వేసేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల చర్మంపై సరిగ్గా పరుచుకుంటాయి. ✦ గ్లాసీ మేకప్, నేచురల్ లుక్‌ని కోరుకునేవారు ఫౌండేషన్, కన్సీలర్, ప్రైమర్ వంటి రెండు మూడు రకాలన్నీ కలిపి ఒక్కటిగా ఉన్న మేకప్ ఉత్పత్తులు దొరుకుతున్నాయి. వాటిల్లో నాణ్యమైన రకాన్ని ఎంచుకోండి. ✦ నీటి ఆధారిగ మస్కారా, కాజల్ వంటివి ముఖాన్ని ఎక్కువ సేపు తాజాగా ఉంచుతాయి. ఇషాడో వేయకపోయినా కళ్లకు కటుక మాత్రం తప్పనిసరిగా పెట్టడం మరిచిపోవద్దు. పెదాలకు కలర్‌ఫుల్ మాయిశ్చరైజర్ కలిసి ఉన్న లిప్‌గ్లాస్‌ని ఎంచుకోండి పెదాలు పాడవ్వవు. అందంగానూ కనిపిస్తాయి. ◻

# విటమిన్ 'డి' కోసం..

గుదిబండలా మారిన సిలబస్, ఇండోర్ గేమ్స్ వంటివి పిల్లలను ఎండకు దూరం చేస్తున్నాయి దీనివల్ల కలుగుతున్న విటమిన్ లోపాన్ని సప్లిమెంట్ల ద్వారా సరిచేయడం మంచిది కాదంటోంది లండన్‌లోని క్వీన్‌మేరీ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం. ఆ వివరాలేంటంటే..



విటమిన్ డి లోపంతో బాధపడే 13 ఏళ్లలోపు పాఠశాల విద్యార్థులను ఈ అధ్యయనం కోసం ఎంచుకున్నారు. మూడేళ్లపాటు ఆ పిల్లలకు వారానికొకసారి ఈ సప్లిమెంట్ అందించి పరిశీలించగా దానివల్ల ప్రయోజనం ఏమీ కనిపించలేదట. అలాగే ఎముకలూ బలహీనంగానే ఉండటం గుర్తించారు. అధ్యయనం ద్వారా సహజసిద్ధంగా అందే డి విటమిన్ మాత్రమే కాల్షియం పోషణకు ఉనయోగపడుతుందని, అలాకాకుండా దాన్ని సప్లిమెంట్లు అందిస్తే అనుకున్న ప్రయోజనం దక్కదని తేలింది. రోజూ ఉదయపు టెండలో వ్యాయామ లేదా పరుగు, జింపింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలు ఆడించాలి. అలాగే సైకిల్ తొక్కడంవల్ల కూడా 'డి ' విటమిన్ వారికి సహజ సిద్ధంగా అందు తుంది. రోజూ ఉదయం అరగటం సేపు పిల్లలను ఆరుబట ఉండేలా చేస్తే ఎముకలు బలోపేతమవుతాయి. కండరాలు శక్తిమంతంగా మారతాయి. రోజూ ఆహారంలో డి విటమిన్ పుష్కలంగా ఉండే ఫ్యాటీఫిష్, లివర్ ఆయిల్,గుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, ఆకుకూర, తాజా కూరగాయలు, పండ్లు వంటివి ఉండేలా చూడాలి. దీంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచాలి. రాత్రి నిర్ణీత సమయానికి నిద్ర, ఉదయం లేవడం, అలాగే శరీరానికి కావాల్సినంత నీటిని తీసుకోవడం నేర్పాలి. ఎముకల బలాన్ని హరించే చక్కెర ఎక్కువగా ఉండే శీతల పానీయాలు, మైదాతో చేసే స్నాక్స్ వల్ల కలిగే అనారోగ్యాలు గురించి అవగాహన పెంచితే చాలు. పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. ◻

# మనసున మనసై.. !



ఆలుమగల మధ్య అను బంధానికి ప్రత్యేక మైన నిబంధ నలేమీ ఉండవు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, పొరబాట్లు సరిదిద్దుకుంటూ, ఒకరికొకరు చేయూత నిచ్చుకుంటూ సాగాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది. మీరే నేర్పించండి.. మీరు చిన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, పొదుపు చేసే కుటుంబం నుంచి వచ్చి ఉండొచ్చు. ఎదుటి వాళ్లలో నిర్లక్ష్యం, దుబారా కనిపించొచ్చు. మీరు పెరిగిన వాతావరణంలోని పద్ధతులు ఒకలా ఉండొచ్చు. మీ భాగస్వామి ఆ పనుల్ని మరోలా చేయొచ్చు. అలాగని మీరే కరెక్టనీ, వారిని ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంటున్నారా? ఇలా చేస్తే అవతలివారు మారడం సంగతి అలా ఉంచితే, మీ వల్ల వారు బాధపడే ప్రమాదం ఉంది. మీకు నచ్చినట్లు చేయాలంటే నెమ్మదిగా చెప్పి అలవాటు చేయించడమే సరైన పని. అలానే ప్రతిపనిలోనూ భాగస్వామ్యం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించొచ్చు.

**మనసు విప్పి మాట్లాడండి...** కాపురంలో కలతలు సహజమే. అలాగని రోజూ గొడవపడు తుంటే ఎవరూ సంతోషంగా ఉండలేరు. కలతలకు కారణం దాపరికాలు, నిజాయతీ లేకపోవడం, అబద్ధాలు..వంటివే కాదు.. సరైన సమయం ఇవ్వకపోవడం అని కూడా గుర్తించండి. అది మరిన్ని సమస్యలకు దారితీసి మీ బంధాన్ని చీల్చే యొచ్చు. దీన్ని పోగొట్టు కోవాలంటే భాగ స్వామితో మనసువిప్పి మాట్లాడ డమే పరిష్కారం. అప్పటికీ అది సాధ్యం కాకపోతే నిపుణుల సాయం తీసుకోండి. కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లండి. మీ భాగస్వామిపై ప్రేమనువ్యక్తం చేసే తీరు ఒకలా ఉండొచ్చు. అవతలివారు మీపై చూపించే అప్యాయత మరోలా ఉండొచ్చు. కానీ అది తమ అంచనాలకు తగ్గట్లు లేనప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. తమ ఉద్వేగాలతో ఎదుటివాళ్ల కాళ్లకు బంధం వేయాలనుకుంటారు. ఇది క్రమంగా మీ మధ్య అనుబంధానికి పెనుప్రమాదంగా మారొచ్చు. అలాంటప్పుడు కలిసి కూర్చుని మాట్లాడుకోండి. మా ఆలోచనల్ని స్పష్టంగా చెప్పగలిగితే సమస్య సద్దుమణిగిపోతుంది. ◻

# ఆదిత్య హృదయం

**రామ రావణ** యుద్ధం భీకరంగా జరుగు తోంది. రాముడు రావణుడి శిరస్సులు ఖండిస్తుండగా ఓ తల కిందపడగానే ఆ స్థానంలో మరో తల మొలుస్తోంది. అప్పుడిక ఆదిత్య హృదయం జపించి విల్లెక్కుపెట్టి బాణాలు వదిలాడు. రావణుడు పడిపోయాడు. రామరావణ యుద్ధ సన్నివేశమిది.



అరునాచలంలో శేషాద్రి స్వామి అవదూత దీన్ని గురించి ఓ నిగూఢ అర్థం తెలియజేశారు. కామక్రోధాలు రాక్ష సుల వంటివి. రాక్షసులు నిశాచరులు. చీకటిలోనే కామ క్రోధాలు విజృంభిస్తాయి. వ్యక్తిలో అలాంటి గుణాలు ఉన్నంత వరకు ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియా లను లోబరచుకోవడం సాధ్యం కాదు. జ్ఞానజ్యోతి కాంతులను వెదజల్లినప్పుడే అజ్ఞానాంధకారం తొలగి పోతుంది. కామక్రోధాలూ, రాక్షసత్వం నశిస్తాయి. అటుపై ఇంద్రియాలు విషయ తపన లేక అణగారిపోతాయి. రావణుడు కామక్రోధాలు మూర్తీభవించిన నిండు విగ్రహం. నిశాచరుల నియంత. అతడి పది తలలూ జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలకు నిదర్శనం. శ్రీ రామ చంద్రుడు తలలన్నింటినీ ఛేదించినా రావణుడు జీవించే ఉన్నాడంటే అతడిలో కామ క్రోధాలు నశించ లేదని అర్థం. ఆదిత్యహృదయ పఠనంతో ఆ ప్రదేశమంతా వెలుగు నిండి పోయింది. అంధకారం అంతరించిపోయింది. కామక్రోధాలు అదృశ్యమయ్యాయి. అని విపులీ కరించారు అవదూత స్వామి. ఆదిత్య హృదయా నికి అసాధ్య మైంది ఏదీ లేదన్నారు మహర్షులు. ◻

# కంద దోశ



మినప్పిండి, బియ్య పిండి దోశలు సాధారణం. ఎప్పుడూ అదే అంటే విసుగొస్తుందని రవ్వ దోశ, టొమాటో దోశ. అంటూ చాలా రకాలు చేయడం తెలిసిందే. అంతకంటే ఇంకొంచెం ప్రత్యేకంగా ఉండాలని..కంద దోశ వేసుకొంటారు కొందరు. ఈ దుంపలో దురద గుణాలుంటాయిగా అనుకుంటున్నారు. మరేం ఫరవాలేదు. కొంచెం మందంగా ఉండే ఈ దుంపను చక్కగా పీల్ చేసి ఉప్పునీళ్లలో నానబెట్టాలి. కొంచెం సేపు గనుక అలా ఉంచామంటే. ఇక ఏ ఇబ్బందీ ఉండదు. ఇంతకీ దీంతో దోశ ఎలా చేయాలంటే.. దుంపను నీళ్ల లోంచి తీసి ఇంకోసారి కడిగి, ముక్కలుగా తరగాలి. మూడు గంటలు నానబెట్టిన పెసరపప్పులో నీళ్ల వంపేసి.. మిక్సీ జార్‌లో వేయాలి. దానికి కంద ముక్కలు అంగుళం సైజు అల్లం ముక్క ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు కొన్ని నీళ్ల జోడించి గ్రైండ్ చేస్తే పిండి సిద్ధమైపోతుంది. ఈ మిశ్రమానికి కాస్త బియ్యప్పిండి జోడిస్తే దోశలు మరింత క్రిస్పీగా వస్తాయి. పల్లీ చట్నీతో హ్యాపీగా తరుగు వేసి..దిబ్బరొట్టె కూడా చేసుకోవచ్చు. ఈ వెరైటీ దోశ మీకూ నచ్చు తుంది. ఒకసారి ప్రయత్నించి చూడండి. ◻



# ఉప్పు తగ్గించాలంటే ..

ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితి మీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబం ధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకు నేందుకు కొన్ని చిట్కా లను, ప్రత్యామ్నాయ మార్గా లను పాటించాలి. అవేంటో తెలుసుకుందామా..

జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి, ఆమ్‌చూర్ పొడి వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించుకోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు. కూరలు వండు కునేటప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్న వాళ్లమవుతాం. ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరుగు తాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించు కోవాలి.



చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్ టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ◻




# బోనమెత్తిన కామాక్షి



టాలీవుడ్ సీనియర్ ప్రొడ్యూసర్ అండ్ డైరెక్టర్ ఎం.ఎస్. రాజు లైనప్ నుంచి వస్తున్న లేటెస్ట్ డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ అగధ . శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్ పతాకంపై అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రవణ్ రెడ్డి, కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 14, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి రాబోతున్న నేపథ్యంలో.. మేకర్స్ తమ ప్రచార కార్యక్రమాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ చిత్ర కథ కొంతమేర అమ్మవారి మహత్యం, ఆధ్యాత్మిక అంశాల చుట్టూ తిరగనుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లోని ఆధ్యాత్మిక క్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించింది. కథానాయిక కామాక్షి భాస్కర్ల సంప్రదాయ అలంకరణలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. అనంతరం దర్శకుడు ఎం.ఎస్. రాజు, హీరో శ్రవణ్ రెడ్డి, నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సుబ్బరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార జాతరకు శ్రీకారం

# కృష్ణ తెలుగు సినిమా గుండెకాయ

తెలుగు సినీ పరిశ్రమకు నందమూరి తారకరామారావు, అక్కినేని నాగేశ్వరరావు రెండు కళ్ల లాంటి వారైతే, సూపర్ స్టార్ కృష్ణ తెలుగు సినిమాకు గుండెకాయ అని సీనియర్ నటుడు వీకే నరేష్ వ్యాఖ్యానించారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, స్వర్గీయ రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయమవుతున్న శ్రీనివాస మంగాపురం చిత్ర ప్రమోషన్లలో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నరేష్ ఈ వ్యాఖ్యలు చేశారు. జయకృష్ణను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని, ఘట్టమనేని లెగసీని భారంగా భావించకుండా ఒక బాధ్యతగా స్వీకరిస్తున్నాడని నరేష్ కొనియాడారు. సొంత గుర్తింపు కోసం జయకృష్ణ పడుతున్న తపన ప్రశంసనీయమన్నారు. కృష్ణ గారు తేనె మనసులుతో ప్రారంభించి, తొలి కలర్ ఫిల్మ్, ఫస్ట్ సినిమా స్కోప్, ఫస్ట్ 70 సినిమాలతో టాలీవుడ్‌లో సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చారని గుర్తుచేశారు. అప్పట్లోనే మోసగాళ్లకు మోసగాడు చిత్రంతో పాన్‌ఇండియా స్థాయిలోనే కాకుండా రష్యా వరకు వెళ్లి పాన్‌ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చారని తెలిపారు.



# లేడీ కాప్ ఆఫీసర్?

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం స్పిరిట్. టిసిరీస్,భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ ప్యాన్‌ఇండియా కాప్ డ్రామాపై ప్రపంచవ్యాప్తంగా అపారమైన అంచనాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ లేడీ పోలీస్ ఆఫీసర్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్‌ను సంప్రదించినట్లు సమాచారం. మల్లీశ్వరి (2004), అల్లరి పిడుగు (2005) చిత్రాల తర్వాత దాదాపు 21 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం కత్రినా కైఫ్ మళ్లీ తెలుగు తెరపై కనిపించడం ఖాయం. కథను కీలక మలుపు తిప్పే పోలీస్ ఆఫీసర్ పాత్ర కావడంతో ఈ కామియో రోల్‌పై కత్రినా కూడా సానుకూలంగా ఉన్నట్లు టాక్. ఇప్పటికే ఈ సినిమా 40 శాతం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. చిత్రంలో ప్రభాస్ పాత్రతో పాటు, ఫ్లాష్‌బ్యాక్‌లో ఆయన కనిపించే పక్కా వైల్డ్ అండ్ మాస్ అవతార్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. యానిమల్ ఫేమ్ త్రిప్తి ది్రమి కథానాయికగా నటిస్తుండగా, సందీప్ వంగా మార్క్ వినూత్నమైన కథాంశం ప్రేక్షకులను థ్రిల్ చేయనుంది. సందీప్ రెడ్డి వంగా మేకింగ్, ప్రభాస్ ఇంటెన్స్ పోలీస్ అవతార్‌కి తోడు కత్రినా కైఫ్ వంటి స్టార్ ఎంట్రీ తోడైతే స్పిరిట్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తుందని మూవీ టీం ధీమా వ్యక్తంచేస్తోంది.



# సింగిల్ సిట్టింగ్‌లోనే ఓకే చేసిన కథ


వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే కథానాయకుడు సుమంత్ హీరోగా, ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ నిర్మాణంలో తెరకెక్కిన సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ న్యూటన్స్ థర్డ్ లా. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కె. హరీశ్ నిర్మించారు. జగపతిబాబు, శ్రీనివాస్ అవసరాల, రవివర్మ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ వేడుకను నిర్వహించగా, టాలెంటెడ్ హీరో అడివి శేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఆనంతరం మాట్లాడుతూ ఈ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. దర్శకుడు రాజేష్ నాకు ఎప్పటినుంచో మంచి స్నేహితుడు. ఈ సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను అని తెలిపారు. గతంలో నేను నటించిన మళ్ళీ రావా చిత్రం తర్వాత సింగిల్ సిట్టింగ్‌లోనే ఒకే చేసిన కథ ఇది. ఈ సినిమాలో ప్రతి పాత్రకూ, స్క్రీన్ ప్లేకి కథను ఊహించని మలుపులు తిప్పే ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ కథ వినగానే ఒప్పేసుకున్నాను అని హీరో సుమంత్ చెప్పారు. దర్శకుడు రాజేష్ కర్ణ మాట్లాడుతూ ఈ థ్రిల్లర్ ప్రేక్షకులకు హై ఇస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ లో పైసా వసూల్ ఫీలింగ్, క్లైమాక్స్‌లో మైండ్ బ్లోయింగ్ ట్విస్టులు ఉంటాయన్నారు. నిర్మాత కే. హరీష్ మాట్లాడుతూ పరిమిత బడ్జెట్‌లో అద్భుతమైన చిత్రాలు తీయడానికి అడివి శేష్ తనకు స్ఫూర్తి అన్నారు. ఈటీవీ విన్ సాయి కృష్ణ భరణి మాట్లాడుతూ ఈటీవీ విన్ ప్రయాణంలో మరో వైవిధ్యమైన ప్రయత్నమిదని, ఉషా కిరణ్ మూవీస్ తరహాలోనే కొత్త ప్రతిభను, సరికొత్త కంటెంట్‌ను ప్రోత్సహిస్తూ ఈ చిత్రాన్ని జూలై 31న ప్రేక్షకుల ముందుకు తెస్తున్నామని తెలిపారు. జగపతిబాబు, సుమంత్‌లతో కలసి పని చేయడం గొప్ప అనుభవమని నేహా చెప్పగా, ఈ సినిమాకు సంగీతం అందించడం సంతోషంగా ఉందని, చిత్రం మంచి విజయం సాధించాలని సింజిత్ కోరారు.

# కహానీ 3కి యామీ గౌతమ్



బాలీవుడ్‌లో సరికొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేసిన మోస్ట్ సక్సెస్ ఫుల్ సస్పెన్స్ థ్రిల్లర్ ఫ్రాంచైజ్ కహానీ. విద్యా బాలన్ ప్రధాన పాత్రలో వచ్చిన కహానీ, కహానీ 2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు సాధించడమే కాకుండా, గ్రిప్పింగ్ స్టోరీటెల్లింగ్, ఊహించని ట్విస్టులతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఈ హిట్ ఫ్రాంచైజ్‌లో మూడో భాగం కహానీ 3 రూపుదిద్దుకోబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు జోరందుకున్నాయి. తొలి రెండు భాగాలను అద్భుతంగా తెరకెక్కించిన దిగ్గజ దర్శకుడు సుజోయ్ ఘోష్ ఈ మూడో భాగానికి కూడా దర్శకత్వం వహించనున్నారు. తొలి రెండు భాగాల్లో విద్యా బాలన్ నటన విమర్శకుల ప్రశంసలందుకుంది. అయితే ఈ కహానీ 3లో ఆమె కనిపించకపోవడం అభిమానులను కొంత నిరాశకు గురిచేసినప్పటికీ.. ఆమె స్థానంలో నేషనల్ అవార్డు గ్రహీత, నటి యామీ గౌతమ్ ఎంట్రీ ఇస్తుండటం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.

# హైవోల్టేజ్ యాక్షన్ సీన్స్..




రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం రౌడీ జనార్దన. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ ప్యాన్‌ఇండియా రూర్ల్ యాక్షన్ డ్రామా ప్రారంభం నుంచే అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాకి సంబంధించి ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో సెకండ్ హాఫ్ కథకు ప్రధాన బలమని, ముఖ్యంగా విజయ్ దేవరకొండ పాత్రపై వచ్చే ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ సినిమాకే మెయిన్ హైలైట్‌గా నిలవనుందని సమాచారం. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో విజయ్ దేవరకొండ పాత్ర చుట్టూ అల్లిన ఫ్లాష్‌బ్యాక్ సీన్స్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు మైండ్ బ్లాకింగ్ ఎమోషన్స్‌తో సాగుతాయట. విజయ్ మార్క్ రఫ్ అండ్ రస్టిక్ అవతార్, విజువల్ వండర్‌గా రాబోయే యాక్షన్ సీన్స్ థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తాయని టాక్. ఈ ప్రాజెక్ట్‌లో యాంగ్రీ మేన్ రాజశేఖర్ ఒక కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆయన పాత్రతో పాటు మేకోవర్, లుక్ ఇంతకుముందెన్నడూ చూడని విధంగా చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. విజయ్ దేవరకొండకి జోడీగా నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్ట్రెస్ కీర్తి సురేష్ నటిస్తుండటంతో కాంబినేషన్ పరంగానూ సినిమా పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. బలమైన డ్రామా కాంబినేషన్‌లో వస్తున్న ఈ రౌడీ జనార్దన బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

# మెగాఫోన్



టాలీవుడ్‌లో హీరోలే దర్శకులుగా అవతారం ఎత్తే యాక్టర్ కమ్ డైరెక్టర్ ట్రెండ్ రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఇప్పటికే విశ్వక్ సేన్, కిరణ్ అబ్బవరం, రామ్ పోతినేని వంటి హీరోలు మెగాఫోన్ పట్టి సరికొత్త ప్రాజెక్ట్‌లతో సంచలనం సృష్టించగా.. ఇప్పుడు అదే బాటలో మరో నైట్రో స్టార్ పయనించేందుకు రెడీ అయ్యారు. తన నటన, ఫిట్‌నెస్‌తో అభిమానులను అలరించే సుధీర్ బాబు త్వరలోనే డైరెక్టర్ చైర్‌లో కూర్చోబోతున్నారనే వార్త ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నటుడిగానే కాకుండా ప్రొడ్యూసర్‌గానూ తన మార్క్ చూపించిన సుధీర్ బాబు, గత కొంతకాలంగా ఒక వైవిధ్యమైన స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ వినూత్న కథను వేరే ఏ దర్శకుడి చేతిలో పెట్టకుండా, తన అనుభవంతో తానే స్వయంగా తెరకెక్కిస్తేనే సంపూర్ణ న్యాయం జరుగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాని తెలుస్తోంది.

# జైలర్‌తో పోటీకి దిగుతారా!



అమరన్ ఫేమ్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ధనుష్ హీరోగా, మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల ముఖ్య పాత్రల్లో రూపుదిద్దుకుంటున్న చిత్రం ఓం. మొదట టీజర్, ప్రమోషనల్ పోస్టుల్లో అక్టోబర్ 16న థియేటర్లలోకి వస్తున్నట్లు స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, తాజాగా విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ ప్రమోషనల్ పోస్టర్‌లో మాత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ పొందుపరచలేదు. దీంతో రజినీకాంత్ జైలర్ 2 క్రేజ్ దృష్ట్యా ధనుష్ సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడుతోందా లేక సోలోగా వచ్చేందుకు కొత్త తేదీని వెతుక్కుంటున్నారా? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఈ కన్ఫ్యూజన్ ఒకవైపు ఉంటే.. సినిమా నుంచి వస్తున్న మొదటి పాటపై అంచనాలు భారీగా ఉన్నాయి. ట్రెండింగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకార్ స్వరాలు సమకూర్చిన ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్‌ను జూలై 28న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జైలర్ 2తో ధనుష్ పోటీకి దిగుతారా లేక పక్కకు తప్పుకొని సోలో రిలీజ్ ప్లాన్ చేస్తారా అనేది త్వరలోనే రాబోయే ప్రమోషనల్ కంటెంట్‌తో స్పష్టత రానుంది.

# త్వరలో రజనీకాంత్ బయోపిక్..

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తిరుగులేని సూపర్‌స్టార్‌గా వెలు గొందుతున్న నటుడు రజనీకాంత్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. సాధారణ బస్ కండక్టర్ స్థాయి నుంచి ఇండియన్ సినిమా అగ్రకథానాయకుడిగా ఎదిగిన తన సుదీర్ఘ జీవిత ప్రయాణాన్ని, ఎదుర్కొన్న ఒడిదొడుకులను అభిమానులతో పంచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన స్వయంగా తన ఆత్మకథ రాసే పనిలో నిమగ్నమయ్యారని, తన వ్యక్తిగత అనుభవాలన్నింటినీ ఈ పుస్తకంలో పొందుపరచనున్నారని సమాచారం. ఇక కేవలం ఆత్మకథ రాయడమే కాకుండా, ఈ పుస్తకం ఆధారంగా ఒక భారీ బయోపిక్ సినిమాగా తెరకెక్కించే దిశగా కూడా ఆలోచనలు జరుగు తున్నాయి.

దీనిపై రజనీ తన అత్యంత సన్నిహితులతో చర్చలు జరిపి నట్లు వార్తలు వస్తున్నాయి. రజనీకాంత్ పాత్రలో ఏ హీరో నటిస్తే బాగుంటుందనే దానిపై సోషల్ మీడియాలో అప్పుడే చర్చ మొదలైంది.

27-7Pg8:27-7Pg8.qxd 7/26/2026 11:52 PM Page 1



# తెలుగు వైభవాన్ని చాటేలా యేటా 'తెలుగు మహోత్సవం'

- ప్రాచీన భాషా పరిణామక్రమంపై డాక్యుమెంటేషన్
- నాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు త్వరలోనే నంది నాటకోత్సవాల నిర్వహణ
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాషా, సాంస్కృతిక వైభవాలు నలుదిశలా వెలుగొందేలా ఇకపై ప్రతి ఏటా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో 'తెలుగు మహోత్సవం' వేడుకలను నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో విజయవాడ నగర శివారు ఉండవల్లి గుహల ప్రాంగణంలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన 'తెలుగు మహోత్సవం' ముగింపు వేడుకలకు మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం తెలుగు భాష వ్యాప్తి కోసం కృషి చేసిన పలువురు కవులను, డిజిటల్ మాధ్యమంలో తెలుగు ఉనికి కోసం పోరాడుతున్న సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను మంత్రి దుర్గేష్ సన్మానించారు. తెలుగు భాషపై ఇష్టంతో ప్రత్యేక అభిరుచితో తనకు ఎంతో ఇష్టమైన 'విశ్వశ్రీ' అనే పదాన్ని మంత్రి దుర్గేష్ స్వయంగా తన దస్తూరితో రాసి భాషాభిమానాన్ని చాటుకున్నారు. మట్టి వాసనలు పరిమళించేలా కుండల తయారీని పరిశీలించారు. కాలిగ్రఫీ ద్వారా తన సంతకాన్ని తెలుగులో రాయడాన్ని ఆసక్తిగా గమనించారు. ప్రాచీన జానపద కళ రూపమైన తోలుబొమ్మలాటను స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్న అత్యంత స్పష్టతతో భగవద్గీత శ్లోకాలను పఠించిన ఒక చిన్నారిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు గారి ప్రత్యేక ఛాయాచిత్రాన్ని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింహాద్రి వాణి రచించిన కవిత కుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆదివిద్యాల సామెతల చెట్టును ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు భాషను ప్రపంచ శిఖరాగ్రాన నిలబెట్టాలన్న ఉన్నతమైన ఉద్దేశంతోనే చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఉండవల్లి గుహల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో తెలుగును విరివిగా ఉపయోగిస్తూ, భావితరాలకు దీనిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం నేటి అవసరమే అయినప్పటికీ, మాతృభాషను ఏమాత్రం విస్మరించకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక స్థాయిలో బోధన మాతృభాషలోనే సాగినప్పుడు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా దృక్పథం పెరుగుతాయని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.



సింహాద్రి వాణి రచించిన కవిత కుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, పి.విక్రమ్, తేజస్విని, మల్లిభార్గవరావు తదితరులు

**ప్రాచీన భాషా పరిణామక్రమంపై డాక్యుమెంటేషన్:** తమిళం తరహాలో ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తెలుగు భాషా పరిణామక్రమాన్ని సమగ్రంగా వివరించేలా ఒక ప్రత్యేక డాక్యుమెంటేషన్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు త్వరలోనే నంది నాటకోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా తెలుగు ఉన్నతికి కృషి చేసిన మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆగస్టు 4న విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న ఘనంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, తెలుగు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కాక్రోచ్ ఉద్యమం మాదిరిగా ప్రతి ఒక్కరూ తెలుగు భాషా పరిరక్షణకు, ఉనికికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తాము గతంలో భాష కోసం అనేక పోరాటాలు చేశామని, అయితే తొలిసారిగా యువతను భాగస్వామ్యం చేస్తూ 'తెలుగు భవితన్న' ప్రోత్సహించేలా ఇలాంటి మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

మాతృభాష తెలుగును భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించాలనే సంకల్పంతోనే 'తెలుగు మహోత్సవం' లాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక.సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. అందరం ఐక్యంగా నిలబడి తెలుగు భాషా ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకుందామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మండలి వెంకటకృష్ణా రావు అధికార భాష సంఘం చైరన్ త్రివిక్రం రావు మాట్లాడుతూ తెలుగు ఉనికి కోసం, ఉన్నతి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని అన్నారు. తెలుగు అంతరించి పోయే ప్రమాదం లేదన్నారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ, చొరవ వల్లే చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఉండవల్లి గుహల వద్ద ఈ మహోత్సవాన్ని అత్యంత జయప్రదంగా నిర్వహించగలిగామని తెలిపారు.

# నాన్న, నేనేం తప్పు చేశాను.. ఎందుకు నన్ను చంపేశావ్?

## ఒంగోలులో గుండెల్ని పిండేసే ఘటన

**ఒంగోలు, జులై 26 ప్రభాతవార్త:** భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు, అనుమానాలు చివరకు ఇద్దరు పసిపాపల ప్రాణాల మీదకు తెచ్చాయి. తనతో కాపురానికి రావట్లేదన్న అక్కసుతో ఒక తండ్రి కనీస మానవత్వం మరిచి దారుణానికి ఒడిగట్టాడు. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే ఇద్దరు పిల్లలకు కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి తాగించి, తానూ తాగాడు, ఈ దారుణ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురైన 10 ఏళ్ల కుమార్తె చికిత్స పొందుతూ మృతి చెందగా, 8 ఏళ్ల కుమారుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

ఈ విషాదకర సంఘటన ప్రకాశం జిల్లా ఒంగోలులో తీవ్ర కలకలం రేపింది. బాపట్ల జిల్లా చీరాల సాయికాలనీకి చెందిన ప్రవళిక, ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన కారిశపాటి విజయకుమార్‌లు 12 ఏళ్ల క్రితం చీరాలలోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కాలేజీలో చదువుకునే రోజుల్లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి 10 ఏళ్ల కూతురు ఆద్య, 8 ఏళ్ల కుమారుడు సుప్రీత్ ఉన్నారు. అయితే విజయకుమార్ ఎలాంటి పని చేయకుండా నిత్యం భార్యపై అనుమానం పెంచుకుని వేధించేవాడు. భర్త వేదింపులు తాళలేక ప్రవళిక ఒంగోలు మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఇద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చినా విజయకుమార్ తీరులో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో విసిగిపోయిన ప్రవళిక పిల్లలను భర్త వద్దే వదిలేసి, గత మూడు నెలలుగా ఒంగోలులోని స్త్రీశక్తి సదన్ హోమ్‌లో ఉంటుంది.





**కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి..**

ఈ క్రమంలో పిల్లలను నవోదయ స్కూల్‌లో చేర్పించేందుకు ఈనెల 18న ప్రవళిక భర్తను సంప్రదించింది. విజయకుమార్ పిల్లలకు పుస్తకాలు కొనిచ్చిన అనంతరం, భార్యను తిరిగి కాపురానికి రమ్మని కోరాడు. ఆమె అందుకు నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన విజయకుమార్.. ఈనెల 19న ఇద్దరు పిల్లలకు కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి తాగించి, తానూ తాగాడు, ఆ తర్వాత పిల్లలను తీసుకెళ్లి స్త్రీశక్తి సదన్‌లో ఉన్న ప్రవళిక వద్ద వదిలేశాడు. తీవ్ర అస్వస్థతకు గురైన పిల్లలను గమనించిన తల్లి వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలించింది. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని ఎగ్మోర్ ఆసుపత్రికి తరలించారు.

**చికిత్స పొందుతూ చిన్నారి ఆద్య మృతి:** చెన్నై ఎగ్మోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 10 ఏళ్ల చిన్నారి ఆద్య కన్నుమూసింది. బాలుడు సుప్రీత్ పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. మరో వైపు పిల్లలకు విషమిచ్చి తాను కూడా తాగిన తండ్రి విజయకుమార్ ఒంగోలు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. కుమార్తె ఆద్య మృతి చెందడంతో తల్లి ప్రవళిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా పోలీసులు విజయకుమార్‌పై హత్య, హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్లు ఒంగోలు తాలూకా సీఐ విజయ్‌కృష్ణ తెలిపారు.



## కావేరి జల వివాదం.. హోసూరు సరిహద్దులో తమిళనాడు బస్సులకు బ్రేక్


**హోసూరు, జులై 26:** కావేరి జల వివాదం మరోసారి ఉద్రిక్తతలకు దారితీసింది. మేకేదాతు ఆనకట్ట నిర్మాణానికి మద్దతుగా కన్నడ సంఘాలు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఆదివారం తమిళనాడు నుంచి కర్ణాటకకు వెళ్లే బస్సు సర్వీసులను హోసూరు సరిహద్దు వద్ద తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో బెంగళూరుకు వెళ్లాల్సిన వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఆదివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే హోసూరు వద్ద బెంగళూరుకు వెళ్లే తమిళనాడు రాష్ట్ర రవాణా సంస్థ బస్సులను పోలీసులు నిలిపివేశారు. కృష్ణగిరి జిల్లా పోలీసుల ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ధర్మపురి జోన్ తమిళనాడు రాష్ట్ర రవాణా సంస్థ కూడా హోసూరు దాటి బెంగళూరుకు బస్సులను నడపవద్దని అధికారులకు సూచనలు జారీ చేసింది.

# అందని పరిహారం.. పునరావాసంలో సమస్యలు

## మూలపేట పోర్టు నిర్వాసితులు ఆందోళన

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జులై 26 ప్రభాతవార్త:** మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంతో గ్రామంలో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్వాసితులపై ఒత్తిడి తీసుకురావడాన్ని నిరసిస్తూ శుక్రవారం మూలపేట గ్రామంలో నిర్వాసితులు, యువకులు ఆందోళన చేపట్టారు. పెండింగ్ పరిహారం, పునరావాస కాలనీలో మౌలిక సదుపాయాల లేమి, దేవాలయాల తరలింపు, ఉపాధి హామీల అమలులో అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, ఇప్పటికీ 32 ఎకరాల భూమికి పరిహారం చెల్లించలేదని, అలాగే 14 మందికి పీఏఎఫ్ పరిహారం, 11 మందికి ఇవ్వాల్సిన రేకులు అందలేదని ఆరోపించారు. గ్రామంలోని ఏడు దేవాలయాల తరలింపునకు ఎంత మొత్తం అంచనా రూపొందించారో ప్రజలకు వెల్లడించలేదని, రచ్చబండ నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్‌ను కూడా చూపించలేదని విమర్శించారు. 298 కుటుంబాలకు జీడి తోటల పరిహారంగా ఒక్కో కుటుంబానికి రూ.45,680 ఇస్తామని ప్రకటించి, కేవలం రూ.32,680 మాత్రమే చెల్లించి రూ.13,000 చొప్పున తగ్గించారని ఆరోపించారు. దీనిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, జీడి తోటల పరిహారం పేరుతో ఇంటింటికీ వెళ్లిన వీఆర్వో ప్రసాద్, వీఆరఏ చిరంజీవి అసలు విషయం చెప్పకుండా ఇళ్లు కూల్చివేతకు సంబంధించిన పత్రాలపై సంతకాలు తీసుకున్నారని, సుమారు 70శాతం మంది నిర్వాసితులు తెలియకుండానే సంతకాలు చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోర్టులో విధులు నిర్వహించకపోయినా గ్రామానికి చెందిన ఎనిమిది మందికి ప్రతినెల జీతాలు చెల్లిస్తున్నారని, వారి పేర్లను వెంటనే బహిర్గతం చేయాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

**ఆగస్టు 17 తర్వాతే గ్రామదేవత తరలింపు:** ఆషాఢ మాసం కొనసాగుతున్నందున ఆగస్టు 17వ తేదీ తర్వాత మాత్రమే గ్రామదేవతను తరలిస్తామని నిర్వాసితులు స్పష్టం చేశారు. గ్రామదేవత తరలింపును ప్రజల ఆచారాలు, సంప్రదాయాలకు అనుగుణంగానే నిర్వహిస్తామని తెలిపారు. అధికారులు పెండింగ్ పరిహారం, పునరావాస సమస్యలు, మౌలిక వసతుల కల్పన, దేవాలయాల తరలింపు, ఉపాధి హామీలు తదితర అన్ని అంశాలను తక్షణమే పరిష్కరించాలని నిర్వాసితులు హెచ్చరించారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీరు మోహన్‌రావు, జీరు ధర్మారావు, జీరు ఎర్రన్న, జీరు దుర్గారావు, జీరు రామన్న, దారపు రామన్న, గరక అప్పన్న తదితర నిర్వాసితులు పాల్గొన్నారు.





**హామీలు నెరవేర్చండి... తర్వాతే గ్రామం ఖాళీ:** పోర్టు కోసం మా భూములు, ఇళ్లు, జీవనాధారాన్ని త్యాగం చేశాం. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పెండింగ్ పరిహారం, పునరావాస కాలనీలో వసతులు, ఉపాధి హామీలు అమలుచేసిన తర్వాతే తదుపరిచర్యలకు సహకరిస్తాం. ఆగస్టు 17తర్వాత గ్రామ దేవతను సంప్రదాయం ప్రకారం తరలిస్తాం" అని నిర్వాసితులు స్పష్టం చేశారు.

# భవిష్యత్తు మెగా వ్యూహంతోనే బిజెపి రాజీనామా స్కెచ్!

**న్యూఢిల్లీ, జులై 26:** నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఉదంతాన్ని బిజెపి భవిష్యత్ వ్యూహంగానే విపక్షాలు అంచనావేస్తున్నాయి. జంతర్ మంతర్ వద్ద గత కొన్ని రోజులుగా నిరసన చేస్తున్న యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) తన నిరసనను విరమించుకుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కేవలం బీజేపీ పెద్ద లక్ష్యాల ముందు కేవలం చిన్న త్యాగంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. వర్షాకాల సమావేశాల్లో అనవసరం రాద్ధాంతం ఎందుకని బీజేపీ భావించి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే, మరో 56 నెలల్లో ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిరసనకారులపై బలప్రదర్శన చేస్తే, ఏదైనా మరణాలు సంభవిస్తే బీజేపీ యూపీ ఫలితాలపై ప్రభావం పడుతుందని భావించింది. ప్రతిపక్షాలకు ఇది ఒక అస్త్రంగా మారొద్దని భావించింది. హింసలో ఏదైనా పెద్ద సంఘటన జరిగితే దీనిని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు ఉన్నాయని భావించే బీజేపీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరింది. దేశంలో 80వరకు ఎంపీ స్థానాలు ఉన్న యూపీలో గెలిచిన పార్టీనే కేంద్రంలో అధికారం ఏర్పాటు చేస్తుందనేది వాస్తవం. 2029 లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీ గెలవాలంటే ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు చాలా కీలకం. మళ్లీ యోగి అధికారంలోకి వస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి మెరుగైన ప్రదర్శన చేయవచ్చని బీజేపీ భావిస్తోంది. పంజాబ్‌లో ఆప్‌ను, కర్ణాటకలో కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే వ్యూహం అమలుచేస్తోంది. యూపీలో పాటు మరికొన్ని నెలల్లో పంజాబ్ ఎన్నికలు జరగబోతున్నాయి. పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉంది. ఇటీవల పంజాబ్‌లో కూడా పేపర్ లీక్ ఘటనలు చోటు చేసుకున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పిలుపునిచ్చిన కాక్రోచ్ పార్టీ నేతల్లో చాలా మందికి ఆప్‌తో సంబంధాలు ఉన్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో బీజేపీ ఒక ట్రెండ్‌ను సెట్ చేసింది. ఇప్పుడు, పంజాబ్‌లో ఆప్ విద్యాశాఖ మంత్రి రాజీనామాను బీజేపీ మరింత బలంగా కోరుతుంది. కేంద్ర మంత్రి రాజీనామా చేసినప్పుడు, రాష్ట్రంలోని మంత్రి కూడా రాజీనామా చేయాలనే నినాదాన్ని తీసుకువస్తుంది. ఇది ఒకవైపు పంజాబ్ ఎన్నికల్లో బీజేపీ బలపడేందుకు ఒక అవకాశంగా మారడంతో పాటు ఆప్‌కాక్రోచ్ జనతా పార్టీ సంబంధాలను బహిర్గతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఇక కర్ణాటకలో కూడా పేపర్ లీక్ వివాదం ఉంది. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇప్పుడు ప్రధాన్ రాజీనామాను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు ఎక్కు పెడుతుంది. ఇప్పటికే కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూపు తగదాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వాన్ని బీజేపీ టార్గెట్ చేస్తే, ఎన్నికల నాటికి ఒక బలమైన స్కెచ్ వేయచ్చని బిజెపి భావిస్తోంది. ఇన్నాళ్లు ప్రతిపక్షాలు కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తోంది. ప్రజాస్వామ్యంగా ఉండటం లేదు నియంతగా పాలిస్తుందని బీజేపీని విమర్శించేవి. కేంద్రమంత్రి రాజీనామా తర్వాత తన క్యారెక్టర్ మార్చుకున్నట్లు సంకేతాలిచ్చింది. ఉద్యమాలు, యువత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ప్రజల్లో ఒక ఇమేజ్ బిల్డ్ చేసుకోవడానికి ఈ రాజీనామాను ఉపగియోగిస్తోంది. ఇదే సమయంలో ఎంతో కొంత బీజేపీపై ప్రజల్లో సానుభూతి కూడా పెరుగొచ్చు. ఇదే వచ్చే ఎన్నికల్లో లాభంగా మారొచ్చని లెక్కలేసుకుంటోంది. డీలిమిటేషన్, ఎఫ్‌సిఆర్ఎ బిల్లుల కోసమే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వీటితోపాటే కేంద్రం ప్రభుత్వం కీలకంగా భావిస్తున్న పలు బిల్లులను ఈ వర్షాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో పెట్టాలని భావిస్తోంది. ఇలాంటి సమయంలో యువత ఆందోళనలు, విపక్షాల నిరసనలు అవసరమా అని బీజేపీ భావించి ఉంటుంది. డీలిమిటేషన్ బిల్లును ఈ సమావేశాల్లోనే తీసుకురాబోతోంది. దీంతోపాటు విదేశీ విరాళాల (సవరణ) బిల్లు కూడా తీసుకురాబోంది. ఏప్రిల్ నెలలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ఎన్డీయే సర్కార్ తీసుకువచ్చింది. ఆ సమయంలో సంఖ్యా బలం లేకపోవడంతో బిల్లు వీగిపోయింది. ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా టీఎంసీ రెబల్ ఎంపీలు, శివసేన ఉద్ధవ్ ఠాక్రే ఎంపీలు ఏక్‌నాథ్ షిండే గ్రూపులో చేరడం, ఎన్సీపీ శరద్ పవార్ గ్రూపు కూడా ఎన్డీయేలో చేరేందుకు సిద్ధం కావడం బీజేపీకి కలిసి వస్తోంది. ఇదే కాకుండా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు కూడా దీనికి మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్‌తో విభేదాల కారణంగా డీఎంకే కూడా ఈ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు సముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సభలో బిల్లుకు 2/3 వంతు మెజారిటీ వస్తోంది. బిల్లు ఈజీగా పాస్ అవుతుంది.

# 'ఇంటింటికి తెలుగుదేశం' పేరిట రాష్ట్రంలో ప్రజా చైతన్య యజ్ఞం

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విజయవాడ, జులై 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా డోర్ టు డోర్ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నాం. ఈ ప్రజా చైతన్య యజ్ఞం రాబోయే 45రోజుల పాటు నిర్విరామంగా కొనసాగనుందని తెలిపారు. 'సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలి. ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరించాలి. గత ప్రభుత్వ విధ్వంసక పాలనకు, ఎన్డీయే ప్రభుత్వ అభివృద్ధి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. ప్రజల సమస్యలు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి పార్టీ, ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకునేలా కృషి చేయాల్లి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క టిడిపి నాయకుడు, కార్యకర్త ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# బాలికపై బాలుడు లైంగిక దాడి

**చీమకుర్తి, జులై 26 ప్రభాతవార్త:** ఒంటరిగా ఉన్న 8 ఏళ్ల బాలికకు మాయమాటలు చెప్పి ఓ మైనర్ బాలుడు లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపణలపై చీమకుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. చీమకుర్తి పట్టణం క్రిస్టియన్ పాలెంలో ఓ మైనర్ బాలికను పదహారేళ్ల మైనర్ బాలుడు మాయమాటలు చెప్పి బైక్ ఎక్కించుకున్నాడు. మీ అమ్మ పెరుగు ప్యాకెట్ తెమ్మందని, వచ్చి బండి ఎక్కమని గదిమినట్టుగా అన్నాడని తెలుస్తోంది. అక్కడి నుంచి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆ బాలిక తల్లితో చెప్పింది. బాధితురాలు తల్లి చీమకుర్తి పోలీసులకు శనివారం రాత్రి ఫిర్యాదు చేయగా, విచారించిన సిఐ దాసరి ప్రసాద్ ఆదివారం పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



బోనాలు తెస్తున్న వారికి ఆహ్వానం పలుకుతున్న చైర్మన్, ఇఓ

# దుర్గమ్మకి ఘనంగా బంగారు బోనాలు

- శ్రీమహంకాళి జాతర బోనాల బృందాల సమర్పణ

**ఇంద్రకీలాద్రి, జులై 26, ప్రభాతవార్త:** దుర్గమ్మకి భాగ్యనగర్ శ్రీమహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బంగారు బోనాలు సమర్పించారు. ముందుగా ఉదయం 11 గంటలకు జమ్మిచెట్టు ఊరేగింపుగా వచ్చి ఆషాఢం సారె సమర్పించారు. గత 16 సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం జమ్మిదొడ్డిలో కొలువైన అమ్మవారి వద్ద తెలంగాణ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్, స్థానాచార్య వి.శివ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జమ్మిదొడ్డి నుండి విచిత్ర వేషాలు, పోతురాజుల విన్యాసాలతో కొండ పైకి చేరిన కమిటీ వారికి ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ స్వాగతం పలికారు. మంగళవాయిద్యాలు, మేళతాళాలు, మంత్రపఠనోచ్చారణలతో బోనాలు తెచ్చిన బృందాలను దుర్గమ్మ సన్నిధికి తోడ్కొని వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ మధుసూదన్ యాదవ్, సభ్యులు అంజయ్య శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం అనంతరం వారికి వేదపండిత ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు ఇఓ చైర్మన్‌లు అందజేశారు.

**ప్రోటోకాల్ విఐపి దర్శనాలు రద్దు:** ఆషాఢ మాసం ఉత్సవాలు సందర్భంగా ఆదివారం తెలంగాణా నుండి బోనాలు సమర్పణకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నందున, వివిధ ప్రాంతాల నుండి సారె సమర్పణకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ముందే సమాచారముండడంతో ఇఓ విఐపి ప్రోటోకాల్ దర్శనాలు సాయంత్రం 4గంటల వరకు రద్దు చేశారు. ఘాట్ రోడ్ వైపు ప్రవేట్ వాహనాల రాకపోకలు నియంత్రించారు. దేవస్థానం బస్సులు పూర్తి స్థాయిలో నడపడంతో భక్తులు సులభంగా దేవస్థానానికి చేరుకుని దుర్గమ్మని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు చర్యలు చేపట్టి భక్తులకు సులభంగా, త్వరితంగా దర్శనమయ్యేలా స్వయంగా చర్యలు తీసుకున్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది భక్తులకు సేవలందించారు. డీసీపీ జి.రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, వన్ టౌన్ సిఐ గుణరామ్, వన్ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

**ఆషాఢం సారె తెచ్చిన భక్తులతో రద్దీ:** దుర్గమ్మవారికి ఆషాఢం సారె తెచ్చిన



భక్తజనంతో ఆలయంలో ఆదివారం రద్దీ నెలకొంది. శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి 12వ రోజు ఆదివారం సాయంత్రం గంటల వరకు 82 సారె బృందాలకు చెందిన 38,967 మంది మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. సాయంత్రం 4 గంటల సమయానికే సుమారు 78 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గమ్మవారి దర్శనానంతరం 6వ అంతస్తులోని శ్రీ అమ్మవార్లకు సారెను సమర్పించి పూజాదికాలు నిర్వహించారు. వారికి భవానీ అనుగ్రహ దర్శన్ రూ.100లు క్యూ లైన్ దర్శనం మొత్తం సారె భక్తులకు కేటాయించారు.

**ముమ్మరంగా శాకంబరి అలంకారం, ఏర్పాట్లు:** దుర్గమ్మ ఆలయంలో శాకంబరి ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రాంగణమంతా చూడముచ్చటగా కూరగాయలు, పండ్లు దండలను ఏర్పాటు చేయగా, వాటిని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్ పరిశీలించి తగు సూచనలు చేశారు. పలువురు భక్తులు కూరగాయలు, పండ్లు దండలను వేగంగా సిద్ధం చేస్తున్నారు. ఈనెల 27 నుండి 29 వరకు వైభవంగా వేడుకలు జరపడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మని ఆదివారం ఏపి అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్, ఏపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, సినీనటుడు ఎం.మురళీ మోహన్ దర్శించుకున్నారు. చైర్మన్ రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, వేదపండితుల ఆశీర్వచనం, ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందించారు.